ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విజయవాడ fb.com/vaartha
PUBLISHED FROM VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM, SRIKAKULAM
22-7-2023 శనివారం సంపుటి : 29 సంచిక : 172, పేజీలు : 10+4 వెల : 6.50

లలితసంగీత విద్వాంసుడు చిత్తరంజన్ ఇకలేరు 2లో

## రాజ్యసభ ప్యానెల్ వైస్‌చైర్మన్‌గా విజయసాయి



శుక్రవారం పోలవరం వద్ద వరద ఉధృతి దృశ్యం



ధవళేశ్వరం బ్యారేజీ వద్ద గరిష్ట స్థాయికి చేరుకున్న వరద

## ధవళేశ్వరం బ్యారేజ్ 175 గేట్లు ఎత్తివేత

### మొదటి ప్రమాద హెచ్చరిక వద్ద నిలకడగా వరద

**ధవళేశ్వరం,జూలై 21, ప్రభాతవార్త:** అఖండ గోదావరికి వరదల సీజన్ గత యేడాదితో పోలిస్తే ఈ సీజన్ ఆలస్యంగా మొదలైంది.గత నాలుగు రోజులనుండి అల్పపీడన ప్రభావంతో గోదావరి వరద ఉధృతి మొదటి ప్రమాద హెచ్చరిక స్థాయి వరకు వచ్చినా, వరద ఉధృతి శుక్రవారం సాయంత్రం నుండి నెమ్మదిగా తగ్గుతూ వస్తోంది.భద్రాచలంలో గురువారం సాయంత్రం నాలుగు గంటల నుండి 43.70 అడుగులకు చేరుకుని మొదటి ప్రమాద హెచ్చరిక స్థాయికి చేరి,అనంతరంశుక్రవారం ఉదయం గం:11లు నుండి >>2

## పేదల ఇళ్ల నిర్మాణం కేసులో హైకోర్టు తీర్పు వాయిదా




**విజయవాడ,జూలై21,ప్రభాతవార్తప్రతినిధి:** అమరావతిలో సీఆర్డీఏ పరిధిలోని ఆర్‌జోన్ -5 భూముల్లో పేదలకు ఇళ్ల నిర్మాణానికి వ్యతిరేకంగా దాఖలైన పిటిషన్‌పై ఏపీ హైకోర్టు తీర్పును రిజర్వు చేసింది.ఆర్‌జోన్-5 భూముల్లో నివేశన స్ధలాలు కేటాయించాలన్న ప్రభుత్వ నిర్ణయాన్ని సవాల్ చేస్తూ,.స్టేను కోరుతూ ఏపీ హైకోర్టు,సుప్రీం కోర్టులను అమరావతి ప్రాంత రైతులు ఆశ్రయించారు.అయితే వారికి ప్రతికూలరీతిలో ఉభయకోర్టులు తీర్పును ఇచ్చాయి.దీంతో ఈ ప్రాంతంలో పేదలకు భూములను ఏపీ ప్రభుత్వం ఇళ్ళ స్ధలాలను కేటాయించింది.ఇక్కడ ఇళ్ళ నిర్మాణానికి సన్నద్ధమవుతుంది.దీనిపై రైతులు హైకోర్టును ఆశ్రయించారు.సుప్రీం కోర్టు ఇళ్ళ నిర్మాణానికి అనుమతిని ఇవ్వలేదని వారు తమ పిటిషన్‌లో పేర్కొన్నారు.ఇళ్ళను నిర్మింయకుండా న్యాయస్ధానం ఆదేశాలు ఇవ్వాలని కోరారు.జీవో నెంబరుపై 45పై హైకోర్టు,సుప్రీంకోర్టు స్టే ఇవ్వలేదని, కాబట్టి నిర్మాణాలు చేసుకోవచ్చని అర్ధమని ప్రభుత్వ న్యాయవాదులు తమ వాదనను ధర్మాసనానికి వివరించారు.గత ప్రభుత్వం ఇక్కడ 1652 ఎకరాలను విక్రయిస్తే స్పందించన వారు. పేదలకు ఇళ్ళస్ధలాలను ఇచ్చి,ఇళ్ళు నిర్మించి ఇస్తుంటే అడ్డుకుంటున్నారని న్యాయవాదులు వాదనలు విన్పించారు.ప్రతివాదులన్యాయ వాదులు ఈ భూములను రైతులుపూర్తిగా సీఆర్డీఏకి అప్పగించలేదనివాదించారు. భూ ములపై ప్రభుత్వానికిగాని,సీఆర్డీఏకిగాని హక్కులేదని వాదించారు. ఉభయ వర్గాల వాదనలు విన్న న్యాయస్థానం తీర్పునురిజర్వు చేసినట్లు ప్రకటించింది.

# బాబు వద్ద వలంటీర్‌గా పవన్



శుక్రవారం చేనేత కార్మికుల ఖాతాల్లో నేతన్న నేస్తం నగదు బటన్ నొక్కి జమ చేస్తున్న సీఎం జగన్

### సిఎం జగన్ ఎద్దేవా

### దత్తపుత్రుని అసత్యప్రచారాన్ని ఎవరూ నమ్మరు

### వెంకటగిరిలో ఐదోవిడత 'నేతన్న నేస్తం' నగదు బటన్ నొక్కి జమచేసిన సిఎం

**వెంకటగిరి, జులై 21, ప్రభాతవార్త:** మాజీ సీఎం చంద్రబాబునాయుడు దగ్గర దత్తపుత్రుడు పవన్ కళ్యాణ్ వలంటీరుగా పని చేస్తున్నారని సీఎం వైయస్ జగన్మోహన్‌రెడ్డి తెలిపారు. వెంకటగిరిలో ఐదో విడత నేతన్న నేస్తం నగదు ల్యాప్‌టాప్ బటన్‌నొక్కి చేనేత కార్మికుల ఖాతాల్లో శుక్రవారం జమచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పది సంవత్సరాల నుండి దత్తపుత్రుడు బాబుకు వలంటీరుగా పని చేస్తున్నట్లు విమర్శించారు. దత్తపుత్రుడు బాబు దగ్గర ప్యాకేజీ తీసుకొని విమర్శలు చేస్తున్నట్లు తెలిపారు. దుష్ట చతుష్టాలు ప్రభుత్వం, తమ మంత్రులు, ఎమ్మెల్యేలపై దుష్ప్రచారం చేస్తున్నట్లు తెలిపారు. వలంటీర్లను దత్తపుత్రుడు విమర్శించడం విచారకరమన్నారు. వలంటీర్లు అవ్వ తాతల వద్దకు వెళ్లి చిరునవ్వుతో ప్రతినెల ఒకటో తేదిన సూర్యోదయం ముందే పెన్షన్లు పంపిణీ చేస్తారని తెలిపారు. వలంటీర్ల సేవలు అభినందనీయమన్నారు. వైసీపీ ప్రభుత్వంపై కట్ట కట్టుకొని కొంత మంది అసత్య ప్రచారం చేస్తున్నట్లు తెలిపారు. ప్రజలు వారి అసత్య ప్రచారాల్నినమ్మరని చెప్పారు. 2024 ఎన్నికల్లో దత్తపుత్రుడు టీడీపీకి గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలన్నిటినీ నెరవేర్చినట్లు తెలిపారు. చంద్రబాబునాయుడు ఎన్నికల్లో ముందు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కారని విమర్శించారు. వైసీపీది సంక్షేమ ప్రభుత్వం అని, టీడీపీది సంక్షభ ప్రభుత్వం అని తెలిపారు. బీసీలు వెనుకబడిన వారు కాదని, బ్యాక్‌బోన్ లాంటివారని తెలిపారు. చేనేత పరిశ్రమ వలన దేశానికి మంచి గుర్తింపు వస్తుందని తెలిపారు. చేనేత కార్మికులకు ఇప్పటివరకు నాలుగు దఫాలు ఖాతాలో జమచేసినట్లు చెప్పారు. ఇప్పుడు ఐదవ దఫా ఖాతాలో జమ చేస్తున్నట్లు వివరించారు. 80 వేల మంది చేనేత కార్మికులకు 193 కోట్ల 63 లక్షల రూపాయలు ఖాతాలో జమ చేసినట్లు తెలిపారు. చేనేత కార్మికుల అభ్యున్నతికి ప్రభుత్వం కృషిచేస్తున్నట్లు >>2

# వివేకా హత్యకు అవినాశ్, భాస్కర్ రెడ్డి కుట్ర

### ఛార్జిషీట్‌లో వెల్లడించిన సిబిఐ

### 259వ సాక్షిగా షర్మిల

**హైదరాబాద్, జూలై 21, ప్రభాతవార్త:** తెలుగు రాష్ట్రాల్లో సంచలనం రేపిన మాజీ మంత్రి వివేకానంద రెడ్డి హత్యకు కడప ఎంపి అవినాష్ రెడ్డి, ఆయన తండ్రి భాస్కర్ రెడ్డిలు కలిసి కుట్ర పన్నారని సిబిఐ దాఖలు చేసిన ఛార్జిషీట్‌లో వుంది. గత జూన్ నెల 30వ తేదీన ఈ ఛార్జిషీట్‌ను సిబిఐ అధికారులు నాంపల్లి సిబిఐ కోర్టులో దాఖలు చేయగా దీనికి సంబంధించిన విషయాలు తాజాగా వెలుగులోకి వచ్చాయి. ఈ ఛార్జిషీట్‌లో అనేక అంశాలను ప్రస్తావించిన సిబిఐ అధికారులు ఇదే సమయంలో వై.ఎస్ షర్మిల వాంగ్మూలాన్ని తీసుకోవడంతో పాటు ఆమెను 259వ సాక్షిగా పరిగణించారు. ఆమెతో పాటు ఎపి సిఎం జగన్ ఓఎస్‌డి కృష్ణమోహన్ రెడ్డి, ఎపి విశ్రాంత సిఎస్ అజయ్ కల్లాం సహా మరికొందరి సాక్ష్యాలను సిబిఐ తన ఛార్జిషీట్‌లో పొందుపరిచింది.

వివేకా హత్య కేసులో సిబిఐ విచారణ ముగింపు దశకు చేరుకున్న తరుణంలో గత నెల దాఖలు చేసిన ఛార్జిషీట్‌లోని అంశాలు రాజకీయంగా ప్రకంపనలు రేపుతున్నాయి. వివేకా హత్య కేసులో అవినాష్ రెడ్డి ఆయన తండ్రి భాస్కర్ రెడ్డిల పాత్ర వుందని మొదటి నుంచి చెబుతూ వచ్చిన సిబిఐ దీనికి అనుగుణంగానే ఛార్జిషీట్‌లో వీరి గురించి అనేక వివరాలను పొందుపరచింది. వివేకా హత్యకు అవినాష్ రెడ్డి, భాస్కర్ రెడ్డిలు కుట్ర పన్నారనేది ముమ్మాటికీ వాస్తవమని, ఇందుకు సంబంధించి అన్ని ఆధారాలు తమ వద్ద వున్నాయని సిబిఐ పేర్కొంది. వివేకా హత్యకు కుట్ర పన్నడంతో పాటు సాక్ష్యాల చెరిపివేతకు అవినాష్ రెడ్డి, భాస్కర్ రెడ్డిలు పాల్పడ్డారని సిబిఐ తన ఛార్జిషీట్‌లో వెల్లడించింది. ఈ క్రమంలోనే వివేకా హత్య కేసులో ఉదయ్ కుమార్ రెడ్డిని ఎ6గా, భాస్కర్ రెడ్డిని ఎ7గా అవినాష్ రెడ్డిని ఎ8గా చేర్చామని సిబిఐ పేర్కొంది. రాజకీయ కారణాలతోనే వివేకా హత్య జరిగిందని సిబిఐ పేర్కొంది. కడప జిల్లా రాజకీయాల్లో వివేకా చురుకైనపాత్రపోషిస్తుండడంతో అవినాష్ రెడ్డి, భాస్కర్ రెడ్డి >>2

## సోలార్ పరిశ్రమలో విరిగిపడిన మట్టిపెళ్లలు

### ఇద్దరు కార్మికులు దుర్మరణం

### మరో నలుగురికి తీవ్రగాయాలు



**నంద్యాల, జూలై 21, ప్రభాతవార్త:** నంద్యాల జిల్లా పాణ్యం మండలం పిన్నాపురం ప్రాంతంలో ఉన్న సోలార్ పరిశ్రమలో శుక్రవారం మట్టిపెళ్ళలు పడి ఇద్దరు కార్మికులు అక్కడికక్కడే మృతిచెందిన సంఘటన చోటుచేసుకుంది. ఫ్యాక్టరీలో జార్ఖండ్, బీహార్ రాష్ట్రాలకు చెందిన కార్మికులు గత కొన్ని నెలలుగా ఆ పరిశ్రమలో పనిచేస్తున్నారు. శుక్రవారం పనిచేయడానికి టన్నల్‌లోకి ప్రవేశించిన కార్మికులు ఐదుమంది ముందుగానే లోపలికి వెళ్లారని మరో ఇద్దరు వెళ్తుండగా మట్టి పెళ్లలుపడి అక్కడికక్కడే మృతిచెందారు. జార్ఖండ్ రాష్ట్రానికి చెందిన మోనో బిక్ బొక్రా (42) సోనా బోక్రా (33)అనే కార్మికులు అక్కడికక్కడే మృతిచెందారు. మరో నలుగురికి తీవ్ర గాయాలయినట్లు తెలుస్తోంది. మరికొంతమంది >>2



## రోడ్డుప్రమాదంలో యువకుని మృతి

### కాన్వాయ్ నుంచి దిగి మానవత్వం చాటుకున్న మంత్రి సురేష్

**ప్రభాతవార్తప్రతినిధి, ఒంగోలు:** కొద్దిక్షణాల ముందు జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన యువకుడిని చూసి రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి చలించిపోయి కాన్వాయ్ దిగి తమ మానవత్వాన్ని చాటుకున్నారు. వివరాల్లోకి వెళ్తే.. ఒంగోలులో జరిగే ఓ కార్యక్రమానికి హాజరయ్యేందుకు మంత్రి మార్కాపురం నుంచి ఒంగోలుకు బయలుదేరారు. మార్గమధ్యంలోని పేర్నమిట్ట వద్ద కొద్దిక్షణాల ముందు జరిగిన రోడ్డు ప్రమాదంలోఓయువకుడు మృతిచెంది రోడ్డుపై >>2





కోల్‌కతాలో శుక్రవారం టిఎంసి మద్దతుదారులు భారీ ప్రదర్శన జరిపిన దృశ్యం

# బాబు వద్ద వలంటీర్‌గా పవన్

>> తెలిపారు. వైసీపీ జిల్లా అధ్యక్షులు నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ సీఎం జగన్మోహన్‌రెడ్డి ఒక నిజం, ఆయన ఒక నమ్మకం అని సంబోధించారు. మాట తప్పని మడమ తిప్పని నేత జగన్మోహన్‌రెడ్డి అన్నారు. వెంకటగిరి పోలేరమ్మ జాతర పండుగను గుర్తించాలని, సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల బీసీ భవన్, ఆల్తూరుపాడు సమ్మర్ స్టోరేజ్ ట్యాంకు నిధులు కావాలని కోరగా ఆయన వెంటనే మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. రాష్ట్ర పండుగ గుర్తిస్తామన్నారు. సమావేశంలో మంత్రులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, కాకాణి గోవర్ధన్‌రెడ్డి, జెడ్పీ చైర్‌పర్సన్ అరుణమ్మ, ఎమ్మెల్యేలు సంజీవయ్య, బియ్యంరెడ్డి, ఎమ్మెల్సీ మురళీధర్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్‌పర్సన్ దొంతు శారద, మున్సిపల్ చైర్‌పర్సన్ నక్క భానుప్రియ తదితరులు పాల్గొన్నారు.

# భూముల రీ- సర్వే పరిధిలో ఇనాం భూముల వివరాల నమోదు

## ప్రభుత్వ తాజా నిర్ణయం

**విజయవాడ,జూలై21, ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో భూముల సమగ్ర రీ సర్వేను ప్రభుత్వం నిర్వహింపచేస్తోంది.రాష్ట్ర వ్యాప్తంగా చురుగ్గా సాగుతున్న ఈ రీసర్వే పరిధిలో ఇనాం సర్వీసు భూముల వివరాలును చేర్చాలని తాజాగా ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.అందుకు వీలుగా ఇనాం భూములను రెవెన్యూ రికార్డులో చేర్చాలని నిర్ణయించింది.ఇందుకు వీలుగా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర రెవెన్యూ అధికార యంత్రాంగం జిల్లా అధికారులు ఆదేశించింది.ప్రభుత్వం సమగ్ర రీసర్వేను నిర్వహించి,భూములకు హక్కులకు శాశ్వత ప్రయోజనం కల్పిస్తోంది.ఇప్పటికి రాష్ట్ర వ్యాప్తం భూమి హక్కు రీసర్వేను 2000లకుపైగా గ్రామాల్లో నిర్వహించింది.తద్వారా హక్కుదారులకు భూహక్కు ధ్రువీకరణ పత్రాలను అందజేసింది.అయితే ఈ రీ సర్వ్ సందర్భంలో ఇనాం సర్వీసు భూముల వివరాలు నమోదు చేయడం లేదని పలువురు ప్రభుత్వానికి ఆయా కార్యక్రమాల్లోను,స్పందనలోను ఫిర్యాదు చేసారు.వీటిపై స్పందించిన ప్రభుత్వం ప్రజలనుంచి వచ్చిన అభ్యర్ధనలపై రెవెన్యూశాఖ స్పందించి ఆ ఇనాం భూములను రీసర్వే పరిధిలోకి తీసుకుని వెళ్ళాలని ఆదేశించింది.ఇనాం రద్దు(సవరణ) చట్టం 16/2013ను అనుసరించి రైతు వారి పట్టాపై అమి మ్రన భూములను నిషిద్ధ జాబితాలో చేర్చారు. రీ- సర్వే సమయంలో వాటి వివరాలను రికార్డుల్లో నమోదు చేయడం లేదు,ఈ క్రమంలో ప్రజా అభ్యర్ధనను అనుసరించి ఇనాం సర్వీసు భూముల పట్టాదారులు/వారసులు/అనుభవదా రులు, కొనుగోలుదారుల వివరాలను రెవెన్యూ రికార్డుల్లో చేర్చాలని ఆ శాఖకు స్పష్టతను ఇస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.దీంతో ఇనాం భూముల హక్కుదారులకు వారి ఆధీనంలో భూము లపై శాశ్వత పరిష్కారానికి వీలు చిక్కుతుంది.ఈ సమస్యపై సుదీర్ఘకాలం ఇనాం దారులు ప్రభుత్వా నికి విజ్ఞాపనలు చేస్తూ వస్తున్నారు.రీసర్వేవలన ఇనాం భూములకు ప్రత్యేకించిన గుర్తింపు ఉంటుంది.

# వివేకా హత్యకు అవినాశ్, భాస్కర్ రెడ్డి కుట్ర

>> శివశంకర్ రెడ్డిలు రాజకీయ కారణాలతో కక్ష పెంచుకుని వివేకాకు వ్యతిరేకంగా కుట్ర పన్నారని సిబిఐ తన ఛార్జిషీట్‌లో వివరించింది. 2017 ఎంఎల్‌సి ఎ న్నికల్లో పులివెందుల డివిజన్ మినహా మినహా మిగిలిన ప్రాంతాలలో గెలవడం వైసిపి శ్రేణులకు ఆశ్చర్యం కలిగించిందని సిబిఐ తెలిపింది. గెలుస్తామన్న ధీమాతో వివేకా తన డివిజన్‌ను వదిలి ఇతర డివిజన్లపై దృష్టి సారించారని, అయితే పులివెందుల డివిజన్‌ను అవినాష్ రెడ్డి ఆయన తండ్రి భాస్కర్ రెడ్డి, శివశంకర్ రెడ్డిలు పర్యవేక్షిస్తూ వివేకా ఓటమికి కారణమయ్యారని సిబిఐ ఛార్జిషీట్‌లో వెల్లడిం చింది. ఎంఎల్‌సి ఎన్నికల్లో అవినాష్ రెడ్డి ఆయన తండ్రి భాస్కర్ రెడ్డి, శివశంకర్ రెడ్డిలు తనకు వెన్నుపోటు పొడవడంతో వివేకా తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసి ఎర్ర గంగిరెడ్డిని పలుమార్లు తిట్టారని సిబిఐ పేర్కొంది. ఈ నేపథ్యంలోనే కడప ఎంపి టికెట్ అవినాష్ రెడ్డికి దక్కకుండా వుండేందుకు వివేకా యత్నించారని, దీంతో అవినాష్ రెడ్డి ఆయన తండ్రి భాస్కర్ రెడ్డి వివేకాపై కక్ష పెంచుకుని, నేర చరిత్ర వున్న శివశంకర్ రెడ్డి ద్వారా హత్యకు కుట్ర పన్నారని సిబిఐ పేర్కొంది. ఈ కేసుకు సంబంధించి అవినాష్ రెడ్డి, బాస్కర్ రెడ్డిల పాత్రపై మరిన్ని ఆధారాల కోసం ఫోటోలు, గూగుల్ టేకౌట్, ఫోన్ల లొకేషన్ డేటా వివరాలను ఈ సందర్భంగా సిబిఐ అధికారులు ఛార్జిషీట్‌లో పొందుపరిచారు. వివేకా హత్య కేసులో డబ్బులు ఎవరు సమకూర్చారనేది ఇంకా వెల్లడికా లేదని సిబిఐ పేర్కొంది. ఈ కేసుపై ఇంకా విచారణ సాగుతోందని. వివేకా ఇంట్లో వైపై రూటర్లకు కనెక్టయిన వారి వివరాలను సేకరిస్తున్నట్లు సిబిఐ ఛార్జిషీట్‌లో వుంది. ఇందుకోసం అమెరికా అధికారులతో సంప్రదించామని సిబిఐ వెల్లడించింది, పలు మొబైల్ ఫోన్లకు సంబంధించి ఫోరెన్సిక్ నివేదికలు త్రివేండ్రం సీడాక్ నుంచి అందాల్సి వుందని, ఇదే సమయంలో హత్య జరిగిన సమయంలో వివేకా రాసిన లేఖపై నిన్ హైడ్రిన్ పరీక్ష నివేదిక కూడా రావాల్సి వుందని సిబిఐ కోర్టుకు తెలిపింది. వివేకా హ త్యలో వివేకా పిఎ కృష్ణా రెడ్డి పాత్రపై అనుమానాలు వున్నా తగిన ఆధారాలు లభించలేదని సిబిఐ పేర్కొంది. ఈ కేసులో వివేకా ఇంట్లో పనిమనిషి లక్ష్మీ ఆమె కుమారుడు ఏదుల ప్రకాష్‌లు ఈ కేసులో అనుమానితులని సిబిఐ పేర్కొంది. వివేకా హత్యకు సంబంధించి సాక్ష్యాలను చెరిపివేసినపుడు వై.ఎస్ మనోహార్ రెడ్డి అక్కడే వున్నా , అతని ప్రమేయంపైనా ఆధారాలు లభించలేదని సిబిఐ ఛార్జిషీట్‌లో వెల్లడించింది. మరోవైపు వివేకా హత్య కేసులో అవినాష్ రెడ్డికి తెలంగాణ హైకోర్టు ఇచ్చిన ముందస్తు బెయిల్‌ను వివేకా తనయ డాక్టర్ సునీతా రెడ్డి సవాల్ చేయడంపైనా సిబిఐ ప్రస్తావించింది. సునీతా రెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌పై జూలై 18వ తేదీన విచారించిన సుప్రీం ధర్మాసనం, జూన్ 30వ తేదీన దాఖలు చేసిన ఛార్జిషీట్ వివరాలను సీల్డ్ కవర్‌లో ఇవ్వాలని ఆదేశించింది. దీంతో పాటు అవినాష్ రెడ్డి ముందస్తు బెయిల్‌పైనా రెండు వారాల్లో నివేదిక ఇవ్వాలని సుప్రీం కోర్టు ఆదేశించింది. ఈ రెండు అంశాలపై సెప్టెంబర్ రెండవ వారంలో విచారణ జరగనున్నందున దీని తరువాత సుప్రీం కోర్టు ఆదేశానుసారం వివేకా హత్య కేసులో తుది ఛార్జిషీట్‌ను దాఖలు చేసేందుకు సిబిఐ సన్నద్ధమవుతోంది.

**వివేకా హత్య కేసులో 259వ సాక్షిగా షర్మిల**

ఇదిలావుండగా వివేకా హత్య కేసులో వై.ఎస్ షర్మిలను సిబిఐ అధికారులు సాక్షిగా పరిగణించారు. షర్మిలను 259వ సాక్షిగా పేర్కొన్న సిబిఐ ఈ సందర్భంగా ఆమె వాంగ్మూలాన్ని కోర్టుకు సమర్పించింది. కాగా షర్మిల వాంగ్మూలంలో పలు కీలక విషయాలు వుండడం గమనార్హం. హత్యకు కొన్ని నెలల ముందు వివేకా బెంగళూరులోని తన ఇంటికి వచ్చారని షర్మిల సిబిఐకి ఇచ్చిన వాంగ్మూలంలో పేర్కొన్నారు. కడప ఎంపిగా పోటీ చేయాలని ఆయన తనను కోరారని, ఎంపిగా అవినాష్ రెడ్డి పోటీ చేయరాదని వివేకా చెప్పారని ఆమె తన వాంగ్మూలంలో వివరించారు. అవినాష్‌కు కడప ఎంపి టికెట్ ఇవ్వకుండా ఎలాగైనా జగన్‌ను ఒప్పించాలని ఆయన కోరారని షర్మిల తెలిపారు. తన బాబాయ్ వివేకా పలుమార్లు ఒత్తిడి చేయడంతో తాను ఎంపికి పోటీ చేసేందుకు ఇష్టపడ్డానని షర్మిల తెలిపారు. తన తల్లి విజయమ్మపై బాబాయ్ పోటీచేసిన తరువాత తమ కుటుంబంతో ఆయనకు కొంత దూరం పెరిగిందని, ఈ కారణంగానే ఎంపి టికెట్ తనకు రాదని ఆయన భావించి వుంటారని షర్మిల తెలిపారు. తన బాబాయ్ వివేకా ఎంఎల్‌సి ఎన్నికల్లో ఓడిపోయేందుకు అవినాష్ రెడ్డి, భాస్కర్ రెడ్డిలతో పాటు మరికొందరు కారణమని షర్మిల సిబిఐకి తెలిపారు. కుటుంబంలో అంతా బాగున్నట్లు బయటకు కనిపించినా...లోపల కోల్డ్ వార్ వుండేదని షర్మిల తెలిపారు. కాగా షర్మిలతో పాటు ఎపి సిఎం జగన్ ఓఎస్‌డిగా వున్న కృష్ణ మోహన్ రెడ్డి, ఎపి విశ్రాంత చీఫ్ సెక్రటరీ అజయ్ కల్లాం, వైసిపి సీనియర్ నేత ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు, జగన్ అటెండర్ గోపరాజు నవీన్‌ల వాంగ్మూలం కూడా సిబిఐ తన ఛార్జిషీట్‌లో వుంచింది.





మహిళలపై దుశ్చర్యలకు నిరసనగా మణిపూర్‌లో గిరిజనులు శుక్రవారం భారీ ప్రదర్శన జరిపిన దృశ్యం

# ధవళేశ్వరం బ్యారేజ్ 175 గేట్లు ఎత్తివేత

>> 44.70 అడుగులకు చేరుకుని స్థిరంగా ఉంది.గోదావరి ఎగువ భద్రాచలంలో మొదటి ప్రమాద హెచ్చరిక స్థాయికి చేరుకోవడంతో ధవళేశ్వరం బ్యారేజీ వద్ద 175 గేట్లను పూర్తిగా ఎత్తివేసారు.దాంతో తొమ్మిది లక్షల 75 వేల 187 క్యూసెక్కుల వరదనీరు నేరుగా సముద్రంలోకి ప్రవహిస్తోంది.ధవళేశ్వరం బ్యారేజీ వద్ద శుక్రవారం సాయంత్రం 11.60 అడుగుల వరకు వరద ఉధృతి కొనసాగి సాయంత్రం ఏడు గంటలనుండి నిలకడగా మారింది.మొదటి ప్రమాద హెచ్చరిక స్థాయి 11.75 అడుగులకు రాకుండా వరదనీరు నెమ్మదిస్తుండడంతో ఇరిగేషన్,రెవెన్యూ అధికారులకు కొంత ఊరట లభించింది.గోదావరి పరివాహక ప్రాంతాలలో గత 24 గంటలలో అల్పపీడన ప్రభావం తగ్గి వర్షాలు కురవకపోవడంతో రాబోయే రెండు, మూడు రోజుల్లో నది తీవ్రత బాగా తగ్గి సాదారణ స్థాయికి చేరుకోగలదని అధికారులు బావిస్తున్నారు.

గోదావరి ఎగువ ప్రాంతాలైన కాళేశ్వరం,పేరూరులలో నది నీటిమట్టాలు తగ్గుతూ వస్తున్నాయి.భద్రాచలంలో 44.20 అడుగుల నుండి 41.74 అడుగులకు, పోలవరంలో 11.640 మీటర్ల నుండి తగ్గుతూ వస్తోంది.శుక్రవారం డెల్టా కాలువలకు 11,100 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు

# రాజ్యసభ ప్యానెల్ వైస్ చైర్మన్‌గా విజయసాయి



**విశాఖపట్నం, జూలై 21, ప్రభాతవార్త:** వైఎస్సార్ కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ నాయకుడు, ఆ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, వి.విజయసాయిరెడ్డి రాజ్యసభ వైస్ చైర్మన్ల ప్యానెల్‌కు ఎంపికయ్యారు. ఈ ప్యానల్‌ను ఇటీవల పునర్వ్యవస్థీకరించినట్లు రాజ్యసభ చైర్మన్ జగదీప్ ధన్‌ఖడ్ గురువారం సభలో ప్రకటన చేశారు. ప్యానల్ వైస్ చైర్మన్లలో సగంమంది మహిళలు ఉన్నారని ఆయన చెప్పారు. కొత్త ప్యానెల్ వైస్ చైర్మన్లుగా ఎంపికైన సభ్యుల్లో విజయసాయిరెడ్డితో పాటు పిటి ఉష, ఎస్.ఫాం గ్నోన్ కోన్యాక్, ఫౌజియా ఖాన్, సులతా దేవ్, ఘనశ్యామ్ తివారీ, హనుమంతయ్య, సుఖేందు శేఖర్ రాయ్ ఉన్నారు. రాజ్యసభ నిబంధనల ప్రకా రం ఎంపీలను ఈ ప్యానెల్‌కు చైర్మన్ నామినేట్ చేయాలి. చైర్మన్, డిప్యూటీ చైర్మన్ లేని సమ యంలో వీరిలో ఒకరు సభను నడుపుతారు.

# రోడ్డుప్రమాదంలో యువకుని మృతి

>> పడిఉండటాన్ని చూసిన మంత్రి తీవ్రంగా చలించిపోయాడు. తన వాహానాలను రోడ్డు పక్కన నిలిపివేసి కాన్వాయ్ నుంచి దిగిన మంత్రి సురేష్ యువకుడు మృతదేహం వద్దకు వెళ్లి విచారం వ్యక్తం చేశారు. ప్రమాద ఘటన వివరాలను తెలుసుకున్న మంత్రి సత్వర చర్యలు చేపట్టాలని ప్రమాదస్థలం నుంచే అధికారులకు ఫోన్ ద్వారా సమాచారం అందించారు. అధికారులు, పోలీసులతో మాట్లాడిన మంత్రి త్వరితగిన యువకుడి మృతదేహానికి పోస్టుమార్టం చేసి కుటుంబ సభ్యులకు అప్పగించాలని ఆదేశించారు. యువకుడు కోల్పోయిన బాధిత కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. రోడ్డు ప్రమాదాల పట్ల అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలని, వాహన చోదకులు కూడా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని అన్నారు. యువకుడి ప్రమాదఘటన తనను తీవ్రంగా కలచివేసిందని ఆవేద వ్యక్తం చేశారు.

# విరిగిపడిన మట్టిపెళ్లలు

>> కార్మికులు తృటిలో ప్రాణపాయం నుంచి తప్పించుకున్నారు. ఈసంఘటనపై యాజమాన్య నిర్లక్ష్య వైఖరి కారణమన్నారు. కార్మికులు మృతి చెందడంతో మిగతా వందలాది మంది కార్మికులు ఆవేశంతో ఆక్రోశంతో రగిలిపోయి అక్కడ ఉన్నటువంటి కారును, ఫ్యాక్టరీ సామానును ధ్వంసం చేశారు. కంపెనీ యాజమాన్యం ఎటువంటి రక్షణ చర్యలు తీసుకోకుండా కార్మికులను పనిలో దింపడం విశేషం. జిల్లా అధికారులు కూడ కంపెనీ యాజమాన్యం ఇష్టానుసారం చేసిన పనులు చూసి చూడనట్లు వ్యవహారిస్తుందని ఆరోపిస్తున్నారు. సంఘటన స్థలాన్ని జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డి పరిశీలించారు. వర్షాలు పడుతున్నందున టన్నల్ పై కెనాల్ ప్రవహిస్తున్నందున మట్టిపెళ్ళలు విరిగిపడి ఇద్దరు కార్మికులు మృతిచెందారని తెలిపారు. సంఘటన స్థలాన్ని సిపిఎం, సిపిఐ, సిఐటియు నాయకులు శ్రీదర్‌యాదవ్, గౌస్‌దేశాయ్, భాస్కర్, బాలవెంకట్‌లు, టిడిపి నాయకుడు గౌరు వెంకటరెడ్డి సందర్శించి బాధితులను పరామర్శించారు. బాధితులకు కార్మిక చట్టం ప్రకారం న్యాయం జరగాలని యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోవాలని మృతిచెందిన కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.50 లక్షలు చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. శవాలు తీసివేయకుండా తోటి కార్మికులు అడ్డుతగిలి న్యాయం జరగాలని అక్కడే భీష్మించుకొని కూర్చొన్నారు. జిల్లా లేబర్ అధికారి బషిరున్నిసా బేగం యాజమాన్యంతో మట్లాడి ఒక్కొక్క కుటుంబానికి రూ.28 లక్షల చెక్కును అందజేశారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘట నలు జరగకుండా కంపెనీ యాజమాన్యం పనిభద్రతతో పాటు రక్షణ చర్యలు చేపట్టాలని వారు డిమాండ్ చేశారు.

# ఎన్ఐఎ అదుపులో ఆర్‌కె సతీమణి శిరీష

**ప్రభాతవార్తప్రతినిధి, ఒంగోలు:** మావోయిస్టు అగ్రనేత, దివంగత అక్కిరాజు హరగోపాల్ అలియాస్ రామకృష్ణ ఆర్‌కే సతీమణి ప్రకాశం జిల్లా టంగుటూరు మండలంలోని ఆలకూరపాడు గ్రామానికి చెందిన శిరీషను శుక్రవారం సాయంత్రం ఎన్ఐఏ కేంద్ర దర్యాప్తు సంస్థ వారు ప్రత్యేక బలగాలతో ఆలకూరపాడు వచ్చి కారులో బలవంతంగా తీసుకెళ్లినట్లు బంధువులు తెలిపారు. బంధువులకు ఎలాంటి సమాచారం లేకుండా బలవంతంగా శిరీషను అదుపులోకి తీసుకోవడం విరసం అగ్రనాయకులు శిరీష భావ జి.కళ్యాణ్‌రావు ఆవేదనతో టంగుటూరు పోలీసు స్టేషన్ వద్ద విలేకర్ల సమావేశంలో తెలిపారు. ఎంత ఎన్ఐఏ సంస్థ అయిన రాజ్యాంగాన్ని వారి చేతుల్లోకి తీసుకొని ఈ విధంగా అరెస్టు చేయడం ఇది ప్రజాస్వామ్యమా అని ఆయన ఆందోళన వ్యక్తంచేశారు. అదుపులోకి



తీసుకున్న శిరీషను వెంటనే విడుదల చేయాలని ఆయన అధికారులను డిమాండ్ చేశారు. శిరీషను ఎక్కడికి తీసుకెళ్లిందని కూడా పోలీసులు చెప్పడం లేదని కళ్యాణ్‌రావు ఆవేదనవెలిబుచ్చారు. దీంతో గ్రామస్తులు ఆందోళనలో ఉన్నారు.

# లలిత సంగీత విద్వాంసుడు చిత్తరంజన్ ఇక లేరు

## 1500 పాటలకు సంగీతం, 8వేల గీతాలాపనలు సంగీతంపై అనేక విప్లవాత్మక పరిశోధనలు

## రేపు అంత్యక్రియలు



చిత్తరంజన్ (ఫైల్)

**హైదరాబాద్, జులై 21 ప్రభాతవార్త :** అమ్మ నేర్పించిన పలుకులతో స్వరాలు నేర్చుకొని ఎందరికో ఆదర్శంగా నిలిచిన మహాభాష్యం చిత్తరంజన్ (84)తుదిశ్వాస విడిచారు. సుమారు 1500 పాటలకు సంగీతం అందించడంతో పాటు 8వేల పాటలు పాడారు. గానరత్న, కళారత్న, లలిత గంధర్వ, కళానిధి, లలిత సంగీత చక్రవర్తి, మధుర స్వరనిది, లలిత సంగీత సామ్రాట్ లాంటి అనేక బిరుదులు చిత్తరంజన్ సొంతమయ్యాయి. కులదైవం, స్వర్ణగౌరీ, విధివిలాసం, సూర్యచంద్రులు చిత్రాలకు పాటలు పాడిన ఆయన మన మహాత్ముడు, శ్రీయాదగిరి లక్ష్మీనంసింహస్వామి మహాత్యం సినిమాలకు సంగీత దర్శకత్వం కూడా వహించడంతోపాటు అనేక డాక్యుమెంటరీ చిత్రాలకు సంగీతాన్ని అందించారు. రంగాచార్యులు పేరుందేవిలకు జన్మించిన డాక్టర్ చిత్తరంజన్ నగరంలోని కొత్తపేట డివిజన్ మోహన్‌నగర్‌లో నివాసం ఉంటున్నాడు. వయోభారంతో అనారోగ్యం పాలు కాగా చాలా రోజులుగా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శుక్రవారం ఉదయం తుదిశ్వాస విడిచారు. ఇతనికి ముగ్గురు ఆడపిల్లల సంతానం కాగా ఇద్దరు అమ్మాయిలు కూడా మరణించారు. రేపు అంత్యక్రియలు నిర్వహిస్తున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. తల్లి పేరుందేవి స్వరాలు నేర్పిందని, ఆమె ఇంట్లోనే వయోలిన్ నేర్చుకునేదని, అది ఎంతో శ్రద్ధగా విని తనకు సంగీతంపై ఆసక్తి పెంపొం దించుకున్నారు. లలిత సంగీతం నేర్చుకోబాటు సంగీతంపై పరిశోధన చేయాలని ఆలోచనతో దేశంలోనే మొదటిసారిగా లలిత సంగీతాన్ని యూనివర్సిటీ కోర్సుల్లో చేర్చిన ప్రత్యేకత కూడా చిత్తరంజన్‌కే దక్కుతుంది. తండ్రి మహాభాష్యం రంగాచార్యులు దక్కన్ రేడియోలో ఇంజనీర్గా పనిచేస్తుండడంతో రేడియోలో ప్రసారమయ్యే పిల్లల కార్యక్రమాల్లో కూడా చిత్తరంజన్ చురుగ్గా పాల్గొనేవారు.మంగళంపల్లి బాలమురళీకృష్ణ వద్ద కూడా శిష్యరికం చేసి అనేక గీతాలను ఆయన ఆలపించారు. రేడియోలో చేస్తున్న కార్యక్రమాల ద్వారా సాహిత్య దిగజం దేవులపల్లి కృష్ణశాస్త్రి, సినీ సంగీత దర్శకుడు, గాయకుడు ఘంటసాలతో మంచి స్నేహం ఏర్పడి అనేక సంగీత కార్యక్రమాలు నిర్వహించారు. ఆల్ఇండియా రేడియోలో రెగ్యులర్ గాయకుడిగా సంగీత దర్శకుడిగా పనిచేసిన ఆయన 1997లో పదవి విరమణ చేశారు. చిత్తరంజన్ అంతిక్రియలను శనివారం నిర్వహిస్తున్నట్లు కుటుంబసభ్యులు తెలిపారు.

## వారం - వర్జ్యం

**22-7-2023 శనివారం**

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం
అధిక శ్రావణ మాసం, శుక్ల పక్షం, కార్తె పుష్యమి
చవితి ఉ.05-54; పుబ్బ మ.02-30
వర్జ్యం రా.10-21 ల 12-05
రా.కా.ఉ.9-00-10.30 వ
యమగండం మ.1-30 ల 3-00 వ
దుర్ముహూర్తం ఉ.6-00 ల 7-36 వ

## వార్తాఫలం

**మేషం:** భూ, గృహ వసతులు ఏర్పాటు చేసుకుంటారు. రుణాలు తీరుస్తారు.

**వృషభం:** వాహన యోగం. ప్రయాణం లాభిస్తుంది. చర్చలు ఫలిస్తాయి.

**మిథునం:** రుణాలు లభిస్తాయి. సమస్యలు పరిష్కారమవుతాయి.

**కర్కాటకం:** అనుకోని ధన ప్రాప్తి. శుభ కార్యాల్లో పాల్గొంటారు.

**సింహం:** విందు-వినోదాల్లో పాల్గొంటారు. ప్రయత్నాలు ఫలిస్తాయి.

**కన్య:** క్రయ-విక్రయాలు సామాన్యం. ఆరోగ్య సమస్యలు తీరుతాయి.

**తుల:** ఆలోచనల్లో స్థిరత్వం లోపిస్తుంది. ఆరోగ్య సమస్యలను నిర్లక్ష్యం చేయకండి.

**వృశ్చికం:** ఆకస్మిక సంఘటనలు జరుగుతాయి. విద్యార్థులకు విజయం.

**ధనుస్సు:** ప్రతికూలతలుంటాయి. సామాన్య ధన లాభాలు పొందుతారు.

**మకరం:** వృత్తి రంగాల్లో వున్నవారికి బాగుంటుంది. స్వల్ప ధన నష్టం.

**కుంభం:** ఆదాయానికి తగిన ఖర్చులుంటాయి. శుభ కార్యాల్లో పాల్గొంటారు.

**మీనం:** కుటుంబ సమస్యలు పరిష్కారం. విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

### SINGAM KUIL ORANGE FRIDAY
DrawDate on:21/07/23

DAY - SINGAM SERIES Dr No:196
1st Prize Rs.100000/- 689123
2nd Prize Rs.7000/- 76110
3rd Prize Rs.3500/-
14261 22915 27554 31521 33756
53639 58742 65129 67622 72590
4th Prize Rs.200/-
0253 0347 0982 1327 1362 2827 4109
5172 5670 6170
5th Prize Rs.100/-
0781 0833 2729 3340 3503 4384 7699
7867 7887 8453
6th Prize Rs.50/-
0004 0980 3107 4436 5822 7171 9115
0078 1408 3444 4449 5858 7174 9138
0081 1667 3468 4453 5865 7292 9252
0091 1698 3483 4594 5891 7592 9268
0115 1783 3522 4636 5898 7618 9328
0190 1797 3759 4772 6067 7637 9535
0214 2040 3761 4873 6174 7725 9574
0313 2362 3777 4898 6177 8142 9612
0331 2583 3792 4943 6549 8150 9686
0395 2615 3875 5253 6563 8170 9763
0517 2877 4165 5349 6775 8203
0565 3006 4298 5434 6834 8532
0694 3010 4333 5600 6890 8627
0791 3046 4345 5665 6922 8974
0954 3100 4348 5783 6993 9072

DAY - KUIL SERIES Dr No:196
1st Prize Rs.100000/- 193852
2nd Prize Rs.7000/- 44580
3rd Prize Rs.3500/-
03989 16892 28665 32125 57800
60379 62803 66174 69763 88806
4th Prize Rs.200/-
0221 1129 1375 5166 5427 6323 6485
7167 8501 8564
5th Prize Rs.100/-
1439 2342 2599 3270 3527 4447 6284
9012 9546 9826
6th Prize Rs.50/-
0435 2373 3570 5031 6290 7395 8975
0576 2381 3597 5082 6466 7559 9253
0612 2562 3678 5113 6587 7646 9260
0642 2573 3779 5156 6601 7740 9265
1012 2645 3801 5260 6691 7751 9331
1081 2648 4018 5312 6764 7805 9473
1183 2780 4107 5320 6801 7910 9711
1185 2915 4243 5366 6861 7978 9750
1695 2931 4286 5542 6917 8286 9804
1697 3004 4585 5549 7016 8322 9811
1762 3089 4687 5577 7037 8366
1926 3152 4774 5592 7039 8432
1976 3352 4890 5641 7042 8509
2113 3473 4954 5879 7375 8754
2116 3528 4972 6188 7386 8814

### ROSA DEAR GOLD FRIDAY
DrawDate on:21/07/23

DAY - ROSA SERIES Dr No:196
1st Prize Rs.100000/- 756779
2nd Prize Rs.7000/- 36171
3rd Prize Rs.3500/-
08617 13264 21296 35833 54745
63480 64671 69735 77615 81449
4th Prize Rs.200/-
0055 0931 1015 1582 2551 2709 3233
3713 5505 8257
5th Prize Rs.100/-
1195 1360 1581 2533 2807 4794 7845
9185 9383 9451
6th Prize Rs.50/-
0015 1483 2338 3187 5154 6664 9169
0090 1508 2339 3207 5204 6731 9270
0116 1529 2355 3354 5215 6798 9418
0262 1653 2397 3688 5222 6813 9542
0368 1879 2515 3689 5586 7387 9696
0421 1904 2604 4030 5617 7413 9705
0700 1969 2779 4095 5781 7476 9736
0734 1992 2790 4312 5951 7791 9830
0908 2127 2825 4343 6046 7835 9895
0911 2163 2872 4400 6093 7857 9972
0985 2219 2941 4470 6188 7910
1171 2223 3075 4508 6201 7948
1244 2274 3080 5018 6220 7982
1403 2276 3124 5034 6255 7987
1425 2326 3151 5080 6392 8761

DAY - DEAR SERIES Dr No:196
1st Prize Rs.100000/- 417544
2nd Prize Rs.7000/- 87246
3rd Prize Rs.3500/-
04233 13252 45319 49172 50881
57380 59700 73606 75325 96766
4th Prize Rs.200/-
0762 0830 1141 1507 3326 3691 4403
6581 9453 9852
5th Prize Rs.100/-
0817 1154 1619 2553 2723 6149 6409
8086 8779 9937
6th Prize Rs.50/-
0075 1335 2820 4215 6598 7443 9289
0275 1356 3138 4435 6606 7457 9520
0297 1424 3192 4485 6630 7532 9581
0353 1550 3323 4697 6814 7578 9702
0419 1770 3354 4789 6820 7624 9747
0497 1969 3458 4941 6931 7762 9889
0546 2102 3482 5143 6959 7921 9929
0679 2126 3489 5256 6998 7955 9971
0718 2176 3586 5385 7000 8228 9975
0990 2178 3602 5885 7039 8322 9995
1018 2466 3623 5923 7057 8375
1030 2511 3682 6224 7102 8430
1163 2608 3761 6450 7136 8623
1210 2798 3972 6588 7144 8637
1322 2808 4161 6589 7296 8646

### THANGAM VAIRAM CHARM FRIDAY
DrawDate on:21/07/23

DAY - THANGAM SERIES Dr No:196
1st Prize Rs.100000/- 888118
2nd Prize Rs.7000/- 70612
3rd Prize Rs.3500/-
00732 02165 09113 25891 32541
32857 39517 40629 74136 75960
4th Prize Rs.200/-
1243 2469 2739 3384 3501 4245 4520
5055 7080 8387
5th Prize Rs.100/-
0479 1028 1077 2788 4379 5249 5528
7186 7203 8428
6th Prize Rs.50/-
0025 1671 3037 3729 5071 7201 8835
0104 1739 3072 3787 5119 7227 9018
0289 2065 3150 3912 5391 7271 9082
0398 2077 3201 4021 5431 7325 9131
0418 2085 3310 4197 5479 7402 9383
0800 2143 3333 4237 5486 7448 9489
0808 2177 3343 4317 5558 7518 9563
0860 2187 3356 4493 5745 7624 9623
0926 2466 3367 4496 6113 7852 9654
1081 2627 3386 4570 6316 7930 9957
1144 2677 3499 4796 6323 7973
1214 2859 3601 4801 6334 8052
1254 2862 3603 4896 6420 8290
1617 2932 3617 4931 6477 8760
1643 3017 3619 5049 7017 8834

DAY - VAIRAM SERIES Dr No:55
1st Prize Rs.50000/- 429836
2nd Prize Rs.7000/- 32820
3rd Prize Rs.3500/-
20454 21601 22377 25404 31523
35278 44465 55446 55948 58043
4th Prize Rs.200/-
1018 1491 2178 2505 3751 4373 4515
4997 6459 6650
5th Prize Rs.100/-
2398 3196 6537 7032 7372 7483 7736
8735 9642 9663
6th Prize Rs.50/-
0020 2124 3048 4876 6001 7512 9043
0236 2339 3050 5023 6194 7548 9120
0369 2381 3155 5060 6226 7664 9485
0452 2451 3247 5161 6364 7704 9503
0540 2550 3306 5266 6383 7763 9545
0587 2567 3318 5288 6431 7799 9607
1061 2613 3380 5290 6668 7953 9627
1091 2678 3674 5386 6698 8024 9809
1094 2696 3723 5514 6739 8192 9877
1322 2734 3762 5712 6758 8345 9961
1447 2821 3912 5744 6984 8573
1472 2878 3986 5787 7210 8601
1660 2887 4153 5835 7259 8750
1732 2914 4506 5878 7448 8911
1800 2964 4575 5942 7475 8965

### NALLANERAM MANI CHARM FRIDAY
DrawDate on:21/07/23

DAY - NALLANERAM SERIES Dr No:196
1st Prize Rs.50000/- 797375
2nd Prize Rs.7000/- 18070
3rd Prize Rs.3500/-
30366 37858 50434 54236 58892
62019 63506 83686 84172 92770
4th Prize Rs.200/-
0016 1993 3551 4703 5230 5702 6826
7469 7498 9261
5th Prize Rs.100/-
0127 0720 0908 1732 2851 4223 4710
5208 6180 8322
6th Prize Rs.50/-
0079 1936 3487 4865 5959 7262 8646
0270 2280 3505 5063 6030 7443 8749
0402 2352 3542 5077 6116 7461 8898
0655 2375 3571 5091 6190 7531 9082
0670 2476 3658 5308 6266 7584 9444
0762 2481 3827 5510 6358 7590 9445
1165 2534 3886 5552 6388 7662 9467
1173 2561 3900 5562 6455 7738 9578
1267 2705 4071 5579 6533 7742 9780
1332 2806 4144 5621 6682 7854 9927
1385 2858 4542 5756 6785 8089
1696 2949 4553 5767 6800 8153
1766 2950 4765 5797 6866 8314
1848 3348 4806 5848 7128 8412
1906 3404 4841 5953 7162 8436

DAY - MANI SERIES Dr No:55
1st Prize Rs.50000/- 548542
2nd Prize Rs.7000/- 66863
3rd Prize Rs.3500/-
05691 19796 25008 26862 27289
48957 68812 77807 81706 98566
4th Prize Rs.200/-
1511 2339 5097 5130 5303 5481 5687
5907 5953 6068
5th Prize Rs.100/-
2603 3045 3774 5536 6213 8077 8489
8829 9243 9317
6th Prize Rs.50/-
0169 1244 2948 4518 6420 8057 9400
0204 1277 3002 4526 6458 8149 9444
0218 1376 3009 4576 6644 8212 9478
0269 1433 3214 4594 6694 8213 9479
0276 1541 3301 4645 6777 8294 9621
0487 1556 3421 4708 6856 8330 9641
0598 1788 3468 4822 7001 8472 9648
0817 1848 3577 5100 7111 8500 9768
0865 2095 3765 5154 7138 8616 9815
0879 2124 3771 5656 7180 8882 9916
0965 2338 3813 5803 7370 8884
1040 2439 3887 5911 7710 8899
1109 2495 4307 6044 7829 8921
1110 2756 4504 6062 7873 8978
1241 2775 4515 6130 8035 9195

### KUMARAN VISHNU STORM FRIDAY
DrawDate on:21/07/23

DAY - KUMARAN SERIES Dr No:196
1st Prize Rs.50000/- 422838
2nd Prize Rs.7000/- 35919
3rd Prize Rs.3500/-
07082 09165 22817 49472 52265
58823 74474 77283 81198 88783
4th Prize Rs.200/-
0825 0910 1375 1952 6747 7175 7811
8075 9443 9911
5th Prize Rs.100/-
0563 2769 3688 3772 4485 4567 5748
6205 8941 9816
6th Prize Rs.50/-
0088 1569 3227 4599 6258 7738 8927
0127 1603 3365 4643 6404 7766 9136
0295 1685 3425 4646 6554 8048 9163
0429 1927 3555 4721 6587 8070 9388
0520 1989 3581 4821 6763 8164 9644
0568 2081 3846 4833 6801 8278 9739
0736 2176 3929 4875 6951 8281 9809
0746 2499 4038 5252 7151 8285 9910
0749 2527 4107 5601 7171 8366 9947
0872 2582 4111 5636 7198 8574 9984
1012 2846 4227 5820 7446 8606
1223 2977 4338 6083 7466 8621
1427 3031 4363 6181 7566 8758
1460 3077 4413 6236 7599 8781
1482 3154 4588 6243 7688 8888

DAY - VISHNU SERIES Dr No:196
1st Prize Rs.50000/- 137479
2nd Prize Rs.7000/- 53743
3rd Prize Rs.3500/-
03678 10907 14676 22808 27427
34064 37204 80138 95282 99762
4th Prize Rs.200/-
0878 3254 4046 5627 6774 7450 7835
8476 8938 9574
5th Prize Rs.100/-
0073 2913 3141 3486 6993 7665 8672
8724 8731 9589
6th Prize Rs.50/-
0053 1581 4009 5140 6815 8123 9256
0284 1802 4025 5181 6894 8130 9282
0409 1937 4061 5259 6895 8292 9315
0477 1943 4067 5422 6939 8385 9364
0756 2024 4161 5426 7079 8437 9458
0822 2039 4219 5461 7155 8482 9500
0895 2125 4508 5538 7196 8577 9691
0903 2204 4589 5596 7339 8583 9878
0916 2468 4617 5709 7409 8696 9894
1084 2616 4792 5800 7412 8698 9923
1142 2623 4981 6007 7423 8701
1235 2877 4991 6058 7504 8841
1287 3446 5015 6108 7652 9156
1358 3665 5046 6279 7780 9165
1393 3819 5125 6471 7836 9209

### SWARNALAXMI LION DIAMOND FRIDAY
DrawDate on:21/07/23

SWARNALAXMI SERIES Dr No:196
1st Prize Rs.50000/- 948972
2nd Prize Rs.7000/- 72438
3rd Prize Rs.3500/-
15508 26330 37216 37860 48631
59406 61703 72808 83320 94105
4th Prize Rs.200/-
0902 3038 3342 4640 5560 5912 5947
6631 8451 9887
5th Prize Rs.100/-
0701 0928 1187 1434 1867 3460 5718
5998 7572 7672
6th Prize Rs.50/-
0027 1270 2972 4716 6439 7749 9187
0144 1350 3014 4740 6501 7781 9420
0154 1508 3160 4866 6629 7831 9531
0163 1606 3282 5090 6725 8144 9687
0212 1634 3429 5259 6769 8156 9846
0395 1731 3491 5309 6884 8309 9852
0413 1788 3629 5528 7083 8362 9867
0574 1805 3726 5651 7253 8444 9898
0775 1868 3915 5690 7257 8817 9963
0907 1904 3968 5848 7333 8843 9980
0908 1991 4328 5877 7413 8854
1023 2240 4331 5896 7562 8861
1026 2256 4419 5970 7603 8865
1051 2846 4536 6036 7666 8924
1193 2957 4551 6342 7744 9131

DAY - LION SERIES Dr No:55
1st Prize Rs.50000/- 725932
2nd Prize Rs.7000/- 47934
3rd Prize Rs.3500/-
14508 25371 36377 47226 58876
69712 71527 82270 82585 93405
4th Prize Rs.200/-
1372 1422 2136 2601 2746 3174 3826
6379 7540 8934
5th Prize Rs.100/-
0613 2891 3234 3537 3555 5143 7595
7644 7871 8327
6th Prize Rs.50/-
0096 1387 2848 4573 5991 7855 9255
0119 1390 2869 4613 6042 8039 9305
0148 1439 2979 4650 6096 8144 9326
0206 1497 3001 4665 6162 8226 9360
0324 1618 3049 4901 6168 8359 9512
0388 1660 3123 4994 6227 8375 9687
0536 1726 3175 5192 6633 8414 9710
0660 1729 3345 5225 6744 8502 9820
0668 1839 3368 5385 7125 8516 9853
0743 2058 3700 5388 7172 8892 9952
0955 2193 3832 5590 7290 9055
1047 2421 4178 5657 7351 9140
1112 2447 4332 5735 7527 9142
1198 2505 4389 5746 7602 9174
1265 2587 4492 5772 7662 9191



## బర్డ్‌ట్రస్ట్‌కు రూ.10లక్షలు విరాళం

**తిరుమల,జులై 21ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల తిరుపతిదేవస్థానం నిర్వహిస్తున్న పలు పథకాలు, ట్రస్ట్‌లకు దాతల నుంచి విరాళాలు భారీగా చేకూరుతున్నాయి. ఇందులో టిటిడి బర్డ్‌ట్రస్ట్‌కు హైదరాబాద్‌కు చెందిన దాత న్యాయవాది శ్రీనివాసులురెడ్డి శుక్రవారం ఉదయం 10లక్షల రూపాయలు డిడిని విరాళంగా టిటిడి ఇఓ ఏవి ధర్మారెడ్డికి అందజేశారు. గతనెలలోనూ ఈ దాత ఎస్వీఅన్నప్రసాదం ట్రస్ట్‌కు 10లక్షలు రూపాయలు విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా దాత శ్రీనివాసులురెడ్డిని ఇఓ ధర్మారెడ్డి అభినందించారు.



## జింకపిల్ల మృతి

**తిరుమల,జులై 21ప్రభాతవార్తప్రతినిధి:** టిటిడి జింకలపార్కులో అనారోగ్యంతో జింకపిల్ల మృతి చెందింది. తిరుమలకు అలిపిరి కాలినడక మార్గంలో జింకలపార్కు ఉంది.దీనిలో అనేకరకాల జింకలు, దుప్పులున్నాయి. వీటిల్లో జింకపిల్ల అనారోగ్యంతో శుక్రవారం మృతి చెందింది.పోస్టు మార్టమ్‌కోసం ఎస్వీ పశువైద్యకళాశాలకు తరలించారు.

## అభిషేకాలకు పాలప్యాకెట్లపై ఆంక్షలు

### టిక్కెట్లు లేని భక్తుల నిషేధం

### ఇఓ ఆదేశాలు

**శ్రీకాళహస్తి,జూలై 21 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహించే అభిషేకాలకు భక్తులు బయటి నుంచి తెచ్చే పాలపాకెట్లను అనుమతించవద్దని ఇఓ కెవిసాగర్‌బాబు ఆదేశాలు జారి



అభిషేకం అనంతరం విశేషాలంకరణలో మృత్యుంజయస్వామి

చేసారు.అభిషేకాల సమయంలో టిక్కెట్లు లేని భక్తులను అనుమతించవద్దని స్పష్టం చేసారు. ముఖ్యంగా గురువారం గురుదక్షిణామూర్తి ఆలయం వద్ద గురువారం విశేష సంఖ్యలో పూజలు అభిషేకాలు నిర్వహిస్తుంటారని అయితే టిక్కెట్లు కొనుగోలు చేసిన భక్తులు కాలుమోపటానికి కూడా వీలుండటం లేదని ఉచిత భక్తులు ముందు వరుసలో ఉంటున్నారని పేర్కొన్నారు. టిక్కెట్లు కొనుగోలు చేసిన భక్తులకు అవకాశం కల్పించుటకు ఆలయ తనిఖీ దారులు,పర్యవేక్షకులు, ఆలయ సహాయకార్యనిర్వహణాధికారి పకడ్బందీగా పని చేయాలని ఆదేశించారు. అభిషేక సమయంలో టిక్కెట్లు లేని భక్తుల ప్రవేశం నిషేధించాలన్నారు. అభిషేక సామగ్రి తెచ్చినా సిబ్బంది తీసుకొని అర్చకులకు అప్పగించాలన్నారు.

**సహజసిద్ధమైన పాలనే వాడాలి:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో పలు అభిషేకాలు నిర్వహిస్తుంటారు. అయితే స్వామి అమ్మవార్లు,పరివార దేవతలకు అభిషేకాలకు పాకెట్ పాలను వాడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కేవలం 'సహజసిద్ధమైన పాలనే' ఉపయోగించాలని ఆదేశించారు.ఈ అంశానికి సంబంధించి దేవాదాయశాఖ నుంచి స్పష్టమైన ఆదేశాలందిఉన్నాయని వాటిని అమలుచేయాలని ఇఓ సిబ్బందికి సూచించారు.భక్తులు అందించే కొబ్బరి కాయ, పూలు, పండ్లు కాకుండా ఇతర మరే నైవేద్యలాను అందించినా మూలమూర్తులకు నివేదన చేయరాదని సూచించారు. అర్చకులు దేవస్థానం ఇచ్చే దిట్టంతోనే ప్రసాదాలు తయారు చేసుకోవాలని ఆదేశించారు. దానినే నివేదించాలన్నారు.ఈ అంశా లకు సంబంధించి ఫిర్యాదులం దినా వైఫల్యం చోటుచేసుకున్నా వైదిక, సెక్యూలర్ సిబ్బందిపై శాఖ పరమైన కఠినచర్యలు తీసుకోబడుతుందని పేర్కొన్నారు.

**ఆదేశాలు సరే! సమాచారం ఎక్కడ?**

శ్రీకాళహస్తీశ్వరాలయంలో నియమనిబంధనలకు కొదవ లేదు. ధర్మకర్తల మండలి పలు సంస్కరణలకు సంబంధించి నిర్ణయం తీసుకుంది.అలాగే డ్రెస్‌కోడ్‌కు సంబందించి, సెల్‌ఫోన్లకు సంబంధించి రాష్ట్ర దేవాదాయశాఖ నుంచి సూచనలందాయి. అన్నింటిని అమలు చేయమని ఇఓ సింపుల్‌గా సిబ్బందికి ఆదేశాలు జారి చేస్తున్నారు.కానీ ఆలయంలో అమలు చేయాల్సినవి చేయకూడని అంశాలకు సంబందించి సమగ్ర సమాచారం, ప్రచారం లేనందువల్ల అమలు జరగటం లేదు. అంతేకాక ఆలయంలో నిషేధిత వస్తు సామగ్రి గురించి భక్తులకు సమాచారం అందించాల్సిన అధికారులు ఆ దిశగా ఎందుకో ఆచరించటం లేదు. దాంతో ఆలయంలో సిబ్బంది భక్తుల నుంచి వ్యతిరేకత ఎదుర్కోవాల్సి వస్తుంది.ఇప్పటికైనా అధికారులు నియమనిబంధనలు తూ.చ.తప్పక పాటించాలనే అంశాలను విస్తృతంగా ప్రచారం చేయాల్సి ఉంది. లేదంటే నిబంధనలు రికార్డులకు ఆచరణ గాలికి అన్నట్లు మారుతుంది.

## భక్తులకు సౌలభ్యంగా గోవిందుని దర్శనం,సేవా టిక్కెట్ల క్యాలెండర్

### గదుల బుకింగ్‌కు అవకాశం

**తిరుమల,జులై 21ప్రభాతవార్తప్రతినిధి:** దేశవిదేశాల్లోని భక్తుల సౌలభ్యంకోసం తిరుమల తిరుపతి దేవస్థానం వేంకటేశ్వరస్వామి దర్శనార్థం ఆన్‌లైన్‌లో విడుదల చేసే ఆర్జితసేవలు, లక్కీడిప్, అంగప్రదక్షణ, వర్చువల్‌సేవ,ప్రత్యేక దర్శనాలు బుక్‌చేసుకునేందుకు వీలుగా క్రమపద్దతిలో కోటా క్యాలండర్‌ను విడుదల చేసింది. ఇది వరకు టిటిడి జారీచేస్తున్న ఈ దర్శనాల టిక్కెట్లు, టోకెన్ల కోసం భక్తులు ఎదురుచూసేవారు. అంతేగాక ఈ తేదీలు తెలియక తికమకపడి టిక్కెట్లు అందుకోలేని పరిస్థితి వచ్చేది.



ఇప్పుడు టిటిడి విడుదల చేసే దర్శనాల టిక్కెట్లు, టోకెన్లు తేదీలు భక్తులకు అర్థమయ్యేలా క్యాలండర్ విడుదలైంది. ఆర్జితసేవలకు సంబంధించి ప్రతినెలా టిక్కెట్లను ఆన్‌లైన్‌లో 20వతేదీ ఉదయం 10గంటలకు టిటిడి విడుదల చేస్తుంది. ఈ సేవా టిక్కెట్ల ఎలక్ట్రానిక్ డిప్ కోసం ఈనెల 22వతేదీ ఉదయం 10గంటల వరకు ఆన్‌లైన్‌లో భక్తులు నమోదు చేసుకునే సదుపాయం కలుగుతుంది. ఈ టిక్కెట్లు పొందిన భక్తులు నగదు చెల్లించి ఖరారు చేసుకోవాలి.అలాగే మిగిలిన ఆర్జితసేవలకు సంబంధించి కల్యాణోత్సవం, ఊంజల్‌సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్రదీపాలంకారసేవా టిక్కెట్లు కోటాను 20వతేదీ ఉదయం 11.30గంటలకు ఆన్‌లైన్‌లో విడుదల చేస్తారు. శ్రీవాణి బ్రేక్ ఆన్‌లైన్ కోటా ను 20వతేదీ మధ్యాహ్నం 3గంటలకు టిటిడి ఆన్‌లైన్‌లో విడుదల చేస్తుంది. 21న అంగప్రదక్షణ టోకెన్లు టిటిడి ఆన్‌లైన్‌లో విడుదల చేస్తుంది. వృద్ధులు,దివ్యాంగుల దర్శనం కోటా మధ్యాహ్నం 3గంటలకు విడుదల చేస్తున్నారు. 24న వర్చువల్ సేవా టిక్కెట్లు,25న రూ.300 ఎస్ఇడి టిక్కెటు ఆన్‌లైన్‌లో విడుదల చేస్తుంది. గదులకోసం 26,27న ఆన్‌లైన్‌లో అడ్వాన్స్ బుకింగ్ క్రింద గదులు బుక్‌చేసుకునే సదు పాయం ఉంది.

## రాజకీయాలకోసం శ్రీవాణిట్రస్ట్‌పై ఆరోపణలు

### ఆధారాలతో ముందుకురావాలని మంత్రి అంబటి సవాల్

**తిరుమల,జులై 21ప్రభాతవార్తప్రతినిధి:** హిందూ ధార్మిక ప్రచారం కోసమే శ్రీవాణి ట్రస్ట్‌ను తిరుమల తిరుపతి దేవస్థానం నిర్వహిస్తోందని, ఈ ట్రస్ట్‌కు పనిగట్టుకుని రాజకీయాల కోసం ప్రతిపక్షాలు ఆరోపణలు చేయడం మంచిదికాదని రాష్ట్రమంత్రి అంబటి



రాంబాబు పేర్కొన్నారు. ఆరోపణలపై ఆధారాలుంటే ముందుకురావాలని పిలుపునిచ్చారు. శ్రీవాణిట్రస్ట్ నిధులను టిటిడి ధార్మిక ప్రచారం కోసం వినియోగిస్తుందని వెల్లడించారరు. గొప్ప ఆశయంతో తీసుకువచ్చిన ఈ ట్రస్ట్‌ను అప్రతిష్టపాల్జేయడం మంచిదికాదన్నారు.శ్రీవాణి ట్రస్ట్ విధానాలు దళారీలకు చోటులేని విధంగా ఉందని అన్నారు. ట్రస్ట్ విధివిధానాలు, కార్యకలాపాల గురించి ఏమాత్రం తెలియని వాళ్ళే ఆరోపణలు చేస్తుంటారని మండిపడ్డారు. ఇటీవల రాష్ట్రంలో ప్రతిపక్షాలు తిరుమల శ్రీవాణి ట్రస్ట్‌లో అక్రమాలు జరుగుతున్నాయంటూ విమర్శించడం ,టిడిపి అధినేత చంద్రబాబు, జనసేనాని పవన్‌కల్యాణ్ దీనిపై విమర్శనాస్త్రాలు సంధించడం వారి అవివేకానికి నిదర్శనమన్నారు. శుక్రవారం ఉదయం మంత్రి అంబటిరాంబాబు తన అనుచరులతో కలసి తిరుమలకు వచ్చారు. ఉదయం విఐపి బ్రేక్ దర్శనాల సమయంలో ఆలయంలోనికి చేరుకుని కలియుగప్రత్యక్షదైవమ్ వేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. టిటిడి అధికారులు వేదాశీర్వచనం చేయించి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## వాణిజ్యశాఖ కార్యాలయాల్లో ఉద్యోగుల హేతుబద్ధీకరణ

**విజయవాడ,జూలై21,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో వాణిజ్య పన్నుల శాఖలో ఉద్యోగుల హేతు బద్ధీకరణకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.అందుకు అనుగుణంగా ఆయా కార్యాలయాల పరిధిలో తగిన చర్యలు చేపట్టేందుకు అధికార యంత్రాంగానికి ఆమోదం తెలుపుతూ ఉత్తర్వులు జారీ చేసింది.రెవెన్యూశాఖలో గతంలో విభాగపరంగా జరిగిన పునర్వ్యస్థీకరణ-1లో కొన్ని సమస్యలు ఏర్పడ్డాయి.దాంతో వాణిజ్యశాఖలో కొత్తగా ఏర్పాటైన,ఇప్పటికే ఉన్న కార్యాలయాల అవసరాలకు తగ్గట్లుగా ఉద్యోగులను నియమించారు.అయితే కొన్ని కార్యాలయాల పరిధిలో అవసరానికి మించిన ఉద్యోగులను గుర్తించారు.మరి కొన్ని కనీస విధుల నిర్వహణకు తగినన్ని ఉద్యోగులు లేరని గుర్తించారు.ఈ అంశంపై పునః పరిశీలన జరిగింది. వాణిజ్య పన్నుల శాఖ ప్రధాన కార్యాలయం,డివిజన్లు,సర్కిళ్లు , ప్రాంతీయ కార్యాలయాలు, అప్పిలేట్ అథారిటీ,ఆడిట్ కార్యాలయాల్లోని అవసరాలకు అనుగుణంగా ఉద్యోగుల హేతు బద్ధీకరణ జరిగింది.దీనిపై జారీ చేసిన నోటిఫికేషన్ ఆగస్టు 7వ తేదీనుంచి అమలులోకి వస్తుంది.ఇందుకు అనుగుణంగా అవసరమైన చర్యలకు ప్రభుత్వం ఆమోదం తెలిపింది.మొత్తం వాణిజ్య పన్నుల శాఖా కార్యాలయాల పరిధిలో ఖాళీలు లేకుండా ప్రభుత్వం ఈ చర్య తీసుకుంది.ఇందుకు వీలుగా అధికంగా కార్యాలయాల్లో ఉన్న సిబ్బందిని,లేని కార్యాలయాల్లోని ఖాళీల్లో భర్తీ చేస్తారు.

## వెంకన్న సేవలో సినీప్రముఖులు

**తిరుమల,జులై 21ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవేం కటేశ్వరస్వామిని శుక్రవారం ఉదయం పలువురు సినీనటులు దర్శించుకున్నారు. స్వామివారి దయతో అంతా మంచి జరగాలని, అందరికీ ఆయురారోగ్యాలు ప్రసాదించాలని ప్రార్థించామన్నారు. సినీరంగానికి మంచి రోజులు రావాలని కోరుకు న్నారు. ఉదయం విఐపి బ్రేక్ దర్శనాల సమ యంలో సినీనటులు ప్రభుదేవా కుటుంబం, వేణు ఆలయం వద్దకు చేరుకున్నారు. మహద్వారం వద్ద టిటిడి అధికారులు స్వాగతం పలికి దర్శనం ఏర్పాట్లుచేశారు. ఆనందనిలయంలోని శ్రీనివా సుడిని దర్శించుకుని ఆశీస్సులందుకున్నారు. స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.



## మహిళలను కించపరిచే పోస్టింగులు చేసే వారికి బుద్ధి చెబుతాం

### తెలుగు మహిళా రాష్ట్ర అధ్యక్షురాలు వంగలపూడి అనిత



**విజయవాడ,జూలై21,ప్రభాతవార్తప్రతినిధి:** సామాజిక మాధ్యమాల్లో మహిళలను కించపరుస్తూ పోస్టింగులు చేసే వారి ఇళ్ళకు వెళ్ళి తగిన బుద్ధి చెబుతామని తెలుగు మహిళా ఏపీ విభాగం అధ్యక్షురాలు,మాజీ ఎంఎల్ఏ వంగలపూడి అనిత హెచ్చ రించారు.విజయవాడలో శుక్రవారం నిర్వహించిన ఆత్మగౌరవ నిరసన దీక్షా కార్యక్రమంలో మాట్లాడుతూ గత ఎన్నికల్లో జగన్ బుగ్గలు నిమిరి, ముద్దులు విసిరి ఓట్లే యించుకున్నారన్నారు.ఓట్లేయించుకున్న జగన్ మహిళా ద్రోహి అని ఆరోపించారు. ఏపీ మహిళా మంత్రులు,శాసనసభ్యులు తప్పించి,మహిళలంతా బాధతో ఉన్నార న్నారు. పదవి పోయిన తరువాత ఇంకా తన పదవి ఉందనే భ్రమలో మహిళా కమి షన్ చైర్మన్ వాసిరెడ్డి ఉన్నారన్నారు.అమరావతి నిర్మాణం గురించి అడిగితే అమరా వతి మహిళల కట్టుబొట్టుగురించి మాట్లాడతారన్నారు. మణిపూర్‌లో కంటే మహిళల కంటే దారణమైన పరిస్థితిని ఏపీలో మహిళలు ఎదుర్కొంటున్నారన్నారు.జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్ ప్రశ్నిస్తే ఆయన భార్య గురించి మాట్లాడతారన్నారు. తల్లుల పెంపకం బాగోలేదని ఒక మంత్రి,ఒకటి,రెండు రేపులకే ఇంత గొడవ అని మహిళా మంత్రులే మాట్లాడ్డం విచారకరమన్నారు. వాలంటీర్లు మహిళలను వేదిస్తున్నారన్నారు.ఇందుకు సంబంధించి సుమారు 500ల కేసులు నమోదయ్యాయన్నారు. అయ్యన్న వంటి వాళ్ళపై రేప్ కేసులు పెడతారటా, వలంటీర్లపై కేసులు పెట్టరట అంటూ తీవ్రంగా వ్యాఖ్యానించారు.సామాజిక మాధ్యమాల్లో మహిళలను ,ముఖ్యంగా ప్రభుత్వాన్ని ఆయా అంశాల్లో నిలదీసే వారిని అవమాన పరిచే వారిపై అత్యంత దారుణంగా ట్రోలింగ్స్ పెడుతున్నారన్నారు.,ఈ దుర్మార్గపు చర్యలపై పోలీసులు దృష్టికి తీసుకెళ్లినా ఉపయోగం లేదన్నారు.ఈ వ్యవహారాన్ని తెలిసినా తీసుకుంటే లాభం లేదన్నారు.మహిళా ఆత్మగౌరవాన్ని మనమే కాపాడుకోవాలన్నారు. ట్రోలింగులకు ఏడుస్తూ పోస్టులు పెట్టొద్దన్నారు.ఏదిఏమైనా రీతిలో పోరాడాలన్నారు. ప్రతి శుక్రవారం ఆత్మగౌరవ దీక్షల్లు అంటూ వాసిరెడ్డి పద్మ కార్యక్రమాలు చేపడుతున్నారన్నారు. తాము కూడా శుక్రవారమే ఆత్మగౌరవ నిరసన దీక్ష చేపడతామన్నారు.



పట్టిసీమ ఎత్తిపోతల నుండి కృష్ణాకు నీరు విడుదల చేసిన ఇరిగేషన్ అధికారులు

## పట్టిసీమ ద్వారా కృష్ణాకు నీరు

**పోలవరం జూలై 21 ప్రభాతవార్త:** పోలవరం మండలం పట్టిసీమ ఎత్తిపోతల పథకం నుండి గోదావరి నీటిని ఇరిగేషన్ అధికారులు స్విచ్ ఆన్ చేసి శుక్రవారం పట్టిసీమ వద్ద శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించి కృష్ణాకు నీటిని విడుదల చేశారు. గత నాలుగు రోజులుగా ఎగువ రాష్ట్రాలలో కురుస్తున్న భారీ వర్షాలకు గోదావరి జలాలు పోలవరం వద్ద 15మీటర్లు దాటడంతో రెండు మోటర్లు ఆన్ చేశామని ఇరిగేషన్ అధికారులు చెబుతున్నారు.రెండుమోటర్లు ఆన్ చేసిన వరద నీరు ఇటికలకోట డెలివిరీ పాయింట్ నుండి కుడికాలువ ద్వారా కృష్ణా తరలి వెళుతుందన్నారు.కృష్ణా డెల్టాలకు అవసరాన్ని బట్టి మరి కొన్ని మోటర్లు ఆన్ చేస్తామన్నారు.

**పెరుగుతున్న గోదావరి:** ఎగువ రాష్ట్రాలలో కురుస్తున్న భారీ వర్షాలకు గోదావరి వరద జలలాలు పెరుగుతున్నాయి.కూనవరం వద్ద గోదావరి నదిలో కలుస్తున్న శబరి నదికితోడు కొండవాగులు కలుస్తుండంతో భారీగా వరద నీరు ప్రాజెక్టు వద్దకు చేరుకుంటుంది.డయాఫ్రమ్ వాల్‌ప్రాంతం అంతా వరద నీటితో మునిగిపోతుంది. మోటార్లు సహాయంతో నీటిని తోడిస్తున్న ఎగువ కాపర్ డ్యాం నుండి దిగువకు సిపిజీ ద్వారా పనులు చేసే ప్రాంతానికి భారీగా నీరు చేరుకుంటుంది.దీంతో పోలవరం ప్రాజెక్టులో పనులుకూడా నత్తనడకన నడుస్తున్నాయి.స్పిల్‌వే నుండి 7,38, 262 లక్షల క్యూసెక్కులవరద దిగువకు ఇరిగేషన్ అధికారులు విడుదల చేస్తున్నారు.

## కిడ్నీ వ్యాధితో పిట్టల్లా రాలిన గిరిపుత్రులు

**ఎ కొండూరు, జులై 21, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా తిరువూరు నియోజకవర్గం ఎ కొండూరు మండలంలో గత కొన్నేళ్లుగా కిడ్నీ మహమ్మారి కోరల్లో చిక్కుకొని వివిధ గిరిజన (లంబాడా) తండాల్లో గిరిపుత్రులు పిట్టల్లా రాలిపోతున్నారు. ఈ కిడ్నీ సమస్య గత 20 సంవత్సరాలు పైగా ఉంది. ఈ కిడ్నీ సమస్యపై గత పాలకులు కూడా శాశ్విత పరిష్కారానికి ఎటువంటి చర్యలు తీసుకోలేదు. తిరువూరు ఎమ్మెల్యే కె.రక్షణ నిధి ఈ విషయాన్ని సిఎం జగనన్న దృష్టికి ప్రభుత్వ దృష్టికి తీసుకొని వెళ్లి ఈ కిడ్నీ మహమ్మారి శాశ్విత నివారణకు ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ ద్వారా ఎన్నో చర్యలు చేపట్టారు. ప్రభుత్వం డయాలసిస్ రోగులకు రూ.10వేలు పింఛన్, మందులు, ఉచిత డయాలసిస్ కొరకు తిరువూరులో డయాలసిస్ యూనిట్ ఏర్పాటుతో పాటు, స్థానికంగా ఎ కొండూరులో డయాలసిస్ సెంటర్‌ను రాష్ట్ర మంత్రి విడదల రజని ద్వారా



కిడ్నీ వ్యాధితో మరణించిన వారు (ఫైల్)

ప్రారంభించడం పట్ల బాధిత గిరిజన తండాల లంబాడాలు ఎమ్మెల్యేను అభినందిస్తున్నారు. ఈ రోగుల కోసం అంబులెన్స్ సౌకర్యం ఇంకా ఇతర ఎన్నో సౌకర్యాలు గత ప్రభుత్వం కంటే మెరుగ్గా చర్యలు తీసుకొని ఈ ప్రాంతానికి కృష్ణాజలాలు పైప్‌లైన్ ద్వారా సరఫరాకు చర్యలు తీసుకుంటున్నారు. దానికంటే ముందే కుదవ సంప్‌వెల్ ద్వారా తండా గ్రామాల్లో దళిత పేటల్లో సింటెక్స్ ట్యాంకులను ఏర్పాటు చేసి ట్రాక్టర్ ట్యాంకర్ల ద్వారా సింటెక్స్ ట్యాంకులను ప్రతిరోజు నింపడం ద్వారా వీరికి కృష్ణావాటర్ నిరాటంకంగా సరఫరా జరుగుతుంది. గత ప్రభుత్వం కంటే మెరుగ్గా ఈ ప్రభుత్వం తమపట్ల జాలి చూపడం, దాని వెనుక ఎమ్మెల్యే రక్షణనిధి కృషి ప్రశంసనీయమని పలువురు గిరిజనులు కొనియాడుతున్నారు. ఇటీవల కాలంలో ఈ కిడ్నీ వ్యాధి పెద్దలకు యువకులకు కూడా సోకడంతో మరణమృదంగా ఎక్కువగా కొనసాగుతుంది. ఇకనైనా ఈ కిడ్నీ మరణ మృదంగంపై ముఖ్యంగా 14 గిరిజన తండా గ్రామాల్లో తాగునీటిలో సిలికా ఎక్కు వగా ఉందని సర్వే నివేదికల్లో తేలిందని కేంద్ర మంత్రి సైతం ప్రకటించారు. ఇకనైనా ఈ నియోజకవర్గంలోని తిరువూరు, ఎ కొండూరు, గంపలగూడెం, విస్సన్నపేట మండలాలకు కృష్ణాజలాలు పైప్‌లైన్ ద్వారా సరఫరాకు చర్యలు ఈ కిడ్నీ వ్యాధి భవిష్యత్ తరాలకు సోకకుండా శాశ్విత నివారణ చర్యలుతీసుకొని గిరిపుత్రుల ప్రాణాలు గాలిలో కలిసిపోకుండా కుటుం బాలు అనాథలు కాకుండా చర్యలు తీసుకొని ఆదుకోవాలని మండల ప్రాంత ప్రజలు, గిరిజన బాధిత కుటుంబాలు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు.



నూతన డిఆర్ఎం మనీష్ అగర్వాల్‌ను కలిసిన ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి

## విశాల దృక్పథంతో సమస్యలు పరిష్కరించండి

### నూతన డిఆర్ఎం మనీష్ అగర్వాల్‌ను కోరిన ఎమ్మెల్యే వెంకటరామిరెడ్డి

**గుతకల్లు రైల్వే, జులై 21 ప్రభాతవార్త:** ప్రజా సమస్యల పరిష్కార విషయంలో విశాల దృక్పథంతో సానుకూలంగా పరిష్కరించేందుకు కృషి చేయాలని స్థానిక ఎమ్మెల్యే వై.వెంకటరారిమరెడ్డి డార్ఎం మనీష్ అగర్వాల్‌ను కలిసి విజ ్ఞప్తి చేశారు. గుంతకల్లు డిఆర్ఎంగా పదవీ బాధ్యతలు చేపట్టిన మనీష్ అగర్వాల్‌ను శుక్రవారం స్థానిక ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి తన పార్టీ నాయకులు దేవేంద్రప్ప తదితరులతో కలిసి పట్టణంలో నెలకొన్న పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ధర్మవరం గేట్‌ను ఆర్‌యుబిగా మార్చే అంశంతోపాటు, కసాపురం వంతెన విస్తరణ పనులపై విస్తృతంగా చర్చించారు. ఏమైనా ప్రజలు ఇబ్బందులు పడకుండా తగు చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే రైల్వే ఎంప్లాయిస్ సంఘ్ డివిజనల్ కార్యదర్శి ప్రభాకర్ నేతృత్వంలోని ప్రతినిధి బృందం నూతన డార్ఎం మనీష్ అగ ర్వాల్‌ను కలిసి గత కొన్ని సంవత్సరాలుగా అపరిష్కృతంగా ఉన్న పలు క ఆర్మిక సమస్యలను తక్షణం పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశాల్లో సీనియర్ డిసిఎం ఎన్.మనోజ్, తదితరులు పాల్గొన్నారు.

## ఇంత ఆలస్యంగా పని చేస్తే ఎలా?: అభివృద్ధి పనులను పరిశీలించిన చైర్మన్



ముత్యాలమ్మ ఆలయంలో కళ్యాణమండపం పనులను పరిశీలిస్తున్న చైర్మన్ శ్రీనివాసులు


**శ్రీకాళహస్తి,జూలై 21 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా నిర్వహిస్తున్న ముత్యాలమ్మ కళ్యాణమండపం, పట్టణానికి సమీపంలోని ఊరందూరు గ్రామంలో చేపట్టిన నీలకంఠేశ్వరస్వామి జీర్ణోద్ధారణ మరమ్మత్తు పనుల నత్తనడకన సాగుతుండటం పట్ల ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు అసంతృప్తి వ్యక్తం చేసారు.కళ్యాణమండపం ఆధునికత పనులను రూ.34లక్షలతో, నీలకంఠేశ్వరస్వామి ఆలయ జీర్ణోద్ధారణ రూ.40లక్షలతో చేపట్టారు.ఇక్కడ జరుగుతున్న పనులను శుక్రవారం ఆలయ ఇంజనీరింగ్ అధికారులతో కలసి చైర్మెన్ పరిశీలించారు.ముత్యాలమ్మ కళ్యాణమండపాన్ని 2003లో నిర్మించారని అయితే ఇక్కడ నేటి అవసరాలు, జనం అభిరుచికి తగ్గట్లు ఏర్పాట్లు లేదని కాబట్టి మరమ్మతుల అవసరాల్ని గుర్తించి రూ.34లక్షలతో చేపట్టామన్నారు. ఇక్కడ విట్రిఫైడ్ టైల్స్, గ్రానైట్స్, స్టేయిన్లెస్ స్టీల్, ఎసి ఏర్పాటుకు పనులు చేపట్టామన్నారు. తాము బాధ్యతలు చేపట్టిన తరువాత ఏ ఏ ఆలయం జీర్ణోద్ధారణ గావించాలి? ఎక్కడెక్కడ ఏ సదుపాయాలు కల్పించాలనే దిశగా పరిశీలించి చర్యలు తీసుకున్నామన్నారు.

**నీలకంఠేశ్వరస్వామి పనుల పరిశీలన:** శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా నిర్వహిస్తున్న నీలకంఠేశ్వరస్వామి ఆలయాన్ని కొన్ని దశాబ్దాలుగా పాలకులు పట్టించుకోలేదు.దాంతో ధర్మకర్తల మండలి చైర్మెన్‌గా అంజూరు తారక శ్రీనివాసులు బాధ్యతలు చేపట్టిన తరువాత పలు పురాతన ఆలయాలకు ప్రాధాన్యత కల్పిం చటకు ఆధునీకరణ పనులకు శ్రీకారం చట్టారు.ఈ నేపధ్యంలో ఊరందూరు గ్రామంలోని నీలకంఠేశ్వరస్వామి ఆలయాన్ని రూ.40లక్షలతో పనులు చేప ట్టారు. ఈ పనులు చాలా ఆలస్యంగా జరుగుతుండటంతో ఇంజనీరింగ్ అధికారు లనో ఇలా అయితే ఎలా' వచ్చేనెల బ్రహ్మో త్సవాల లోపు పూర్తి చేసి కుంబాభిషేకం చేయటానికి ప్రయత్నిస్తున్నామని వివరించారు. దేవాలయాలకు సంబంధించిన పనులను తీసుకునే కాంట్రాక్టర్లు నిర్లక్ష్యం చేయక చకచకా చేయాలని ఈ మేరకు ఇంజనీరింగ్ విభాగంచర్యలు తీసుకోవాలని సూచించారు. పనులను వేగవంతం చేయటానికి స్థపతి స్పందించాలని కూడా సూచించారు. ఎవరికి వారు కాకుండా అందరూ జవాబు దారితనంతో పని చేయాలని చైర్మెన్ శ్రీనివాసులు అభిప్రాయపడ్డారు.పనులు చేసిన వెంటనే బిల్లులు చెల్లిస్తుంటే ఎందుకు పనుల నిర్వహణలో నిర్లక్ష్యం చేస్తున్నారని చైర్మెన్ ప్రశ్నించారు. చైర్మెన్‌తో పాటు ఇంజనీరింగ్ఇఇ నూకారత్నం, ఎఇఇలు పవన్‌కుమార్, వేణుగోపాల్‌రెడ్డి, వర్క్ ఇన్సె పెక్టరన బాలాజి, ఎలక్ట్రికల్ ఎఇఇ మురళి,స్థపతి కుమార్ పాల్గొన్నారు. పనులు వెంటనే చేపట్టి పూర్తి చేయాలని సూచించారు.

## ఇక గగన్‌యాన్‌పై ఇస్రో దృష్టి: ఎస్ఎంపిఎస్ పరీక్షలు విజయవంతం

**శ్రీహరికోట (తడ), జూలై 21 ప్రభాతవార్త:** చంద్రయాన్ తర్వాత ఇస్రో గగన్‌యాన్‌పై దృష్టి పెట్టింది. ఇందుకు సంబంధించి ముందస్తు పరీక్షలు మళ్లీ మొదలయ్యాయి. ఇందులో భాగంగా గగన్‌యాన్ సర్వీస్ మాడ్యూల్ ప్రొపల్షన్ సిస్టం (ఎస్ఎంపిఎస్)ను విజయవంతంగా నిర్వహించారు. ఇస్రో శాస్త్రవేత్తల ఆధ్వర్యాన తమిళనాడులోని మహేంద్రగిరిలో ఉన్న ఐపిఆర్‌సి సెంటర్‌లోని ప్రొపల్షన్ కాంప్లెక్స్‌లో ఈ పరీక్ష విజయవంతంగా నిర్వహించినట్లు ఇస్రో తన అధికారిక వెబ్‌సైట్‌లో ప్రకటించింది. ఈ పరీక్షలో 440 ఎన్ థ్రస్ట్‌తో ఐదు లిక్విట్ అపోజి మోటార్ ఇంజన్లు, 100 ఎన్ థ్రస్ట్‌తో 16 రియాక్షన్ కంట్రోల్ సిస్టంలు పరీక్షించారు. సుమారు 250 సెకన్ల పాటు నిర్వహించిన పరీక్షలో లిక్విడ్ అపోజి మోటార్ ఇంజన్లు, రియాక్షన్ కంట్రోల్ సిస్టం థ్రస్టర్లను పరీక్షించి సామర్థ్యాన్ని నిరూపించుకున్నారు. ఇటువంటి హాట్ టెస్ట్‌లు గగన్‌యాన్ ప్రయోగానికి ముందు ఇంకా మరికొన్ని జరపాల్సి ఉంది. అన్నీ విజయవంతమైన తర్వాత మానవ రహిత గగన్‌యాన్ ప్రయోగాన్ని శ్రీహరికోట నుంచి జరపడానికి శాస్త్రవేత్తలు ఉవ్విళ్లూరుతున్నారు. ఇటీవల జరిగిన చంద్రయాన్-3 ప్రయోగంలో ఎల్‌విఎం3-ఎం4 రాకెట్‌కు ఉపయోగించిన రెండు అతిపెద్ద ఘన ఇంధన బూస్టర్లు గగన్‌యాన్ ప్రయోగానికి సరికొత్త ఊతమిచ్చినట్లు శాస్త్రవేత్తలు పేర్కొన్నారు. ఎస్200లుగా పిలిచే ఆ బూస్టర్లను సరికొత్త సామర్థ్యంతో శక్తివంతమైనవిగా రూపొందించడం, అవి గగన తలానికి గురితప్పకుండా దూసుకెళ్లడం వల్ల ఇటువంటి బూస్టర్లను గగన్‌యాన్ ప్రయోగానికి ఉపయోగించే అవకాశం ఉన్నట్లు ఇస్రో వర్గాలు చెబుతున్నాయి.

**పిఎస్ఎల్‌వి సి-56 ప్రయోగం 30న:** శ్రీహరికోట నుంచి ఈ నెల 26న జరపతలపెట్టిన పిఎస్ఎల్‌వి సి-56 కమర్షియల్ రాకెట్ ప్రయోగాన్ని ఈ నెల 30కి మార్పు చేశారు. ఆ రోజు ఉదయం 6.30గంటలకే ఈ రాకెట్ సింగపూర్ దేశానికి చెందిన ఉపగ్రహాలతో అంతరిక్షంలోకి దూసుకెళ్లనుంది. ఈ నెల 25న చంద్రయాన్-3కి సంబంధించి 5వ ఆర్బిట్ రైజింగ్ ఆపరేషన్ జరపనున్న కారణంగా ఇస్రోశాస్త్రవేత్తలు ఆ మరునాడు ఉదయమే మరో ప్రయోగం హడావుడిగా జరపడం ఎందుకని, నాలుగురోజులు వాయిదా వేసినట్లుగా తెలుస్తోంది.



ఇస్రో నిర్వహించిన గగన్ యాన్ సర్వీస్ మాడ్యూల్ పరీక్ష



## రైల్వే జనరల్ తరగతి ప్రయాణికులకై ఎకానమీ మీల్స్

**గుతకల్లు రైల్వే, జులై 21 ప్రభాతవార్త:** రైల్వేమంత్రిత్వ శాఖ సాధారణ తరగతి బోగీల్లో ప్రయాణించే ప్రయానికుల సౌకరార్యర్థం పరిశుభ్రమైన, నాణ్యమైన భోజనాన్ని సరసమైన ధరలకు అందించాలనే ఉద్దేశ్యంతో ప్రత్యేకగా ఎకానమీ మీల్స్ విధానాన్ని కొత్తగా ప్రవేశ పెట్టింది. దక్షిణ మధ్య రైల్వే జోన్ పరిధిలో హైదరాబాద్, విజయవాడ,గుంతకల్లు, రేణిగుంట రైల్వే స్టేషన్లలో జనరల్ తరగతి ప్రయాణికులకై రెండురకాల భోజన విధానాన్ని తాజాగా ప్రవేశపెట్టింది. వీటిలో తొలిరకం విధానంలో రూ.20లకు 7పూరీలు, విజిటబుల్ కర్రీ, కాగా రెండో రకం విధానలో రూ.50లకు భోజనం పాకెట్‌లను అందిస్తారు. ఐఆర్‌సిటిసి ఆహార విభాగాలు జనరల్ తరగతి ప్రయాణికుల ఆకలిబాధను తీర్చాలనే ఉద్దేశ్యంతో తాజాగా ప్రయోగాత్మకంగా ప్రవేశ పెట్టిన ఈ నూతన విధానం ఫలప్రదం అయితే రాబోయే రోజుల్లో ఈ విధానాన్ని రైల్వే అంతటా విస్తరిస్తామని రైల్వే వర్గాలు తెలిపాయి. ఇదిలా ఉండగా శుభ్రమైన, స్వచ్ఛమైన తాగునీరును కూడా ఆరు నెలలపాటు ప్రయోగాత్మకంగా పరిశీలించి ప్రయాణికుల స్పందనను బట్టి కొనసాగిస్తామన్నారు.

వార్త

స్నేహితుడైనప్పటికి అవినీతిపరుడైతే సలహాదారునిగా వినియోగించుకోరాదు.

-చాణక్యుడు

# అరాచకానికి పరాకాష్ట!

శాంతిలేనిదే అభివృద్ధిలేదు. ఎంత అభివృద్ధి చేసినా, మరెన్ని సంక్షేమ కార్యక్రమాలు చేపట్టినా శాంతిభద్రతలు లోపించిన నాడు అన్నీ బూడిదలో పోసిన పన్నీరే అవుతాయి. శాంతిభద్రతలు క్షీణిస్తే అరాచకమే ప్రబలు తుంది. ఆ అరాచకంలో కూడా ప్రస్తుతం మణిపూర్‌లో జరిగిన, జరుగుతున్న సంఘటనలు పరాకాష్టగా చెప్పొచ్చు. సభ్యసమా జం తలవంచుకునేలా వ్యవహరించారు. దారుణమైన ఈ సంఘటన యావత్ భారత్‌ను కుదిపే సింది. గురువారం అటు పార్లమెంట్‌లోనూ, ఇటు దేశ అత్యున్నత న్యాయస్థానంలో ప్రస్తావనకు వచ్చింది. మణి పూర్‌లో కుకీ గిరిజన తెగకుచెందిన ఇద్దరి మహిళలను నగ్నంగా ఊరేగించి ఆ తర్వాతవారిపై సామూహిక అత్యా చారానికి పాల్పడిన సంఘటనపై సుప్రీంకోర్టు ఆగ్రహా వేశాలు వ్యక్తంచేసింది. మరోకపక్క పార్లమెంటు వర్షాకాల సమావేశాల్లో తొలిరోజే ఉభయ సభల్లో ఆగ్రహావ్జాలలు పెల్లుబుకి సభా కార్యక్రమాలను స్తంభింపచేశాయి. దేశ వ్యాప్తంగా ఈఘోర సంఘటనపై తీవ్ర నిరసనలు, ఆందో ళనలు వ్యక్తమవుతున్నాయి. రెండో రోజుకూడా ఇదే సంఘటనపై పార్లమెంటులో విపక్షాల నినాదాలహోరుతో ఎలాంటి చర్చ చేపట్టకుండానే వాయిదాపడింది. ప్రధాన మంత్రి నరేంద్రమోడీ గురువారం తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. పార్లమెంటు సమావేశాల ప్రారంభానికి ముందు ఆయన విలేకరులతో ఆవేదనాభరితంగా మాట్లాడారు. మణిపూర్‌లో వెలుగుచూసిన సంఘటన సభ్యసమాజానికి తలవంపుస్తున్నదని ఈ పాపంనేరం ఎవరు చేసినా మొత్తం దేశానికే అపఖ్యాతి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. 140 కోట్ల మంది ప్రజలు సిగ్గుపడాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. ఇలాంటి సంఘటనలు ఛత్తీస్ గఢ్, రాజస్థాన్,మణిపూర్‌లోనేకాదు దేశంలో ఏ రాష్ట్రం లో చోటుచేసుకున్నా రాజకీయాలకు అతీతంగా వ్యవహ రించి చట్టపరంగా చర్యలు తీసుకోవాలన్నారు.నేరస్తులు ఎవ్వరూ తప్పించుకోలేరనే హామీ ఇస్తున్నట్లు ఆయన ప్రకటించారు. ఇక దేశంలో అన్నిరాజకీయ పార్టీలు ఈ సంఘటనను తీవ్రంగాఖండించాయి. అయితే ఇలాంటి సంఘటనలు అక్కడ ఎన్నిజరిగాయో, ఎందరు బలయ్యా రోఅనే అనుమానాలు కూడా వ్యక్తమవుతున్నాయి. మే నాలుగో తేదీన జరిగిన ఈ దారుణం మొన్న బుధవారం వెలుగులోకి వచ్చింది.వాస్తవంగా గత రెండు నెలలుగా రెండు తెగల మధ్య హింస కొనసాగుతున్నది. తమపై హింసకుపాల్పడే అవకాశం ఉందని సమాచారం అందు కున్న కుకీలకు చెందిన ఒక కుటుంబం మే మూడోతేదీ రాత్రి తప్పించుకోవడానికి సమీపంలోని అరణ్యంలోకి వెళ్లేందుకు ఇంటిబయటకు వచ్చినట్లు సమాచారం. అప్ప టికే ఆ ప్రాంతంలో రెండు తెగల మధ్య ఆ ప్రాంతంలో హింసరాజుకుంది. కుకీలే లక్ష్యంగా మైతీలు విరుచుకు పడబోతున్నారని సమాచారం అందడంతో గ్రామంలోని కుకీలంతా సురక్షిత ప్రాంతాలకు వెళ్లిపోయారు. అందులో భాగంగానే యాభైయేళ్ల వ్యక్తి మరో పంతొమ్మిదేళ్ల యువ కుడు మరో ఇద్దరు మహిళలు అడవిలోకి పారిపోయే ప్రయత్నంలో ఉండగా అల్లరిమూకలు చుట్టుముట్టాయి. మహిళలను వివస్త్రలను చేశాయి. వారిముందే వారితండ్రి ని, తమ్ముడిని దారుణంగా చంపేశారు.ఇద్దరు మహిళల ను నగ్నంగా ఊరేగించి ఆపై అత్యాచారం చేసినట్లు కథ నాలు వెలువడ్డాయి.ఇదంతా పోలీసులు చూస్తున్నామౌనం గా ఉన్నారనే స్వయంగా బాధితులే వాపోతున్నారు. అయితే ఫిర్యాదు లేదనే కారణంతో కేసు నమోదు చేయ లేదు.ఈ సంఘటన వెలుగులోకి రావడంతో జూన్ 30న కేసు నమోదుచేశారు. కానీ ఎఫ్ఐఆర్ నమోదు చేసి బాధి తులను వైద్యపరీక్షకు తరలించే తదితర చర్యలేమీ తీసుకో లేదు.ఈ దారుణ వీడియోబయటకు వచ్చాక పోలీసులు ఇద్దరు నిందితులను అరెస్టుచేశారు. ఈవీడియో వెలువడక పోతే అరెస్టులు,కేసులు ఏమీ ఉండకపోయేవనే విమర్శ లకు జవాబులేదనే చెప్పొచ్చు.మణిపూర్‌లో అల్లర్లు మొద లైనప్పటి నుండి ఇప్పటివరకు 142 మందికిపైగా చనిపో యినట్లు మొన్న నాలుగో తేదీన కేంద్రం సుప్రీంకోర్టుకు తెలిపింది. 181 మందిని అరెస్టు చేసినట్లు ఆ నివేదికలో వెల్లడించింది.అసలు ఇలా వెలుగు చూడని కేసులు ఎన్ని ఉన్నాయో అంతుపట్టడం లేదు.వీడియో ఆధారంగానే గురువారం దేశఅత్యున్నత న్యాయస్థానం సుమోటోగా కేసు నమోదుచేసి విచారణచేపట్టింది. ప్రధాన న్యాయ మూర్తి జస్టిస్ డి.వై చంద్రచూడ్,జస్టిస్ పిఎస్ నరసింహా, జస్టిస్ మనోజ్‌మిశ్రాలతో కూడిన ధర్మాసనం విచారించిం ది.మణిపూర్‌లో జరిగిన అమానవీయ సంఘటన తమను తీవ్రంగా కలచివేసిందని, ఇలాంటి దారుణాలు ఏమాత్రం ఆమోదయోగ్యం కాదంది.ఈ ఉదంతంపై కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు తగిన రీతిలో స్పందించకుంటే సుప్రీంకోర్టే చర్యలు చేపడుతుందని హెచ్చరించింది. మరోకపక్క ఈ సంఘటనకు నిరసనగా మణిపూర్ సిఎం బీరేన్‌సింగ్ రాజీనామా చేయాలంటూ విపక్షాలు పట్టుబడుతున్నాయి. ప్రధానసూత్రధారి హీరాదాస్‌తోపాటు మరో నిందితుడిని అరెస్టు చేసినట్లు ముఖ్యమంత్రి వెల్లడించారు. మిగతా నిందితులకోసం పోలీసులు కూంబింగ్ ఆపరేషన్ చేపట్టార ని, నిందితులకు మరణశిక్ష విధించేలాచర్యలు తీసుకుంటా మని ప్రకటించారు. ఏదిఏమైనా ఈ సంఘటనపట్ల దేశ వ్యాప్తంగా నిరసనలు వ్యక్తమవుతున్నాయి. ముఖ్యంగా పోలీసులవైఫల్యం స్పష్టంగా కన్పిస్తున్నది. పోలీసులన్నా, చట్టమన్నా భయభక్తులు లేనప్పుడే నేరస్తులు ఇలాంటి అరాచకాలకుపాల్పడతారు. మణిపూర్‌లో అదే జరిగింది. ఇలాగే పరిస్థితులు కొనసాగితే ఇలాంటి దారుణ సంఘ టనలు ఆ రాష్ట్రంలోనే కాదు ఇతర రాష్ట్రాలకు కూడా విస్తరించే అవకాశాలున్నాయి. రాజకీయాలకు అతీతంగా అందరూ ఆలోచించాల్సిన తరుణమిది. మాటల్లో కాకుండా చేతల్లో చూపాలి.

భగవంతుడు బంధువులను ఇస్తాడు. కానీ మిత్రులను ఎన్నుకునే అవకాశం మనకే ఇచ్చాడు. దానిని సద్వినియోగం చేసుకున్నవాడే సుఖంగా జీవిస్తాడు.



నేతాజి

నీ తప్పులను, నీ తెలివి తక్కువ పనులను నీ ముందు నిదానంగా నివేదించేవాడే నిజమైన స్నేహితుడు.



జాన్ రస్కిన్

## ప్రజావాక్కు

### మణిపూర్ దైన్యం, హైన్యం

ఇద్దరు మహిళలను నగ్నంగా ఊరేగిస్తూ పైశాచిక ఆనందం పొందుతున్న గుంపునిచూపిస్తూ ఒక వీడియో సామాజిక మాధ్య మంలో వైరల్ అయింది. అది మణిపూర్‌లో రెండు నెలల క్రితం జరిగిన హీన చర్యగా తెలియవచ్చింది. దేశం యావత్తూ అక్కడ జరుగుతున్న అమానవీయ దృష్టాంతాల్ని నేరుగా చూసి దిగ్భ్రాంతి చెందింది. నిజంగా ఈ ఘటన మన సుల్ని కలచి వేసిన హేయమైన చర్య. అయినా ఇంతవరకూ చట్టంవైపునుండి ఎలాంటిస్పందన లేకపోవడంఅక్కడి దుస్థితికి అద్దంపడుతుంది. ఇప్పుడు ఈవీడియో ద్వారా బయట ప్రపం చానికి తెలిసిన పిమ్మటసమాజం నుండి తీవ్ర నిరసన వ్యక్తమ వుతున్న వేళ ఒక నిందితుడిని అదుపులోకి తీసుకున్నామని చెప్తున్నారు. అన్నింటికీ మించి తమని పోలీసులే ఆ గుంపుకి అప్పగించారంటూ ఒక బాధిత మహిళ చెప్పడం తీవ్ర అభిశం సనీయం.ప్రభుత్వాలు చేతులెత్తేసే తామే న్యాయం చేస్తామం టూఅత్యున్నత న్యాయస్థానం ఆగ్రహంతో చెప్పడాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అర్థం చేసుకుని మత్తు వదలాలి. ముఖ్యం గా కేంద్ర ప్రభుత్వం పరిస్థితిని అదుపు చేయాలి. రాష్ట్ర ప్రభుత్వపు వైఫల్యాన్ని కప్పిపుచ్చి ఉంచడంలో అర్థం లేదు.

-డా.డి.వి.జి.శంకరరావు, పార్వతీపురం

### వైఖరి మారాలి

మోడీ పేరు ఉన్న వారందరిని ఏకం చేసి ఒక మాట అన్నం దుకు బిజెపివాళ్లు రాహుల్ గాంధీపై కక్షగట్టారు. ఆయన లోక్ సభ సభ్యత్వాన్ని రద్దుచేసి కోర్టులచుట్టూ తిరిగేలా చేస్తున్నా రు. మహిళలపై లైంగిక వేధింపులు జరిపి వారిని మానసిక క్షోభకు గురిచేసిన తమ పార్టీఎమ్‌పిపై చర్యలు తీసుకోవడంలో జాప్యం చేస్తున్నారు.బిజెపి నాయకులు ఆయన పట్ల ఉదాసీన వైఖరిని ప్రదర్శిస్తున్నారు. అధికారాన్ని అడ్డుపెట్టుకుని ఆయన్ని రక్షించుకునే ప్రయత్నం చేస్తున్నారు. స్వపక్షం వారిని రక్షించ డం, విపక్షం వారిని శిక్షించడం ఇలా చేయడం న్యాయమేనా? తమకోనీతి పరులకో నీతి అనేదే బిజెపి సిద్ధాంతమా?

-మిథునం, హైదరాబాద్

### పదోన్నతులు ఇవ్వాలి

రాష్ట్రంలోని టీచర్లకు పదోన్నతులు ఇవ్వాలి.ఇప్పటికే ఉపా ధ్యాయులు అసంతృప్తిగా ఉన్నారు. రేపు, మాపు అంటూ కాలయాపన జరుగుతూ ఉంది. బదలీల మీద స్టే కొనసా గుతున్న క్రమంలోమొత్తం ప్రక్రియ నిలిచిపోయింది. అన్ని పాఠశాలల్లో వేలాది పోస్టులు ఖాళీగా ఉన్నాయి. అధికారు లు స్పందించి బదలీలు, పదోన్నతులు నిర్వహించాలి.

-కె.సతీష్, భూపాలపల్లిజిల్లా

### ఉచిత విద్యుత్‌పై ఎందుకు లొల్లి

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో పనిచేసిన తెలుగుదేశం ప్రభుత్వం అధి కారంలో ఉన్నాన్నాళ్లు రైతులనిపట్టించుకోలేదు. ఉచిత విద్యుత్ ఊసేఎత్తలేదు. రైతులకు ఉచితవిద్యుత్ ఇమ్మనిఅడిగితే సాధ్యం కాదన్నారు. పైగా అలాఅడిగిన వారిని ఎగతాళి చేశారు. పరిహా సంగామాట్లాడారు.అయితే ఎవరెన్నివిమర్శలు చేసినా హేళనగా మాట్లాడినా కాంగ్రెస్ పార్టీలెక్క చేయలేదు. అధికారంలోకి వస్తే రైతులకు ఉచిత విద్యుత్ ఇచ్చి తీరుతామని హామీ ఇచ్చింది. ఇచ్చిన హామీని అధికారంలోకి వచ్చిన వెంటనే అమలు చేసి మాటనునిలుపుకుంది. ఇప్పుడు ఆపార్టీ అదే మాట అంటోంది. తెలంగాణ రైతులకు ఉచిత విద్యుత్ ఖచ్చితంగా ఇచ్చి తీరుతా మని, కాని బిఆర్ఎస్ నాయకులు మంత్రులు రేవంత్‌రెడ్డి మాట లను వక్రీకరిస్తున్నారు. ఆయన ఒకటంటే వాళ్లు ఇంకేదో అన్నా డంటు గోరంతను కొండంత చేస్తున్నారు.

-దివ్య, హైదరాబాద్

### రాకపోకలు బంద్

వర్షాలు పడితేచాలు వంశధార నదీతీరప్రాంత వాసులకు ము ఖ్యంగా భామిని మండలం వాసులకు ముంపు భయం తప్ప డం లేదు. ఆరుగాలం కష్టపడి పండించిన పంటలను సైతం నష్టపోవాల్సి వస్తోంది. వరద తీవ్రత తగ్గుముఖం పట్టేవరకూ బిక్కుబిక్కుమంటూ కాలం వెళ్లదీయాల్సి వస్తోంది. గత నాలు గేళ్లలో కరకట్టల నిర్మాణంపై రాష్ట్రప్రభుత్వం దృష్టి సారించకపో వడం వలన ముంపు ప్రాంతాల ప్రజలకు అవస్థలు తప్పడం లేదు. గతంలో చేసిన కరకట్టల పనులు నదీతీరంలో వరద ఉధృతికి కొట్టుకుపోయాయి. దీంతో వంశధారకు వరదలు వస్తే కీసర, కోసలి జంటగ్రామాలు, బిల్లుమడ, సింగిడి, లివిరి, ఘన సర, తదితర గ్రామాలు యేటా ముంపునకు గురవుతున్నాయి. ఆయా ప్రాంతాలకు పూర్తిగా రాకపోకలు నిలిచిపోతున్నాయి.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### వయోపరిమితికి ప్రాధాన్యం ఇవ్వాలి

తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జూని యర్ కళాశాలలో, గురుకులాలలో, కాంట్రాక్టు లెక్చరర్స్, గెస్ట్ ఫ్యాకల్టీ, పార్ట్‌టైం టీచింగ్ స్టాఫ్‌ల నియామకాలలో ఎస్సీ,ఎస్టీ బిసి వికలాంగులకు తగిన విద్యార్హతతోపాటుగా పరిశోధనాఅంశాలలోప్రాధాన్యంకల్పించాలి.ప్రభుత్వ నిబం ధనల ప్రకారం వయోపరిమితి దాటిపోతున్న సీనియర్స్‌కు అవకాశాలు ఇవ్వాలని అదేవిధంగా ప్రభుత్వఉద్యోగాల భర్తీ కోసంబ్యాక్‌లాగ్‌ఉద్యోగాలను కూడాభర్తీచేయాలి.ఎంప్లా యి మెంట్ సీనియారిటీ ప్రకారం ఉపాధి అవకాశాలు ఇవ్వాలి.

-ఈదునూరి వెంకటేశ్వర్లు,వరంగల్ జిల్లా

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# ఈ కంచి గరుడ సేవ ఇంకెన్నాళ్లు?

*అసలు ఈ శిక్షణల కంటే క్రమశిక్షణ పాటించని నేతలకు శిక్ష తప్పదనే సంకేతాలు స్పష్టంగా ఇవ్వాలి. క్రమశిక్షణారాహిత్యం అనేది ఈ పార్టీ, ఆపార్టీ అనికాదు అన్ని పార్టీల్లోనూ అంతర్భాగం అయిపోయింది. అయితే కొన్ని పార్టీల్లో కొద్దిగా తక్కువ శాతం ఉండొచ్చు. మరికొన్ని పార్టీల్లో ఎక్కువ ఉండొచ్చు. ఏదిఏమైనా కార్యకర్తల విషయంలో అన్ని పార్టీలు ఆలోచించాల్సిన సమయమిది. దశాబ్దాల తరబడి అటూ ఇటూ చూడకుండా పక్కదారి తొక్కకుండా పార్టీద్వారా ప్రజలకు సేవలు అందిస్తున్న నిజమైన కార్యకర్తలకు గుర్తింపు ఇవ్వాలి. కార్యకర్తలే పార్టీకి పునాదులనే విషయాన్ని విస్మరించరాదు. కార్యకర్తలు లేని పార్టీ పునాదులు లేని భవనంలాగా కూలి కనుమరగయ్యేలా పార్టీకూడా ఉనికిని కోల్పోక తప్పదు.*

**దామెర్ల సాయిబాబ**

'కూడు, గుడ్డ అడక్కపోతే బిడ్డను సాకినట్లు సాకుతా' అన్నట్లుగా ఉంది కార్యకర్తల పట్ల రాజకీయ పార్టీల వైఖరి. శిక్షణాతరగతులు అంటారు, ధర్నాలంటారు, రాస్తా రోకోలంటారు, సభలు, సమావేశాలకు ప్రజలను తరలించుకు రావాలంటారు. స్థానికంగా పార్టీ కార్యక్రమాలు చేపట్టి విధానా లను ప్రజల్లోకి తీసుకుపోయి పార్టీ ప్రతిష్టకు కృషి చేయాలం టారు. ఇలా ఒకటేమిటి యేడాది పొడవునా ఏదో ఒక కార్యక్రమం ఏ ర్పాటు చేస్తూనే ఉంటారు. పోని ఒక్కయేడాదితో ముగిసి పోయేది కాదు. నిరంతరం కొనసాగుతూనే ఉంటుంది. ప్రధా నంగా నాయకులు సమావేశాలకు జనాన్ని తరలించుకురావడం కార్యకర్తలకు తలకుమించిన భారంగా పరిణమిస్తున్నది. సమావే శాలకు వచ్చే వారికి భోజనం, రవాణాతోపాటు కొంత మొత్తం కూడా చెల్లించాల్సిన పరిస్థితులు కొన్ని ప్రాంతాల్లో నెలకొన్నాయి. ముఖ్యనాయకులు వచ్చినప్పుడు జనాన్ని తరలించేందుకు వాహనాల సేకరణ, అందులో జనాన్ని ఎక్కించడం, వారిని తీసుకువెళ్లి, మళ్లీ తిరిగి గ్రామానికి తీసుకువచ్చి వదిలిపెట్టేంత వరకు బాధ్యత వహించాల్సి వస్తుంది. ఇందులో కొంత ఆర్థిక భారం స్థానిక నేతలు భరించినా జనసేకరణ మాత్రం రానురాను సమస్యగానే మారిపోతున్నది. ఏ పార్టీ సమావేశాలకు అయినా ముఖ్యమంత్రులు, చివరకు ప్రధానమంత్రి ప్రసంగించే సమావే శాలకు కూడా ప్రజలు తమంతటతాము వచ్చేరోజులు పోయాయి. ఈ కార్యక్రమాలు విజయవంతం చేయడం ఎంత వ్యయప్రయా సలతో కూడిందో ఒక్కసారి మనసుపెట్టి ఆలోచిస్తే నాయకులకే బోధపడుతుంది. ఇలాంటి కార్యక్రమాలు రానురాను పెరిగిపోతుం డడం కార్యకర్తల్లో ఈ కంచి గరుడ సేవ ఇంకెన్నాళ్లనే నైరాశ్యం పెరిగిపోతున్నది. దీనికితోడు వారి కుటుంబ సభ్యులు కూడా తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఇవన్నీ తట్టుకుని అంతోఇంతో ఆర్థికంగా ఖర్చుపెట్టుకొని పార్టీకి సేవలు అందించినా ఏనాటికి తమకు గుర్తింపు ఇస్తారో? అసలు గుర్తింపుపొందే యోగం తమకు ఉందా? అనే వారి సంఖ్య పెరిగిపోతున్నది. యేళ్లకొద్దీ, దశాబ్దాల కొద్దీ చేస్తూనే ఉండాలి. అలా చేసిన వారు చేస్తున్నవారు ఎందరో ఉన్నారు. పైకి ఏమనలేకపోయినా ఏన్నాళ్లీ కష్టమనుకునేవారి సంఖ్య రోజురోజుకు ఎక్కువైపోతున్నది. అయినా ఏనాటికైనా తమ సేవలను గుర్తించలేకపోతారా? ఏదోపదవి రాకుండాపోతుం దా? అనే ఆశతో ఈరాజకీయ యజ్ఞంలో పోరాటం చేస్తూనే ఉన్నారు. ఎందరో కార్యకర్తలు పార్టీకోసం ఇల్లు, ఒళ్లు గుల్లయినా లెక్కచేయకుండా కొనసాగుతూనే ఉన్నారు. అయితే ఇలా గతంలో కార్యకర్తలుగా రాజకీయజీవనం ప్రారంభించిన వారెందరో సర్పంచ్ లుగా, మండలాధ్యక్షులుగా, శాసనసభ్యులుగా, ముఖ్యమంత్రులు గా కేంద్రమంత్రులుగా ఎదిగిన పెద్దలు ఎందరో మన తెలుగు రాష్ట్రాల్లో కూడా ఉన్నారు. ఇందుకు ఎందరినో ఉదహరించవచ్చు. దీనికితోడు కొత్తపార్టీలు ఉద్భవించినప్పుడు పార్టీల నాయకుల మధ్య వైరుధ్యాలు పెరిగి పోటీ తీవ్రమైనప్పుడు కార్యకర్తలుగా సేవలు అందించి ప్రజాభిమానం పొందినవారు స్వతంత్ర అభ్యర్థులుగా పోటీ చేసి అధికార, ప్రతిపక్షపార్టీల అభ్యర్థులను మట్టికరిపించిన సందర్భాలు ఎన్నో ఉన్నాయి. కాంగ్రెస్‌పార్టీ విడిపోయి ఇందిరాకాంగ్రెస్ ఏర్పడినప్పుడు నాయకులు కరవై, కార్యకర్తలే ,అందులోనూ మూడు, నాలుగు కిందిస్థాయిలో ఉన్న వారు సైతంనాయకత్వం వహించి ప్రజాభిమానం పొంది పెద్దపెద్ద పదవులకు ఎదిగారు.ఆ తర్వాత తెలుగుదేశం పార్టీ ఆవిర్భావంలో నూ ఎంతోమంది కార్యకర్తలు నాయకులుగా ఉద్భవించారు. ఇక తెలంగాణరాష్ట్రం ఏర్పడిన తర్వాత కూడా ఆ ఉద్యమంలోపాల్గొన్న వారితోపాటు సాధారణ కార్యకర్తలు కూడా నాయకులయ్యారు. కానీ రానురాను పరిస్థితులు మారిపోతున్నాయి.ప్రజాసేవ, ప్రజా భిమానం వంటి కొలమానాలతో పదవులకు ఎంపిక చేసే కాలం చెల్లిపోయింది. రాజకీయమే ఒకవ్యాపార రంగంగా రూపు దాల్చిం చింది. పెట్టుబడి పెట్టడం, ఎన్నికల్లో గెలవడం, తమ పెట్టుబడిని రాబట్టుకోవడం, మళ్లీ పెట్టుబడి...ఒక విషవలయంగా ఏర్పడింది. ఆర్థిక, అంగబలం ఉన్నవారు మాత్రమే ఈ వలయంలో నెగ్గుకు రాగలుగుతున్నారు. సామాన్య కార్యకర్తలు ఆవైపు కన్నెత్తి చూసే ధైర్యం కూడా చేయలేకపోతున్నారు. దీనికితోడు తమ కుటుంబ

**ఒక్క మాట**

సభ్యులనో,బంధువులనో రంగంలోకి దించడం కొందరి నాయకుల కు పరిపాటిగా మారిపోయింది. ఇదేమీ కొత్తవిషయం కాదు. పేర్లు రాసి ఇబ్బందిపెట్టడం ఎందుకు కానీ వారసత్వరాజకీయాలు అంత కంతకు పెరిగిపోతున్నాయి.ఈ దురదృష్టపు పరిస్థితుల్లో శిక్షణలు, ఉపన్యాసాలంటూ కార్యక్రమాలు ఏర్పాటు చేయడం ఎంతవరకు సమంజసం? సొంత పనులు మానుకొని, ఖర్చులు పెట్టుకొని ఈ శిక్షణాశిబిరాలకు సామాన్యకార్యకర్తలు రావాలంటే వారి ఆర్థిక పరిస్థితి ఏమిటి?ఎన్నాళ్లు ఈ వ్యయప్రయాసాలు భరించగలుగు తారనేది జవాబులేని ప్రశ్నలే. నిజంగా సొంత డబ్బులు వెచ్చించి ఎంత మంది కార్యకర్తలు ఈ శిక్షణాశిబిరాలకు హాజరవుతున్నారనే విష యం పరిశీలిస్తే కొన్నివాస్తవాలు తెలుస్తాయి.పోని ఇంతటి శిక్షణలు ఇచ్చి కార్యకర్తలుగా, నాయకులుగా తయారు చేస్తే వారు ఏమైనా అంటబెట్టుకొని ఉంటారా అనేవిషయం చెప్పక్కర్లేదు. అసలు నిజంగా శిక్షణఇవ్వాల్సి వస్తే ముందుగా పదవులు వెలగబెట్టి పార్టీ ప్రతి ష్టను, పరువును బజారులో పెడుతున్న పడకకుర్చీ నాయకులకు ఇవ్వాలి.పార్టీలోనే ఉంటూ గోతులు తవ్వే నాయకు లకు ఇవ్వాలి. అవకాశం రాకపోతే కప్పదాట్లకు సిద్ధపడే నేతలకు ఇవ్వాలి. ఎన్ని శిక్షణలు ఇచ్చినా, మరెన్ని కార్యక్రమాలు చేపట్టినా ఈ కప్పదాట్లను ప్రోత్సహించినంతకాలం ఇవన్నీ నిరుపయోగమే. ఈ పార్టీ, ఆపార్టీ అనికాదు. అధికారం కోసం ఆరాటపడే ప్రతి పార్టీది ఇదే పరిస్థితి. గత సాధారణ ఎన్నికల్లో ఆయా పార్టీల టిక్కెట్లపై గెలిచిన వారు ఎంతమంది పార్టీలు ఫిరాయించారో వేరే చెప్పక్క ర్లేదు. అన్నింటికంటే ఆశ్చర్యకరంగా క్రమశిక్షణ, తమపార్టీ సిద్ధాం తాలు,నిబద్ధత గురించి వేదికలెక్కి ఉపన్యాసాలిచ్చిన పెద్దలే చొక్కా మార్చినంత తేలికగా పార్టీలు మార్చేస్తున్నారు.అంతవరకు ఆ పార్టీల్లోనే ఉండి అధినేతను, పార్టీ సిద్ధాంతాలను నెత్తినపెట్టుకొ ని మోసిన పెద్దలే తెల్లవారేసరికి పార్టీలు మార్చేస్తున్నారు.మొత్తం మీద దేశవ్యాప్తంగా కూడా రాజకీయాల్లో యువత భాగస్వామ్యం తగ్గిపోతున్నది. భారత రాజ్యాంగంలోని 112వ సవరణ బిల్లు 2009లో లోక్‌సభలో ఆమోదంపొందిన తర్వాత స్థానిక సంస్థల్లో మహిళలకు యాభై శాతం రిజర్వేషన్ కల్పించే అవకాశాలు దక్కా యి. దాని ఫలితంగా క్రమేపీ రాజకీయాల్లో మహిళల సంఖ్య పెరుగుతూనే వస్తుంది. కానీ యువత విషయంలో చట్టసభలకు పోటీ చేసే అవకాశాలు దక్కడం లేదని భారత ఎన్నికల సంఘం గణాంకాలు చెబుతున్నాయి. డేటా ఇంటెలిజెన్స్ యూనిట్ 2019 నివేదిక ప్రకారం తెలంగాణలో 45శాతం, జార్ఖండ్‌లో 39 శాతం, హర్యానాలో 36శాతం, యువ అభ్యర్థులు రంగంలోకి దిగారు. నలభైయేళ్లలోపు వారిలో ఎక్కువశాతం స్వతంత్ర అభ్యర్థులే ఉన్నా రు. కానీ ప్రధాన రాజకీయపార్టీల నుంచి పోటీ చేసిన వారిలో యువతరం సంఖ్య అతి తక్కువగా ఉంది. వివిధ రాష్ట్రాల్లో జరిగిన ఎన్నికల్లో ప్రధాన పార్టీలు యువతరానికి కల్పించిన అవకాశాలు పరిశీలిస్తే ఆంధ్రప్రదేశ్‌లో 19 శాతం, ఒడిశాలో 16 శాతం, మహారాష్ట్రలో 15శాతం, బీహార్‌లో 14శాతం, జార్ఖండ్‌లో 13 శాతం, హర్యానాలో 11 శాతం మాత్రమే యువకులున్నారు. ఎన్నికల్లో యువతకు తగిన న్యాయం చేయడం లేదని స్పష్టమ వుతుంది. ఈ పరిస్థితుల దృష్ట్యా చాలా పార్టీల్లో కార్యకర్తలు వైరాగ్యంతో కొందరు, ఆగ్రహంతో మరికొందరు, ఆవేదనతో ఇంకొందరు డీలాపడిపోతున్నారు. అధికార పార్టీకి చెందిన కార్య కర్తలు ఇందుకు భిన్నంగా లేరు. అటు ఆంధ్రప్రదేశ్‌లో కానీ, ఇటు తెలంగాణలో కానీ పాలకులు ఎన్నో పథకాలు, మరెన్నో సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నా కార్యకర్తల ద్వారా అవిఅంతగా ప్రచా రానికి నోచుకోవడం లేదు. ఆశించిన మేరకు ప్రజల్లోకి వెళ్లడం లేదు. ఎన్నికలప్పుడే గుర్తుకువస్తాం, ఇప్పుడు తమతో పనేమిటని కార్యకర్తలు ఆవేదన చెందుతున్నారు. అసలు ఈ శిక్షణల కంటే క్రమశిక్షణ పాటించని నేతలకు శిక్ష తప్పదనే సంకేతాలు స్పష్టంగా ఇవ్వాలి. క్రమశిక్షణారాహిత్యం అనేది ఈ పార్టీ, ఆపార్టీ అనికాదు అన్ని పార్టీల్లోనూ అంతర్భాగం అయిపోయింది. అయితే కొన్ని పార్టీల్లో కొద్దిగా తక్కువ శాతం ఉండొచ్చు. మరికొన్ని పార్టీల్లో ఎక్కువ ఉండొచ్చు. ఏదిఏమైనా కార్యకర్తల విషయంలో అన్ని పార్టీలు ఆలోచించాల్సిన సమయమిది. దశాబ్దాల తరబడి అటూ ఇటూ చూడకుండా పక్కదారి తొక్కకుండా పార్టీద్వారా ప్రజలకు సేవలు అందిస్తున్న నిజమైన కార్యకర్తలకు గుర్తింపు ఇవ్వాలి. కార్యకర్తలే పార్టీకి పునాదులనే విషయాన్ని విస్మరించరాదు. కార్యకర్తలు లేని పార్టీ పునాదులు లేని భవనంలాగా కూలి కనుమరగయ్యేలా పార్టీకూడా ఉనికిని కోల్పోక తప్పదు. ●

# మానవత్వానికి మాయని మచ్చ మణిపూర్ ఘటన!

**డాక్టర్ కోలాహలం రామ్‌కిశోర్**

మణిపూర్‌లో పరిపాలన చేతకాక, శాంతి భద్రతలు నశి స్తుంటే గత రెండు నెలలుగా బిజెపి కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు మౌనం వహించి నీచ రాజకీయం చేస్తున్నాయి. ఇటీవల వెలుగులోకి వచ్చిన వీడియోలు, అసాంఘిక శక్తుల దురాగాతాలను స్పష్టంగా చూపుతున్నాయి. ప్రజల ధన,మాన, ప్రాణాలను రక్షించాల్సిన పోలీసులు, పారామిలటరీ దళాలు చేష్టలుడిగి చోద్యం చూస్తున్నాయి. మణిపూర్‌లో స్త్రీల మానా లకు, పురుషుల ప్రాణాలకు రక్షణలేకుండా పోయింది. మణి పూర్‌లో మానవత్వం మంటకలిసింది. పశుప్రవర్తన పెచ్చు పెరిగింది.' మైనార్టీలకు మన దేశంలో రణక్ష లేదు ' అని ఈ వీడియోలు ప్రపంచానికి ఎలుగెత్తిచాటుతున్నాయి. ఒక్క బిజెపి పాలనలో తప్ప గతంలో ఎన్నడూ మనదేశ ప్రతిష్ట ఇంతగా దిగజారలేదు. మణిపూర్‌లో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు బిజెపి ఆధీనంలో ఉన్న డబుల్ ఇంజన్ సర్కారే పాలిస్తుంది. వారి పాలనలో ప్రభుత్వ అనుకూల మూకలు పశుప్రవర్తనతో ప్రజా స్వామ్య వ్యవస్థకే మాయని మచ్చ తెస్తున్నారు. మణిపూర్‌లో ముగ్గురు గిరిజన స్త్రీలను అల్లరిమూకలు గుంపులుగా చుట్టు ముట్టారు. కర్రలు, కత్తులు, ఆయుధాలు ధరించి, వారిని వివస్త్రలను చేసి, వీధులలో తోసుకుంటూ బహిరంగంగా ఊరేగిస్తూ పొలాలలోకి ఈడ్చుకుంటూపోతున్న దృశ్యాలు ఈ వీడియోలో కనపడుతున్నాయి. అక్కడ ఆ స్త్రీలపై సామూహిక మానభంగాలు చేశారు. వారిలో 21 సంవత్సరాల కాలేజీలో చదువుకుంటున్న అమ్మాయి కూడా ఉంది అని వార్తలు ఆలస్యం గా వెలుగులోకి వచ్చాయి. ఆమె సోదరుడికి 19 సంవత్సరాల వయసు ఉంటుంది. అతడిని కూడా కొట్టి హింసించి చంపేశా రు. రాక్షసులు కూడా ఇంత నీచానికి వడిగట్టరు. మణిపూర్ గత రెండు నెలలుగా తగలబడుతుంటే బాధ్యత లేని ప్రధాని ఎన్నికల ప్రచారాలకు విదేశీ పర్యటనలకు వెళ్లడం,దానికి దేశం, విదేశాల్లో బిజెపి అనుకూలవర్గాలు జేజేలు పలకడం అమానుష త్వానికి పరాకాష్ట. కనీసం ప్రధాని బాధితులను ఓదార్చలేదు. వారికి ధైర్యం చెప్పలేదు. శాంతి భద్రతలపై సమీక్షచేయలేదు. మణిపూర్‌ను వదిలి ఇతర ప్రాంతాలకు ప్రాణభయంతో వలసలు పోతున్నవారికి భరోసా కల్పించలేదు. పోలీసులకు మార్గదర్శ కత్వం చూపలేదు. మణిపూర్‌లో గత రెండు నెలలుగా హింసా సంఘటనలు చెలరేగుతూనే ఉన్నాయి. గృహదహనాలు కొనసా గుతున్నాయి. స్త్రీలు, పిల్లలు, వృద్ధులు అహాకారాలు చేస్తున్నా రు. స్త్రీలపై హత్యాచారాలు కొనసాగుతున్నాయి. పోలీసుల కాల్పుల్లో 86 మంది పైచిలుకు మరణాలు సంభవించాయి. మరో గుజరాత్ మారణకాండను మరిపించేలా మైనార్టీ గిరిజనులపై సామూహిక హింసాకాండ జరుగుతూనే ఉంది. తమను రక్షించమని, తమ ప్రాణాలను కాపాడమని భగవంతుణ్ణి వేడుకుంటున్న వందలాది క్రైస్తవులపై పోలీసులు లాఠీఛార్జీ చేశారు. వారి వందలాది ప్రార్థనా మందిరాలైన చర్చిలను ధ్వం సం చేశారు. హిందూ మతంమత్తులో హింస హద్దులుదాటింది. ఇప్పుడు వెలుగులోకి వచ్చిన వీడియోల ఆధారంగా కేంద్ర ప్రభుత్వంపై సుప్రీకోర్టు ఘాటైన హెచ్చరికలు చేసింది. ఇకనైనా మోడీ ప్రభుత్వం కనీసం స్పందిస్తుందా? ఈ దురాగాతాలకు బాధ్యత వహిస్తుందా? లేదా ఎప్పటి మాదిరిగానే 'దున్నపోతు మీద వర్షం పడినట్లు' స్థబ్దంగా, మౌనంగా ఉండి పోతుందా? వేచిచూడాలి. ఈ విషయంలో సుప్రీంకోర్టు సుమోటోగా కేసును తీసుకొని, మణిపూర్ సంఘటనలపై తన ప్రత్యక్ష పర్యవేక్షణలో సత్వరవిచారణ జరిపించి దోషులను కాలయాపన లేకుండా కఠినాతికఠినంగా శిక్షించాలి. మణిపూర్‌లో జరిగిన, జరుగుతున్న అరాచకత్వంపై మానవతా వాదులు, ప్రజాస్వామిక వాదులు మనుషులుగా స్పందించాలి. అసమర్థ బిజెపి పాలనను ఐక్యంగా ఎండగట్టాలి. దేశ విదేశీ (ప్రింట్, ఎలక్ట్రానిక్) మీడియా కళ్లు తెరవాలి. సోషల్‌మీడియా ప్రజాపక్షం వహించి మణిపూర్ దురాగతాన్ని ఖండించాలి. ఇలాంటి సంఘటనలు దేశంలో మరో చోట జరగకుండా చర్యలు తీసుకోవాలి. ●

# ప్లాస్టిక్‌పై నిషేధం అమలు ఎక్కడ?

**డా. బుర్ర మధుసూదన్‌రెడ్డి**

ప్రపంచవ్యాప్తంగా యేడాదికి 400 మిలియన్ టన్నుల ప్లాస్టిక్ తయారుకావడం, అందులో సగానికిపైగా ప్లాస్టిక్ ఒకేసారివాడి పారవేస్తూ (సింగిల్ యూజ్),10శాతం తిరిగి వాడుకోవడం ( రీసైకిల్), 20మిలియన్ టన్నుల ప్లాస్టిక్ చివరికి నదులు,సరస్సులు, సముద్రజలాలతో కలవడం మనకు తెలియ కుండానే జరిగిపోతున్నది. మునిసిపల్ ఘనవ్యర్థాలు, ప్లాస్టిక్ ఫిలిమ్స్, మురుగునీరు, రసాయన ఎరువుల రూపంలో నేల మన్నుకాలుష్యం అవుతున్నది. తీవ్రమైన ప్లాస్టిక్ కాలుష్య ప్రమా దాన్ని గుర్తించిన అంతర్జాతీయ సమాజం ఈ యేడాది ప్రపంచ పర్యావరణ దిన 2023నినాదంగా ప్లాస్టిక్ కాలుష్యాన్ని తరిమే ద్దాం అనే అంశాన్ని తీసుకొని ప్రచారం చేయడం సముచితంగా ఉన్నది. ఔషధాలు, సౌందర్య సాధనాలు లాంటి పలుపరిశ్రమలు విరివిగా మైక్రోప్లాస్టిక్స్‌ను విచక్షణారహితంగా వాడుతున్నాయి. నేడు మానవాళి వాడుతున్న తాగునీటితోపాటు పీల్చే గాలి, నడిచే నేలలో కూడా అధిక పరిమాణంలో మైక్రోప్లాస్టిక్స్ అవశేషాలు కని పిస్తున్నాయి. ప్రజారోగ్య పరిరక్షణ, సకల ప్రాణికోటి రక్షణ, దేశ వాసుల సంక్షేమం, దేశ సుస్థిరాభివృద్ధి,మానవాళి సుఖజీవనానికి బాటలు వేసే మార్గంగా ప్లాస్టిక్ నిషేధమనే ముఖ్య నిర్ణయాన్ని కేంద్ర ప్రభుత్వం ప్రకటించడం సంతోషదాయకం. అతి ప్రమా దకర 'సింగిల్ యూజ్ ప్లాస్టిక్ (ఒకేసారి వాడి పడేసే ప్లాస్టిక్) వాడకాన్ని నిషేధిస్తూ భారత కేంద్ర ప్రభుత్వం ఆలస్యంగానైనా నిర్ణయం తీసుకుంది. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధం విధించిన 100 దేశాల జాబితాలో ఇండియా 94వ స్థానంతో చేరినట్లు అయింది.గతంలో కూడా ప్రభుత్వం ప్లాస్టిక్ నియంత్రణకు ప్రయ త్నించడం జరిగినా ఆశించిన ఫలితాలు అమలులో కనిపించలేదు. భూమండలానికి జీవకోటి మనుగడకు ప్రశ్నార్థకంగా మారిన ప్లాస్టిక్ భూతాన్ని తరుముతూ దేశంలోని 140 కోట్ల భారతీయ ప్రజల ఆయురారోగ్యాలను కాపాడడంలో ఈ నిర్ణయం ప్రముఖ పాత్రను వహిస్తుందనడంలో అతిశయోక్తి లేదు. దేశవ్యాప్తంగా మహానగరాలు, పట్టణాలు, వీధులు, నాలాలు, పల్లెలు, నదులు, మహాసముద్రాలు నేడు గరళప్లాస్టిక్ కాలుష్యంతో అకాలమరణాలు, కేన్సర్, హృదయనాళ జబ్బులు, జీర్ణకోశ వ్యాధులు, కాళ్లనొప్పు లు, దీర్ఘకాలిక వాపులు, న్యూరో సంబంధ వ్యాధులు, స్ట్రోక్స్ లాంటి తీవ్ర అనారోగ్యాలు కలుగుతున్నాయి.ప్లాస్టిక్ స్ట్రాలు, థర్మ కోల్, డిస్పోజబుల్ ప్లాస్టిక్, కప్స్,గ్లాసెస్, ఇయర్‌బడ్స్, ఐస్‌క్రీమ్ కప్స్, స్వీట్ బాక్సులు, కత్తులు, పివిసి బ్యానర్లు, ప్లేట్లు, స్ట్రాలు, ట్రేలు, స్పూన్లు, బెలూన్లకు వాడే ప్లాస్టిక్ స్టిక్స్, ప్లాస్టిక్ జెండాలు, ప్లాస్టిక్ అలంకార సామాగ్రి, సిగరెట్ పెట్టెలు లాంటి 19 రకాల సింగిల్ యూజ్‌ప్లాస్టిక్ వస్తువుల వినియోగ ఉత్పత్తులను నిషేధిం చడం ముదావహం. నేడు సింగిల్ యూజ్‌ప్లాస్టిక్ ఉత్పత్తులను



తయారుచేసినా, నిల్వ ఉంచినా, పంపిణీ చేసినా, విక్రయించినా, చట్టవ్యతిరేకం. దండనీయమని తెలుసుకోవాలి. ప్లాస్టిక్‌వ్యర్థాల నియంత్రణలో అత్యంత జాగ్రత్తలు తీసుకుంటూ ఒకేసారి వాడు కునే ప్లాస్టిక్స్‌ను నిషేధిస్తూ,ఘనప్లాస్టిక్ దిగుమతులను రద్దుచేస్తూ ప్రజారోగ్యానికి పట్టం కట్టడానికి కంకణబద్ధులం అవుదాం. ఇండి యాలో యేడాదికి దాదాపు 14 మిలియన్ టన్నుల ప్లాస్టిక్ విని యోగం కావడం, అనంతరం కాలుష్యభూతంగా మారడం చూస్తు న్నాం. వాడిపడేసిన జీవ విచ్ఛిన్నం చెందని ప్లాస్టిక్ వ్యర్థాలను సురక్షితంగా పారవేయగల యంత్రాంగం లేకపోవడంతో ప్లాస్టిక్ విషవ్యర్థాలతో మానవాళి సహజీవనం చేయాల్సిన అగత్యంఏర్ప డింది. 1950 నుంచి నేటివరకు భారతదేశవ్యాప్తంగా 8.3 బిలి యన్‌టన్నుల ప్లాస్టిక్ ఉత్పత్తి కావడం, దీనిలో కనీసం 60 శాతం నేల, నీటిలో నిక్షిప్తం కావడంతో మానవ మనుగడకే ముప్పు ఏర్పడింది. ఐరాస అంచనాల ప్రకారం కనీసం 100 మిలియన్ టన్నుల ప్లాస్టిక్ వ్యర్థాలు సముద్ర జలాలను చేరి జలచరాలకు ప్రాణాంతకంగా మారడం చూస్తున్నాం. పలు జలచరాలు, ఇతర జంతువుల శరీరాల్లోకి మైక్రోప్లాస్టిక్ చేరి అనారోగ్య కారణంగా మారడం వాస్తవమని శాస్త్రజ్ఞులు హెచ్చరిస్తున్నారు. ఈ ప్లాస్టిక్ వ్యర్థాలు జీవ విచ్ఛిన్నం కావడానికి కనీసం వంద ఏళ్లు అయినా పడుతుందని గమనించాలి. క్రమంగా దశలవారీగా డిస్పోజబుల్ ప్లాస్టిక్ వినియోగాన్ని కట్టడి చేసే ప్రయత్నాలు జోరందుకోవడం హర్షదాయకం. నేటిసమాజం విరివిగా వాడుతున్న ప్లాస్టిక్ బ్యాగు లు, బాటిల్స్ నిషేధం కూడా తీసుకురావాలి. ప్లాస్టిక్ నిషేధ నిర్ణయంతో నిరుద్యోగం, ద్రవ్యోల్బణం పెరుగుతాయని ప్లాస్టిక్ ఉత్పత్తిదారులు కుటిల విజ్ఞపనలు చేయడం హాస్యాస్పదం స్వార్థ పూరితం, ఆక్షేపణీయంగా తోస్తున్నది. అగ్నికి ఆజ్యం పోసినట్లు 2060 నాటికి 1.2 బిలియన్ టన్నుల ప్లాస్టిక్ వస్తువుల ఉత్పత్తికి శిలాజ ఇంధనాలు వాడడంతో కార్బన్ ఉద్గార సంక్షోభానికి ఊతం ఇవ్వడమే కాకుండా సాలీనా 1 బిలియన్ టన్నుల ప్లాస్టిక్ వ్యర్థాల కు జననానికి కారణం అవుతుందని నిపుణులు వాపోతున్నారు. ఐరాస పర్యావరణ కార్యక్రమం అంచనా ప్రకారం నిమిషానికి ఒక మిలియన్ ప్లాస్టిక్ బాటిల్స్ అమ్ముడుపోవడంతో పాటు సాలీనా ఐదు ట్రిలియన్ల ప్లాస్టిక్ సంచులు ప్రపంచవ్యాప్తంగా వినియో గించబడుతున్నాయి. మొత్తం ప్లాస్టిక్ ఉత్పత్తుల్లో 50 శాతం ఒకేసారి వాడి నిర్లక్ష్యంగా పడేయడం జరుగుతోందని ప్లాస్టిక్ సమస్య ప్రపంచ సమస్యగా అవతరించడం చూస్తున్నాం. ప్లాస్టిక్ కట్టడికి ప్రపంచ దేశాలు సత్వరమే నడుం బిగించాల్సిందే. జనవరి 2022లో ఫ్రాన్స్ ప్రభుత్వం పండ్లు, కూరగాయలు, సరుకుల ప్యాకింగ్‌ల్లో ప్లాస్టిక్‌వాడకాన్ని నిషేధించడం శుభపరి ణామం. నేడు భారత ప్రభుత్వం తీసుకున్న సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధాన్ని క్షేత్రస్థాయిలో కఠిన పర్యవేక్షణతో ఖచ్చితంగా అమలు చేయాల్సి ఉంది. నిషేధాజ్ఞలు ఉల్లంఘిస్తే పర్యావరణ పరిరక్షణ చట్టం 1986 సెక్షన్ 15 ప్రకారం ఒక లక్ష వరకు ఫైన్, ఐదేళ్ల వరకు జైలు శిక్ష లేదా రెండు ఏకకాలంలో విధించవచ్చనే విషయాలను బహుళ ప్రచారం చేయాలి. ●

# పోలీసులే మమ్మల్ని అల్లరిమూకకు అప్పగించారు : మణిపూర్ బాధితురాలు

**ఇంఫాల్, జులై 21:** దేశవ్యాప్తంగా తీవ్ర సంచలనంగా మారిన మణిపూర్ మహిళల నగ్న ఊరేగింపుపై కొత్త విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. తాజాగా ఈ ఘటనలో బాధితురాలైన 21 ఏళ్ల మహిళ నేషనల్ మీడియా సంస్థకు సంచలన విషయాలు వెల్లడించారు. ఆ రోజున జరిగిన అమానవీయ ఘటన గురించి చెప్పారు. కాపాడాలని పోలీసులను ఆశ్రయిస్తే వాళ్లే తమను ఆ ఆందోళన చేస్తున్న గుంపు వద్ద వదిలేశారని పేర్కొన్నారు. అయితే ఈ వీడియో తీసిన సంఘటన తనకు గానీ, తన కుటుంబానికి గానీ తెలియదని తెలిపారు. ఆ అల్లరి మూకలో ఉన్న యువకులు తమపై అనాగరికంగా వ్యవహరించారని పట్టపగలే తనపై అత్యంత దారుణంగా సామూహిక అత్యాచారానికి పాల్పడ్డారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. మే 3వ తేదీన కుకీ తెగకు చెందిన వారు భారీగా ర్యాలీ తీయడంతో మణిపూర్‌లో హింసాత్మక ఘటనలు ప్రారంభం అయ్యాయి. ఆ మరుసటి రోజు ఈ ఘటన జరిగినట్లు ఆమె పేర్కొన్నారు. మెయిటీ వర్గానికి చెందిన 800 మంది నుంచి వెయ్యి మంది గుంపు తమ గ్రామంపై దాడి చేస్తున్నారన్న సమాచారంతో తాను, తన తండ్రి, సోదరుడితో కలిసి పారిపోయి అటవీ ప్రాంతంలో తలదాచుకున్నట్లు వివరించారు. తమతో మరో ఇద్దరు మహిళలు కూడా వచ్చినట్లు తెలిపారు. అయితే పోలీసులు తమను అక్కడి నుంచి స్టేషన్‌కు తీసుకెళ్లే సమయంలో మెయితీ వర్గానికి చెందిన గుంపు అడ్డుకుందని దాంతో పోలీసులు తమను వారికి అప్పగించారని వెల్లడించారు. వారు తమపై దాడి చేస్తుండగా అడ్డుకున్నందుకు తన తండ్రి, సోదరుడిని అక్కడికక్కడే కొట్టి చంపారని చెప్పారు. ఇద్దరు పురుషులు చనిపోవడంతో మిగిలిన ముగ్గురు మహిళల్లో ఒక మహిళ తప్పించుకుందని అనంతరం తనతో పాటు మరో మహిళపై ఆ గుంపు అమానుషంగా ప్రవర్తించినట్లు వివరించారు. ఆ ఇద్దరు మహిళల్లో వయసులో చిన్న అయిన తనను పట్టపగలే బహిరంగంగా గ్యాంగ్‌రేప్ చేశారని తెలిపారు. పోలీసులే తమను ఆ అల్లరి మూకకు అప్పగించారని తీవ్ర భావోద్వేగానికి గురయ్యారు. తమను బట్టలు విప్పాలని తీవ్ర బలవంతం చేశారని అనంతరం నగ్నంగా చేసి ఊరేగింపు చేశారని పేర్కొన్నారు. తమ ప్రైవేట్ భాగాలపై చేతులు వేసి ఇష్టం వచ్చినట్లు చేశారని జరిగిన ఘోరాన్ని తలచుకుని కన్నీరు పెట్టుకున్నారు. ఆ తర్వాత తనపై అత్యంత అమానవీయంగా సామూహిక అత్యాచారానికి పాల్పడినట్లు చెప్పారు. అనంతరం ఆ అల్లరి మూక తమను అక్కడే వదిలేసి వెళ్లారని దీంతో తాము అక్కడి నుంచి తప్పించుకున్నట్లు తెలిపారు. ఈ ఘటనపై మే 18వ తేదీన పోలీసులకు ఫిర్యాదు చేయగా వారు ఎఫ్ఐఆర్ నమోదు చేసుకున్నారని ఆ మహిళ పేర్కొన్నారు. అయినా నిందితులను పట్టుకోవడంగానీ అరెస్టులు చేయడంగానీ చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. తమపై గ్యాంగ్ రేప్ చేసిన వారిలో కొంతమందిని మాత్రమే తాను గుర్తుపట్టగలనని మిగతా వారు ఎవరో తనకు తెలియదని పేర్కొన్నారు. తనపై సామూహిక అత్యాచారానికి పాల్పడిన వారిలో తన సోదరుని స్నేహితుడు కూడా ఉన్నట్లు ఆమె తెలిపారు. ఈ అమానుష ఘటనకు సంబంధించిన వీడియో బయటకు వచ్చేంత వరకు తనకు గానీ, తన కుటుంబానికి గానీ వీడియో తీసినట్లు తెలియదని పేర్కొన్నారు. మణిపూర్‌లో చెలరేగుతున్న హింస కారణంగా ఇంటర్నెట్‌పై నిషేధం విధించారని అందుకే ఇంత ఆలస్యంగా వెలుగులోకి వచ్చిందని చెప్పారు. ఈ ఘటనపై బాధితురాలి భర్త కూడా స్పందించారు. తాను భారత సైన్యంలో పనిచేశానని కార్గిల్ యుద్ధ సమయంలో పోరాటం చేసినట్లు చెప్పారు. ఆ అల్లరిమూక జంతువులలాగే తన భార్య, మరో మహిళపై అమానవీయంగా ప్రవర్తించారని, ఆయుధాలతో చంపే ప్రయత్నం చేశారని పేర్కొన్నారు.

# శ్రీలంక తమిళుల కోసం 13వ అధికరణం అమలుచేయాలి

**న్యూఢిల్లీ,జులై 21:** శ్రీలంకతమిళులపట్ల ఆత్మగౌరవం, హుందాజీవనం కలిగించేందుకువీలుగా శ్రీలంక రాజ్యాంగంలోని 13వ అధికరణాన్నిఅమలుచేయాలని ప్రధాని నరేంద్రమోడీ ఆదేశ అధ్యక్షుడు రణిల్ విక్రమ్‌సింఘేను కోరారు. శ్రీలంక అధ్యక్షుడు సంక్షోభం తర్వాత మొట్టమొదటిసారిగా భారత్‌లోపర్యటించారు. ప్రధాని మోడీతో భేటీ అయిన రణిల్ అనేక మౌలికవనరుల ప్రాజెక్టులపై సుదీర్ఘచర్చలుజరిపారు. రెండుదేశాలమధ్య కనెక్టివిటీ మరింతపెరగాలంటే అభివృద్ధిపరంగా సంయుక్త కార్యాచరణ అవసరమని మోడీ సూచించారు. భారతీయ సంతతికి చెందిన తమిళుల ఆర్థిక వృద్ధికి అభివృద్ధికి సహాయ ప్యాకేజిని కూడా యమోడీ ఈ సందర్భంగా ప్రకటించారు. శ్రీలంకలో తమిళులు నివసించడం ప్రారంభించి 200 ఏళ్లు అవుతున్న సందర్భంగా అక్కడి తమిళులకు ప్రధానిమోడీప ప్యాకేజిని ప్రకటించారు. గత ఏడాది తీవ్రసంక్షోభంలో ఉన్న సమయంలో భారత్ అందిం చిన సాయం మరువ లేనిదని సవాళ్ల మ య కాలం లో భా రత్ చే యూ త నిచ్చిందని రణిల్ విక్రమ్ సింఘే పేర్కొన్నారు.

అధ్య క్షుడు విక్రమ్‌సింఘే తనకు సమగ్ర ప్రణాళిక అంద చేసారని, శ్రీలంక తమిళుల ఆకాంక్షలను అక్కడిప్రభుత్వం నెరవేర్చగలదని పూర్తి నమ్మకంతో ఉన్నట్లు మోడీ పేర్కొన్నారు.

# నేడు ప్రధాని మోడీ 77 వేలమందికి నియామక పత్రాలు

## దేశవ్యాప్తంగా 44 కేంద్రాల్లో వర్చువల్‌గా ప్రారంభం

**న్యూఢిల్లీ,జులై 21:** ప్రధాని నరేంద్రమోడీ కొత్తగా ప్రభుత్వ శాఖల్లోకి ఉద్యోగాలు పొందిన 70వేల మందికి నియామక పత్రాలను అందించనున్నారు. శనివారం విడియోకాన్ఫరెన్స్ ద్వారా ఈనియామకపత్రాల జారీ కార్యక్రమం ప్రారంభిస్తారు. దేశవ్యాప్తంగా ఈరోజ్ గార్‌మేళాల 44 కేంద్రాల్లోజరుగుతుంది కేంద్రప్రభుత్వ శాఖల్లో ఈ నియామకాలు జరుగుతాయి. కేంద్రపాలితప్రాంతాలు, కేంద్రప్రభుత్వ సర్వీసుల్లో ఈ కొత్త అభ్యర్థులు నియమితులవుతారని ప్రధాని కార్యాలయం ప్రకటన విడుదలచేసింది. ఆ తర్వాత అభ్య ర్థులనుద్దేశించి ప్రధాని ప్రసంగిస్తారు. రెవెన్యూ, ఆర్థికసేవలు, పోస్టల్‌శాఖ, పాఠశాల విద్య, ఉన్నతవిద్య, రక్షణరంగం, ఆరోగ్యం, కుటుంబసంక్షేమం, కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలు, జలవరులు, వ్యక్తిత్వ వికాసం శిక్షణ, హోంశాఖ వంటి వాటిల్లో వీరికి నియామకాలుజరిగాయి. ఉపాధికల్పనకు తమ ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యతనిస్తోందని, యువతకు భరోసా ఇచ్చేందుకు ఈ పత్రాలు నేరుగా అందిస్తున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో యువతకు అర్థవంతమైన, అనుకూలమౌఐన అవకాశాలు లభిస్తాయి. నియామకపత్రాలు అందుకున్న వారిని సుశిఇతులగా తయారుచేసేందుకు కర్మయోగి ప్రారంభం అనే ఆన్‌లైన్ మాడ్యూల్ ద్వారా శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. ఐజిఓటి కర్మయోగి పోర్టల్‌లో ఇపుడు 580కి పైగా ఈలెర్నింగ్‌కోర్సులు అందుబాటులో ఉన్నాయని, వాటిని ఎక్కడినుంచయినా, ఏ ఎలక్ట్రానిక్‌ఫరికరంనుంచి అయినా సరే అందుబాటులోకి తెచ్చుకునే సౌకర్యం ఉందని పిఎంఒ కార్యాలయం వెల్లడించింది.

# జడ్జిల ప్రొటోకాల్ అనేది విశేషాధికారం కాదు: సిజెఐ

**న్యూఢిల్లీ, జులై 21:** న్యాయమూర్తుల ప్రొటోకాల్ అంశంపై సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి డివై చంద్రచూడ్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. అదేం విశేషాధికారం కాదని, ఆ సౌకర్యాలతో ఇతరులకు ఇబ్బంది కలిగించడమూ సరికాదని, తద్వారా న్యాయవ్యవస్థపై ప్రజల్లో గౌరవమూ తగ్గిపోతుందన్న అభిప్రాయమూ ఆయన వ్యక్తంచేశారు. ఈ మేరకు పలు రాష్ట్రాల హైకోర్టు ప్రధాన న్యాయమూర్తులకు తన అభిప్రాయంతో కూడిన లేఖలు రాశాయన. తీర్పులతోనే కాదు, ప్రొఫెషనల్ ఆటిట్యూడ్‌లోనూ చీఫ్ జస్టిస్ చంద్రచూడ్ తరచూ వార్తల్లో నిలుస్తుండడం చూస్తున్నాం. సుప్రీం కోర్టు కఫేటేరియాను సందర్శించడం, న్యాయస్థానం కార్యాలయాల పనితీరుతో పాటు అక్కడ పనిచేసే వాళ్ల పోస్టుల పేర్లను మార్చాలని ప్రతిపాదించడం లాంటి చర్యలతో ప్రశంసలు అందుకున్నారాయన. ఈ క్రమంలో తాజాగా ఓ హైకోర్టు న్యాయమూర్తి తనకు రైలు ప్రయాణంలో ఎదురైన ఇబ్బందికర అనుభవం పట్ల అసంతృప్తి వ్యక్తంచేస్తూ, సదరు రీజినల్ రైల్వే మేనేజ్ నుంచి కోర్టు రిజిస్ట్రార్ ద్వారా వివరణ కోరడం తెలిసే ఉంటుంది. ఈ పరిణామంపై స్పందించే క్రమంలో భారత ప్రధాన న్యాయమూర్తి డివై చంద్రచూడ్ పలు హైకోర్టుల ప్రధాన న్యాయమూర్తులకు లేఖలు రాశారు. రైల్వే సిబ్బందిపై హైకోర్టుకో క్రమశిక్షణా పరిధి' ఉండదని సిజెఐ డివై చంద్రచూడ్ లేఖల్లో న్యాయ మూర్తులకు గుర్తు చేశారు. అలాగే ప్రొటోకాల్ అనేది విశేషాధి కారం కాద న్న విషయం గుర్తిం చు కోవాలని సూచిం చా రా యన. ఈ క్రమంలో న్యాయ వ్యవస్థలో స్వీయ ప్రతిబింబం, కౌన్సెలింగ్ అవసరమంటూ అభిప్రాయపడ్డారాయన. న్యాయమూర్తులు తమకు అందుబాటులో ఉన్న ప్రొటోకాల్ సౌకర్యాలు ఉపయోగించు కోవడంలో తప్పు లేదు. కానీ, ఆ సమాజం నుంచి వాళ్లను వేరే చేసే విధంగా, లేదంటే తమను తాము ప్రత్యేక వ్యక్తిగా చూపించుకునే ప్రయత్నం చేయకూడదు. కోర్టుల్లోనే కాదు, బయటా న్యాయపరమైన అధికారాన్ని తెలివిగా అమలు చేయాలి. తద్వాఆర న్యాయవ్యవ స్థపై విశ్వసనీయత, చట్టబద్ధతను అలాగే న్యాయమూర్తుల సమాజ. గౌరవం నిలబడుతుంది. అంతేకానీ, ఆ సౌకర్యాలతో ఇతరులను ఇబ్బంది పెట్టకూడదు. అలాగే న్యాయవ్య వస్థపై బహిరంగ విమర్శలు చేసేందుకు దారి తీయకూడదు. నా ఈ అభిప్రయాలను తెలియచేస్తున్నానని, ఇక మీ అభిప్రా యాలను తనతో పంచుకోవాలని' హైకోర్టు ప్రధాన న్యాయ మూర్తులను కోరారాయన. అలహాబాద్ హైకోర్టు జడ్జి గౌతమ్ చౌదరి తాజాగా రైలు ప్రయాణంలో ఇబ్బంది ఎదుర్కొన్నారు. తన భార్యతో కలిసి పురు షోత్తం ఎక్స్‌ప్రెస్‌లో న్యూఢిల్లీ నుంచి ప్రయాగ్‌రాజ్ వెల్తున్న సమయంలో ఆయ నకు చేదు అనుభవం ఎదురైంది. రైలు ఆలస్యం తో పాటు సమయానికి భోజనం దొరక్కపోవడం లాంటి పరిస్థి తులను ఎదుర్కొన్నారు. ఆ సమ యంలో ఆయన రైల్వే పోలీసులు, రైల్వే సిబ్బంది నుంచి బదులు కోసం చూడగా, ఫలితం లేకుండా పోయింది. దీంతో న్యాయమూర్తి అనే తన గౌర వానికి భంగం వాటిల్లిం వదం టూ ఆయన ప్రయాగ్ రాజ్‌లోని నార్త్ సెంట్రల్ రైల్వే జోన్ జనరల్ మేనేజర్‌ను వివరణ కోరుతూ హైకోర్టు రిజిస్ట్రార్ ద్వారా లేఖ పంపించారు.

# పొరుగు రాష్ట్రాల నుంచి మణిపూర్‌కు డిఐజి స్థాయి అధికారులు

**న్యూఢిల్లీ, జులై21:** జాతుల మధ్య ఘర్షణలో అట్టుడుకుతున్న మణిపుర్‌కు ఇతర రాష్ట్రాల నుంచి సీనియర్ పోలీస్ అధికారులను తరలి స్తున్నారు. ఈ క్రమంలో నాగాలాండ్‌లోని కోహిమ, అస్సాంలోని సిల్చర్ నుంచి ఇద్దరు డిఐజి స్థాయి అధికారులను మణిపుర్‌కు పంపారు. ఆ రాష్ట్రంలోని దాదాపు 5,000 మంది సిఆర్‌పిఎఫ్ జవాన్లను మరింత ప్రభావవంతంగా వినియోగించుకునేందుకు కేంద్రం ఈ నిర్ణయం తీసుకుంది. దీంతో పాటు సిఆర్‌పిఎఫ్ కార్యకలాపాలను నిర్వ హించే పరిధులను పునర్వ్యవ స్థీకరించారు. ఈ క్రమంలోనే సీనియర్ అధి కారులను తరలించి బాధ్యతలు అప్పగించారు. పునర్ వ్యవస్థీకరణ చేసిన పరిధి లోని సిఆర్‌పిఎఫ్ కార్యకలాపాలను కొత్త అధికారులు చూడ నున్నారు. సీఆర్‌పిఎఫ్ డిజి సుజయ్‌లాల్ థోసెన్ కేంద్ర హోం శాఖతో చర్చించి ఈ నిర్ణయం తీసుకున్నారు. ఇది పూర్తిగా అసాధారణ పరిస్థితి. గతంలో ఇక్కడ కేవలం ఆరు కంపెనీల సిఆర్‌పిఎఫ్ దళాలు మాత్రమే ఉండేవి. ప్రస్తుతం 57 కంపెనీలు విధులు నిర్వహిస్తున్నాయి. ఈ కొత్త అధికారులు అక్కడ కనీసం ఆరు నెలల పాటు విధులు నిర్వహిస్తారు. దీంతో వారు అక్కడ తగిన రీతిలో బాధ్యతలు నిర్వహించ గలుగుతారు అని కేంద్ర హోంశాఖ అధికారి ఒకరు వెల్లడించారు. ఇటీవల ఐజి ఆయుష్మాన్ యాదవ్ మాట్లాడుతూ ప్రస్తు తం మణిపూర్‌లో పరిస్థితి దృష్ట్యా సిఆర్‌పిఎఫ్ దళ్ళాలు భారీ ఎత్తున మోహరించాయి. వ్యూహాత్మక ప్రాంతాల్లో శాంతి భద్రతలను పర్యవేక్షించడానికి డిఐజిస్థాయి అధికారుల అవసరం తీవ్రంగా ఉంది. నాగాలాండ్‌లోని కోహిమ, అస్సాంలోని సిల్చర్ నుంచి డిఐజి స్థాయి అధికారులు ఇక్కడి బాధ్యతలను స్వీకరిస్తారు అన్నారు.

**Ref.B1/307/2021, dated 20-07-2023**

స్పెషల్ కలెక్టర్ (భూసేకరణ) వారి కార్యాలయం
పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్ట్, రాజమహేంద్రవరం

### ఫారమ్ నెం. VII

(2013వ సంవత్సరం 30వ చట్టం వలన భూసేకరణ, పునరావసం, పునఃస్థాపనలో న్యాయరమైన నష్టపరిహారం పొందే హక్కు, పారదర్శకత చట్టంలో సెక్షన్ 19(1) మరియు ఆంధ్రప్రదేశ్ నియమావళి 2014లో రూల్-25, సబ్ రూల్(1) ననుసరించి)

### రూఢి ప్రకటన

ఈ క్రింది షెడ్యూలులో నిర్దిష్ట పరచిన కట్టడములు మరియు చెట్లు ప్రజా ప్రయోజనమునకై అనగా పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్ట్ ముంపునకు గురయ్యే నిమిత్తం అల్లూరి సీతారామరాజు కూనవరం మండలం టేకుబాక గ్రామంనకు సంబంధించిన కట్టడములు మరియు చెట్లు అవసరమైనవని స్పెషల్ కలెక్టరు(భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము వారు భావించినందున, 2013వ సంవత్సరము, 30వ చట్టంలోని 15వ విభాగంననుసరించి సంబంధిత వ్యక్తుల నుంచి వచ్చిన అభ్యంతరములపై విచారణ జరిపిన పిమ్మట స్పెషల్ కలెక్టరు (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం వారు సంతృప్తి చెంది ఈ దిగువ షెడ్యూలు దాఖలా భూములను ప్రజాప్రయోజనాల నిమిత్తం భూసేకరణ గావించుటకు నిర్ణయించినారు. మరియు భూసేకరణ కోరిన సంస్థ వారు అవసరమగు బడ్జెట్ ను సమకూర్చినారు. ఈ క్రింది రూఢి ప్రకటన 2013వ సంవత్సరం 30వ చట్టంలోని 19(1) విభాగంనను సరించి చేయబడినది.

### రూఢి ప్రకటన

స్పెషల్ కలెక్టరు (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం వారు 30వ చట్టంలోని 19(1) విభాగంననుసరించి ఈ దిగువనుదహరించిన షెడ్యూలు దాఖలా కట్టడములు మరియు చెట్లు ప్రజా ప్రయోజనమునకై అనగా పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్ట్ ముంపునకు గురయ్యే నిమిత్తం అవసరమైనవని ఇందుమూలంగా ప్రకటన చేసియున్నారు.

### షెడ్యూల్

జిల్లా : అల్లూరి సీతారామరాజు    గ్రామం : టేకుబాక    మండలం : కూనవరం

| వ. నెం. | సర్వే నెం. | భూ వివరములు | డోర్. నెం. | ప్లాటు నెం. | పట్టాదారుని యొక్క పేరు | ఇంటి స్వభావం | హద్దులు తూ | ప | ఉ | ద | చెట్లు వివరాలు |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 24 | గ్రామ కంఠం | 1-1 1-1/A | 1 | బొప్పన శ్రీ సత్యరామ విజయ చంద్ర తండ్రి శివ కామేశ్వర రావు | ఆర్‌సిసి రూఫ్ ఇల్లు జి ఐ షీట్ ఓపెన్ షెడ్ సిమెంటు రేకుల గొడౌన్ బోర్, నుయ్యి | ఖాళీ స్థలం | V.V.రాజ్ కుమార్ | C.C.రోడ్ | V.V.నాగేశ్వర రావు | జామ-1, నారింజ -1, కొబ్బరి -1 వేప -1, సుబాబుల్-1, చింత - 1 , మామిడి 1, జామ-1, సీతఫలం -1, రేగు -1 |
| 2 | 24 | గ్రామ కంఠం | 1-2 | 3 | బొప్పన వి.వి.రాజకుమారి తండ్రి శివ కామేశ్వర రావు | ఆర్‌సిసి రూఫ్ ఇల్లు | బొప్పన సత్యరామ విజయ చంద్ర | పంచాయతీ కార్యాలయము | C.C.రోడ్ | V.V.నాగేశ్వర రావు | .. |
| 3 | 24 | గ్రామ కంఠం | 1-2/A | 4 | బొప్పన వీర వెంకట నాగేశ్వర రావు తండ్రి శ్రీరామమూర్తి | సిమెంటు రేకుల గొడౌన్ | బొప్పన సత్యరామ విజయ చంద్ర | ఖాళీ స్థలం | బొప్పన సత్యరామ విజయ చంద్ర | ఖాళీ స్థలం | వేప - 1, తాటి చెట్లు -3, రావి - 1, చింత చెట్లు - 2, రేగు - 1 |
| 4 | 24 | గ్రామ కంఠం | 1-4 | 5 | బొల్లి రాంబాబు తండ్రి నాగయ్య | సిమెంటు రేకుల ఇల్లు సిమెంటు రేకుల షెడ్స్-2 సిమెంటు రేకుల బాత్‌రూమ్ ప్రహరీగోడ | పంచాయతీ కార్యాలయము | పైడిరాజు సావిత్రి | రోడ్ | ఖాళీ స్థలం | జామ-1 |
| 5 | 24 | గ్రామ కంఠం | 1-5 | 6 | బట్టు భాస్కర రావు తండ్రి వెంకటరత్నం | సిమెంటు రేకుల ఇల్లు సిమెంటు రేకుల బాత్‌రూమ్ | బొల్లి రాంబాబు | అద్దమ్మ | రోడ్ | పైడిరాజు సావిత్రి | .. |
| 6 | 24 | గ్రామ కంఠం | 1-6 | 7 | పైడిరాజు సావిత్రి భర్త బాజీ | తాటాకుల ఇల్లు సిమెంటు రేకుల బాత్‌రూమ్ | బొల్లి రాంబాబు | సావిత్రి | రోడ్ | ఖాళీ స్థలం | .. |
| 7 | 24 | గ్రామ కంఠం | 1-10 1-9/A | 8 | ఈసంపల్లి ఆదమ్మ భర్త అచ్చయ్య ఈసంపల్లి రమణ భర్త నాగేశ్వర రావు | ఆర్‌సిసి రూఫ్ ఇల్లు సిమెంటు రేకుల బాత్‌రూమ్ ప్రహరీగోడ బోర్ మోటర్ | బట్టు భాస్కర రావు | ఖాళీ స్థలం | రోడ్ | ఖాళీ స్థలం | జామ 2, బత్తాయి - 1 |
| 8 | 24 | గ్రామ కంఠం | 1-13 | 9 | కర్నాటి లక్ష్మి భర్త నాగేశ్వర రావు | సిమెంటు రేకుల ఇల్లు సిమెంటు రేకుల బాత్‌రూమ్ | ఖాళీ స్థలం | వెల్లంకి వెంకన్న | రోడ్ | ఖాళీ స్థలం | .. |
| 9 | 24 | గ్రామ కంఠం | 1-11 | 10 | వెల్లంకి వెంకన్న తండ్రి రాంబాబు | సిమెంటు రేకుల ఇల్లు జి ఐ షీట్ ఓపెన్ షెడ్ సిమెంటు రేకుల బాత్‌రూమ్ ప్రహరీగోడ బోర్ | కర్నాటి లక్ష్మి | ఆంజనేయస్వామి గుడి | రోడ్ | ఖాళీ స్థలం | .. |
| 10 | 24 | గ్రామ కంఠం | 1-14 | 11 | పచ్చిక శ్రీదేవి భర్త వెంకటేశ్వర్లు | సిమెంటు రేకుల ఇలు సిమెంటు రేకుల బాత్‌రూమ్ | ఖాళీ స్థలం | ఖాళీ స్థలం | ఖాళీ స్థలం | రోడ్ | తాటి చెట్లు - 3 |
| 11 | 23 | గ్రామ కంఠం | 1-17 | 12 | బల్లెం చుక్కమ్మ భర్త, లేటు నారాయణ | సిమెంటు రేకుల ఇల్లు-2 సిమెంటు రేకుల బాత్‌రూమ్ సిమెంటు రేకుల షెడ్ | ఖాళీ స్థలం | బల్లెం జగన్నాథం | బల్లెం వీరరాంబాబు | ఖాళీ స్థలం | జామ 3 |
| 12 | 23 | గ్రామ కంఠం | 1-15 | 13 | బల్లెం పెద రాఘవులు తండ్రి చినవీరయ్య | సిమెంటు రేకుల ఇల్లు సిమెంటు రేకుల బాత్‌రూమ్ | ఖాళీ స్థలం | రోడ్ | బల్లెం వెంకటరావు | బల్లెం నారాయణ | నారింజ 1, జామ 1 |
| 13 | 23 | గ్రామ కంఠం | 1-16 | 14 | బల్లెం వెంకట రావు తండ్రి పెద రాఘవులు | సిమెంటు రేకుల ఇల్లు సిమెంటు రేకుల బాత్‌రూమ్ | ఖాళీ స్థలం | కుమారస్వామి | రోడ్ | పెద రాఘవులు | జామ 1, |
| 14 | 23 | గ్రామ కంఠం | 1-18 | 15 | బల్లెం జగన్నాథం తండ్రి మల్లయ్య | సిమెంటు రేకుల ఇల్లు సిమెంటు రేకుల షెడ్ సిమెంటు రేకుల పశువుల షెడ్ సిమెంటు రేకుల బాత్‌రూమ్ | బల్లెం నారాయణ | బల్లెం వెంకటేశ్వర్లు | N.కుమారస్వామి | రోడ్ | నారింజ 1 , జామ 1 |
| 15 | 23 | గ్రామ కంఠం | 1-19 | 16 | బల్లెం వెంకటేశ్వర్లు తండ్రి మల్లయ్య | తాటాకుల ఇల్లు సిమెంటు రేకుల బాత్‌రూమ్ | జగన్నాథం | ఖాళీ స్థలం | బల్లెం చిట్టెమ్మ | దారి | .. |
| 16 | 23 | గ్రామ కంఠం | 1-20 | 17 | బల్లెం చిట్టెమ్మ భర్త మల్లయ్య | సిమెంటు రేకుల ఇల్లు | జగన్నాథం | ఖాళీ స్థలం | కుమారస్వామి | వెంకటేశ్వర్లు | -- |
| 17 | 23 | గ్రామ కంఠం | 1-21 | 18 | నాగులంచ కుమారస్వామి తండ్రి రామయ్య | తాటాకుల ఇల్లు | దారి | రాధాకృష్ణ | వెంకటరెడ్డి | చిట్టెమ్మ | తాటి చెట్లు - 1, సీతాఫలం - 4, |
| 18 | 23 | గ్రామ కంఠం | 1-22 | 19 | బల్లెం రాధాకృష్ణ తండ్రి పెదరామయ్య | సిమెంటు రేకుల ఇల్లు-2 సిమెంటు రేకుల బాత్‌రూమ్ | దారి | రాము | దావీదు | ఖాళీ స్థలం | సీతాఫలం 1 |
| 19 | 23 | గ్రామ కంఠం | 1-22A | 20 | చిత్రపు వెంకటరెడ్డి తండ్రి గురువులు | సిమెంటు రేకుల ఇల్లు | దారి | రాము | కుమార స్వామి | రోడ్ | -- |
| 20 | 23 | గ్రామ కంఠం | 1-24 | 21 | నాగులంచ దావీదు తండ్రి రాజు | ఆర్‌సిసి రూఫ్ ఇల్లు జి. ఐ షీట్‌షెడ్, సిమెంటు రేకుల బాత్‌రూమ్స్-2 సిమెంటు రేకుల షెడ్ ప్రహరీగోడ | వెంకటరెడ్డి | సరోజిని | రోడ్ | రాధాకృష్ణ | .. |
| 21 | 23 | గ్రామ కంఠం | 1-25 | 22 | మామిళ్ళ సరోజినీ భర్త వెంకటేశ్వర్లు | తాటాకుల ఇల్లు | దావీదు | సత్యనారాయణ | రోడ్ | రాము | .. |
| 22 | 23 | గ్రామ కంఠం | 1-26 | 23 | మామిళ్ళ రాము తండ్రి ధర్మయ్య | ఆర్‌సిసి ఇల్లు సిమెంటు రేకుల షెడ్ తాటాకుల పశువుల షెడ్ సిమెంటు రేకుల బాత్‌రూమ్ బోర్ | జగన్నాథం | సత్యనారాయణ | సరోజిని | ఖాళీ స్థలం | .. |
| 23 | 23 | గ్రామ కంఠం | 1-27 | 24 | మామిళ్ళ నరేశ్ తండ్రి రాము | తాటాకుల ఇల్లు | ఖాళీ స్థలం | ఖాళీ స్థలం | రాము | ఖాళీ స్థలం | జామ 1 |
| 24 | 23 | గ్రామ కంఠం | 1-29 | 25 | కర్రి సత్యనారాయణ తండ్రి సుబ్బయ్య | పెంకుటిల్లు ఆర్‌సిసి బాత్‌రూమ్ ప్రహరీగోడ బోర్ | సరోజిని | రాజేశ్ | రోడ్ | ఖాళీ స్థలం | మామిడి 1 |
| 25 | 23 | గ్రామ కంఠం | 1-30 | 26 | సాయిలి రాజేశ్ తండ్రి సుబ్రహ్మణ్యం | ఆర్‌సిసి రూఫ్ ఇల్లు ఆర్‌సిసి గొడౌన్ ఆర్‌సిసి బాత్‌రూమ్ ప్రహరీగోడ బోర్, నుయ్యి | సత్యనారాయణ | రోశయ్య | రోడ్ | ఖాళీ స్థలం | .. |
| 26 | 23 | గ్రామ కంఠం | 1-30/1 | | సాయిలి శ్రీనివాస్ తండ్రి సుబ్రహ్మణ్యం | | | | | | .. |
| 27 | 23 | గ్రామ కంఠం | 1-30/2 | | సాయిలి జయశ్రీ భర్త సుబ్రహ్మణ్యం | | | | | | .. |
| 28 | 23 | గ్రామ కంఠం | 1-31 | | సాయిలి జయలక్ష్మి భర్త సత్యనారాయణ | | | | | | జామ 1(సాయిలి జయలక్ష్మి భర్త సత్యనారాయణ) |
| 29 | 23 | గ్రామ కంఠం | 1-31/1 1-32 | | సాయిలి అశోక్ కుమార్ తండ్రి సత్యనారాయణ | సిమెంటు రేకుల ఇల్లు | | | | | .. |
| 30 | 23 | గ్రామ కంఠం | 1-31/2 | | సాయిలి అనిల్ కుమార్ తండ్రి సత్యనారాయణ | | | | | | .. |
| 31 | 23 | గ్రామ కంఠం | 1-33 | 27 | కొక్కిరేణి చిన రమణ తండ్రి వెంకటరావు | సిమెంటు రేకుల ఇల్లు | ఖాళీ స్థలం | ఖాళీ స్థలం | రోశయ్య | ఖాళీ స్థలం | జామ 1 |
| 32 | 23 | గ్రామ కంఠం | 1-34 | 28 | కొక్కిరేణి రోశయ్య తండ్రి వెంకయ్య | తాటాకుల ఇల్లు సిమెంటు రేకుల బాత్‌రూమ్ | ఖాళీ స్థలం | ఖాళీ స్థలం | వీరరమణ | చిన రమణ | సీతాఫలం 1 |
| 33 | 23 | గ్రామ కంఠం | 1-34/1 | | కొక్కిరేణి వెంకన్న తండ్రి రోశయ్య | | | | | | |
| 34 | 23 | గ్రామ కంఠం | 1-35 | 29 | కొక్కిరేణి రమణ భర్త అంజన రావు | ఆర్‌సిసి రూఫ్ ఇల్లు తాటాకుల వంటషెడ్ సిమెంటు రేకుల బాత్‌రూమ్ సిమెంటు రేకుల షెడ్ | సాయిలి రాజేశ్ | రాములు | రోడ్ | రోశయ్య | .. |
| 35 | 23 | గ్రామ కంఠం | 1-36 | 30 | కొక్కిరేణి ఉమాశంకర్ తండ్రి రాములు | తాటాకుల ఇల్లు | రోశయ్య | వెంకటేశ్వర రావు | రోడ్ | ఖాళీ స్థలం | జామ 1 |
| 36 | 23 | గ్రామ కంఠం | 1-37 | 31 | కొక్కిరేణి రాములు తండ్రి ముక్కయ్య | ఆర్‌సిసి ఇల్లు సిమెంటు రేకుల ఇల్లు సిమెంటు రేకుల పశువుల షెడ్ సిమెంటు రేకుల బాత్‌రూమ్ ప్రహరీగోడ | రమణ | వెంకటేశ్వర రావు | రోడ్ | ఉమాశంకర్ | జామ 1 |
| 37 | 23 | గ్రామ కంఠం | 1-38 | 32 | సాయిలి వెంకటేశ్వర్లు తండ్రి సత్యం | ఆర్‌సిసి రూఫ్ ఇల్లులు-2 సిమెంటు రేకుల పశువుల షెడ్స్-2 సిమెంటు రేకుల బాత్‌రూమ్ ప్రహరీగోడ బోర్-1 | రాములు | కర్రి శ్రీనివాస | రోడ్ | ఖాళీ స్థలం | కొబ్బరి 1, జామ 1 |
| 38 | 23 | గ్రామ కంఠం | 1-39 | | సాయిలి సత్యం తండ్రి వీరయ్య | | | | | | |
| 39 | 23 | గ్రామ కంఠం | 1-40 | 33 | కర్రి శ్రీనివాసు తండ్రి వెంకట అప్పయ్య | సిమెంటు రేకుల ఇల్లు సిమెంటు రేకుల షెడ్ సిమెంటు రేకుల బాత్‌రూమ్ | సాయిలి వెంకటేశ్వర రావు | సత్యనారాయణ | రోడ్ | ఖాళీ స్థలం | వేప చెట్టు - 1, జామ 3 |
| 40 | 23 | గ్రామ కంఠం | 1-41 | 34 | సుధా జోగరావు తండ్రి రామయ్య | ఆర్‌సిసి రూఫ్ ఇల్లు సిమెంటు రేకుల బాత్‌రూమ్స్-3 ప్రహరీగోడ బోర్-1 | కర్రి శ్రీనివాసు | పూర్ణానందం | రోడ్ | సాయిలి వరప్రసాద్ | కొబ్బరి 1, నారింజ 1 |
| 41 | 23 | గ్రామ కంఠం | 1-45 | | సుధా సూర్యనారాయణ తండ్రి రామయ్య | | | | | | |
| 42 | 23 | గ్రామ కంఠం | 1-43 | | సుధా సత్యనారాయణ తండ్రి రామయ్య | | | | | | |
| 43 | 23 | గ్రామ కంఠం | 1-42 | 35 | సుధా కొండలరావు తండ్రి జోగరావు | సిమెంటు రేకుల ఇల్లు | ఖాళీ స్థలం | పూర్ణానందం | సుధా జోగరావు | ఖాళీ స్థలం | కొబ్బరి 1, సీతాఫలం 1 |
| 44 | 23 | గ్రామ కంఠం | 1-46 | | S.V.N.K.L.P.వినోద్ కుమార్ తండ్రి సూర్యనారాయణ | సిమెంటు రేకుల ఇల్లు | | | | | సపోట 1 |
| 45 | 23 | గ్రామ కంఠం | 1-44 | | సుధా సాయివరప్రసాద్ తండ్రి సత్యనారాయణ | సిమెంటు రేకుల ఇల్లు | | | | | కొబ్బరి 1, |
| 46 | 23 | గ్రామ కంఠం | 1-47 | 36 | ఇంటి పూర్ణానందం తండ్రి వెంకట రత్నం | సిమెంటు రేకుల ఇల్లు సిమెంటు రేకుల షెడ్ సిమెంటు రేకుల పశువుల షెడ్ | సుధా సత్యనారాయణ | ఖాళీ స్థలం | రోడ్ | పూర్ణానందం | -- |
| 47 | 23 | గ్రామ కంఠం | 1-48 | | ఇంటి పూర్ణానందం తండ్రి వెంకట రత్నం | | సుధా సత్యనారాయణ | మామిళ్ళ గురు | పూర్ణానందం | పూర్ణానందం | |
| 48 | 23 | గ్రామ కంఠం | 1-48/A | | ఇంటి పూర్ణానందం తండ్రి వెంకట రత్నం | | ఖాళీ స్థలం | ఖాళీ స్థలం | పూర్ణానందం | ఖాళీ స్థలం | |
| 49 | 23 | గ్రామ కంఠం | 1-49 | 37 | మామిళ్ళ రాజు తండ్రి ధర్మయ్య | తాటాకుల ఇల్లు సిమెంటు రేకుల బాత్‌రూమ్ | పూర్ణానందం | ఖాళీ స్థలం | మామిళ్ళ గురు | ఖాళీ స్థలం | సీతాఫలం 2 |
| 50 | 23 | గ్రామ కంఠం | 1-50 | 38 | మామిళ్ళ గురుప్రసాద్ తండ్రి రాజు | తాటాకుల ఇల్లు తాటాకుల పశువుల షెడ్ సిమెంటు రేకుల బాత్‌రూమ్ | పూర్ణానందం | శిలువమారి | రోడ్ | రాజు | నారింజ 1 |
| 51 | 23 | గ్రామ కంఠం | 1-51 | | మామిళ్ళ గాంధీ తండ్రి రాజు | | | | | | |
| 65 | 23 | గ్రామ కంఠం | 1-66 | 50 | ముదిగొండ సావిత్రి భర్త అక్కాలు | సిమెంటు రేకుల ఇల్లు జి ఐ షీట్ షెడ్స్-2, సిమెంటు రేకుల బాత్‌రూమ్స్-2 ప్రహరీగోడ బోర్‌మోటర్ | వెంకట సత్యనారాయణ | పూర్ణయ్య | రోడ్ | గంగాధర్ | .. |
| 66 | 23 | గ్రామ కంఠం | 1-67 | | ముదిగొండ వెంకటేశ్వర రావు తండ్రి అక్కాలు | | | | | | .. |
| 67 | 23 | గ్రామ కంఠం | 1-70 | 51 | పైతంరాజు గంగాధర రావు తండ్రి వెంకటేశ్వర్లు | సిమెంటు రేకుల ఇల్లు సిమెంటు రేకుల బాత్‌రూమ్ | అరవ రమణయ్య | పూర్ణయ్య | వెంకటేశ్వర రావు | ఖాళీ స్థలం | .. |
| 68 | 23 | గ్రామ కంఠం | 1-69 | 52 | ముదిగొండ పూర్ణయ్య తండ్రి రాములు | సిమెంటు రేకుల ఇల్లు సిమెంటు రేకుల బాత్‌రూమ్ ప్రహరీగోడ | వెంకటేశ్వర రావు | కామేశ్వర రావు | రోడ్ | ఖాళీ స్థలం | వేప చెట్టు - 1, జామ 1, సీతాఫలం 1 |
| 69 | 23 | గ్రామ కంఠం | 1-71/1 | 53 | పగిలి ప్రసాద్ తండ్రి వెంకటేశ్వర్లు | సిమెంటు రేకుల ఇల్లు | పూర్ణయ్య | సతీశ్ | రోడ్ | కామేశ్వర రావు | -- |
| 70 | 23 | గ్రామ కంఠం | 1-73 | | పగిలి రాజేశ్వరి భర్త వెంకటేశ్వర్లు | | | | | | |
| 71 | 23 | గ్రామ కంఠం | 1-72 | 54 | పగిలి కామేశ్వర రావు తండ్రి వెంకటేశ్వర్లు | సిమెంటు రేకుల ఇల్లు సిమెంటు రేకుల షెడ్ సిమెంటు రేకుల బాత్‌రూమ్ | పూర్ణయ్య | సతీశ్ | రాజేశ్వరి | ఖాళీ స్థలం | .. |
| 72 | 23 | గ్రామ కంఠం | 1-74 | 55 | కర్రి వానమ్మ భర్త భాస్కర్ రావు | సిమెంటు రేకుల ఇల్లు సిమెంటు రేకుల షెడ్ ప్రహరీగోడ | కామేశ్వర రావు | నరసింహారావు | రోడ్ | కర్రి సతీశ్ | -- |
| 73 | 23 | గ్రామ కంఠం | 1-75 | 56 | కర్రి సతీశ్ కుమార్ తండ్రి భాస్కర్ రావు | సిమెంటు రేకుల ఇల్లు సిమెంటు రేకుల బాత్‌రూమ్ బోర్-1 | కామేశ్వర రావు | నరసింహారావు | వానమ్మ | ఖాళీ స్థలం | జామ 1 |
| 74 | 23 | గ్రామ కంఠం | 1-76 | 57 | సాయిలి నరసింహారావు తండ్రి వీర వెంకయ్య | సిమెంటు రేకుల ఇల్లు సిమెంటు రేకుల షెడ్ సిమెంటు రేకుల బాత్‌రూమ్ బోర్-1 | వానమ్మ | శకుంతల | రోడ్ | ఖాళీ స్థలం | జామ 1 |
| 75 | 23 | గ్రామ కంఠం | 1-77 | 58 | సింహాద్రి శకుంతల భర్త వెంకటేశ్వరరావు | సిమెంటు రేకుల ఇల్లు సిమెంటు రేకుల షెడ్ సిమెంటు రేకుల బాత్‌రూమ్ ప్రహరీగోడ | నరసింహారావు | దారి | రోడ్ | ఖాళీ స్థలం | .. |
| 76 | 23 | గ్రామ కంఠం | 2-4 | 59 | అరవ రాంబాబు తండ్రి వెంకయ్య | సిమెంటు రేకుల ఇల్లు సిమెంటు రేకుల బాత్‌రూమ్ | మేక రత్తయ్య | రోడ్ | ఖాళీ స్థలం | అరవ వెంకయ్య | తాటి చెట్లు - 5, జామ 2 |
| 77 | 23 | గ్రామ కంఠం | 2-3 | 60 | అరవ శ్రీను తండ్రి వెంకయ్య | తాటాకుల ఇల్లు సిమెంటు రేకుల బాత్‌రూమ్ | మేక రత్తయ్య | రోడ్ | అరవ రాంబాబు | రోడ్ | తాటి చెట్లు - 5, కానుగ - 1, జామ 1 |
| 78 | 23 | గ్రామ కంఠం | 2-2 | | అరవ కళావతి భర్త, లేటు వెంకయ్య. | | మేక రత్తయ్య | రోడ్ | అరవ రాంబాబు | రోడ్ | |
| 79 | 23 | గ్రామ కంఠం | 2-5 | 61 | మేక రత్తయ్య తండ్రి అబ్బాయి | జి ఐ షీట్ ఇల్లు జి ఐ షీట్ షెడ్ సిమెంటు రేకుల బాత్‌రూమ్ ప్రహరీగోడ | ఖాళీ స్థలం | అరవ వెంకయ్య | M.నారాయణ | రోడ్ | జామ 2 |
| 80 | 23 | గ్రామ కంఠం | 2-7 | 62 | మేక వీర వెంకట హరికృష్ణ చౌదరి తండ్రి రత్తయ్య | జి ఐ షీట్ ఇల్లు జి ఐ షీట్ బాత్‌రూమ్ | ఖాళీ స్థలం | అరవ వెంకయ్య | ఖాళీ స్థలం | మేక రత్తయ్య | జామ 3, సీతాఫలం 1, నారింజ 1 |
| 81 | 23 | గ్రామ కంఠం | 2-6 | 63 | మేక వీర వెంకట రవికిరణ్ చౌదరి తండ్రి రత్తయ్య | జి ఐ షీట్ ఇల్లు జి ఐ షీట్ షెడ్ | ఖాళీ స్థలం | అరవ వెంకయ్య | ఖాళీ స్థలం | మేక రత్తయ్య | వేప చెట్టు - 1, చింత చెట్టు - 1, సీతాఫలం 2 |

మిగతా 6వ పేజీలో...

# చదువు పూర్తికాగానే ఉద్యోగం, ఉపాధి

## -ఐఐటిలకు దీటుగా ట్రిపుల్ఐటిలు, ఈ కళాశాలల్లో పిజి కోర్సుల నిర్వహణ,

## - దేశంలో అత్యుత్తమ 10 విశ్వవిద్యాలయాల్లో ఏపి వర్సిటీలు

## - ట్రిపుల్ ఐటి పాఠ్య ప్రణాళికల్లో అంతర్జాతీయ ప్రామాణికాలు : సిఎంజగన్

**విజయవాడ,జూలై21ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ సాంకేతిక విద్యారంగంలో నూతన ఆవిష్కరణలు మార్పులను అందిపుచ్చుకొంటుందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి వెల్లడించారు. రాష్ట్రంలో నాలుగు ట్రిపుల్ ఐటీలు ఐఐటీలకు దీటుగా విద్యా ప్రమాణాలతో ముందుకు సాగుతున్నాయన్నారు.ఇక్కడ కోర్సులు పూర్తి చేసి వచ్చిన వారికి బడా సంస్థల్లోను ,ప్రభుత్వరంగంలోను ఉద్యోగాలు లభిస్తున్నాయన్నారు. విద్య,వైద్యరంగాలకు రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతను ఇస్తోందన్నారు.ఇందులో భాగంగానే పెద్ద ఎత్తున వైద్యరంగం నాడు,నేడు కార్యక్రమం కొనసాగుతోందన్నారు.దేశంలో మొదటి అత్యుత్తమ విశ్వవిద్యాలయాల్లో మన రాష్ట్ర యూనివర్శిటీలుండాలన్నారు.ఆయా విశ్వవిద్యాలయాల్లో విద్యార్థులకు మేలు చేసే విధంగా ప్రమాణాలను పెరగడంతో పాటుగా,అన్ని మౌలిక సదుపాయాలు పెంపొందించేందుకు కార్యచరణను రూపొందించాలని ఉన్నత విద్యాశాఖాధికారులను ఆదేశించారు.రాష్ట్రంలో ట్రిపుల్ ఐటీలు ఐఐటీల స్థాయిలో తీర్చిదిద్దాలన్నారు.ఉన్నత విద్య, ట్రిపుల్ ఐటీలు,వైద్యవిద్యపై సీఎం జగన్ అధికారులకు కీలకఆదేశాలు జారీ చేసారు.ఈ ఏడాది ట్రిపుల్ ఐటీల్లో సీట్ల కోసం వచ్చిన స్పందన,అడ్మిషనల్ ఫిల్ కావడం,మేటిలో ముందున్న ప్రభుత్వ విద్యాసంస్థలు ఉండటం విశేషమని స్పష్టం చేసారు. నేషనల్ ఇన్‌స్టిట్యూషనల్ ర్యాంకింగ్ (ఫ్రేమ్ వర్క్(ఎన్ఐఆర్ఎఫ్)లో విశ్వవిద్యాలయాలను ఉన్నత స్థాయికి తీసుకుని వెళ్ళే దిశలో అధికారులు ప్రణాళికాయుతంగా వ్యవహరించాలన్నారు.కాకినాడ,అనంతపురం రెండు జెఎన్‌టీయూ విశ్వవిద్యాలయాలు,ఆంధ్రా విశ్వవిద్యాలయం, ఎస్వీ యూనివర్సిటీ,వెటర్నరీ యూనివర్సిటీ,మహిళా యూనివర్సిటీతో పాటు, ట్రిపుల్ ఐటీలు ఇప్పుడున్న పరిస్థితి నుంచి మెరుగైన పరిస్థితుల్లోకి వెళ్ళాలంటే కార్యాచరణ రూపొందించాలన్నారు.ఇందుకు అవసరమైన ప్రతిపాదనలను సిద్ధం చేసి ఎన్ని నిధులు అవసరమో చెప్పాలన్నారు.కడపలో రానున్న ఆర్కిటెక్ విశ్వవిద్యాలయానికి కూడా ప్రత్యేక దృష్టిని పెట్టాలన్నారు.ఎన్ఐఆర్ఎఫ్ ర్యాంకింగ్‌లో ఉత్తమస్థానాల్లో ఉన్న విశ్వవిద్యాలయాల్లో పద్ధతులను అధ్యయనం చేయాలన్నారు.మౌలిక సదుపాయాలు,బోధనా పద్ధతులు,బోధనా సిబ్బంది తదితర అంశాల్లో తీసుకోవాల్సిన పద్ధతులపై దృష్టి పెట్టాలన్నారు. ప్రతిఒక్క ఉన్న ఒక వారిని యూనివర్సిటీల్లో బోధనా సిబ్బందిని నియమించాలన్నారు.ఇందుకు తగిన చర్యలు తీసుకోవాలన్నారు.రి క్రూట్‌మెంట్ కోసం పటిష్టమైన పద్ధతులను రూపొందించాలన్నారు.విదేశాల్లోని అత్యుత్తమ యూనివర్సిటీల పద్ధతులను,విధానాలను కూడా అధ్యయనం చేసి వాటిని మన యూనివర్సిటీల్లోకి తీసుకుని వచ్చే ప్రయత్నం చేయాలన్నారు.వారి పాఠ్య ప్రణాళికలను ఎక్కడ అనుసరించాలో చేసుకోవడంపైనా దృష్టి కేంద్రీకరించాలన్నారు.బోధనతో పాటు,కోర్సులకు సంబంధించిన విదేశీ విశ్వవిద్యాలయాలతో భాగస్వామ్యం ఏర్పాటు చేసుకోవాలన్నారు.ట్రిపుల్ ఐటీలపై సీఎం జగన్ ఇదే సమావేశంలో సమీక్షను నిర్వహిస్తూ రాష్ట్రంలోని ట్రిపుల్ ఐటీల్లో 22,946మంది విద్యార్థులున్నారన్నారు.శ్రీకాకుళం,ఒంగోలులో ట్రిపుల్ ఐటీల నిర్మాణాన్ని వీలైనంత త్వరగా పూర్తి చేయాలన్నారు.గత ప్రభుత్వ హయాంలో ట్రిపుల్ ఐటీలకు సంబంధించి రూ.180 కోట్లకు పైగా నిధులను మళ్లించారన్నారు.మళ్ళీ ట్రిపుల్ ఐటీలు మెరుగుపరచాలన్నారు.ఇప్పుడున్న మౌలిక సదుపాయాలను మరింత మెరుగు పరుచుకోవాలన్నారు.దీని కోసం ప్రత్యేకంగా ఒక కార్యచరణ అవసరమన్నారు.ట్రిపుల్ ఐటీల్లో మంచి బిజినెస్ కోర్సులను ప్రవేశపెట్టడంపై దృష్టి పెట్టాలన్నారు.ఈ కోర్సులు అత్యుత్తమంగా ఉండాలన్నారు.ఇంజనీరింగ్ కోర్సులను కూడా మంచి నైపుణ్యం ఉన్న మానవవనరులను అందించే విధంగా ఉండాలన్నారు. రాష్ట్రంలో ఇప్పటి వరకు 11 మెడికల్ కాలేజీలు మాత్రమే ఉన్నాయన్నారు. కొత్తగా 16 మెడికల్ కాలేజీలను తీసుకుని వస్తున్నామన్నారు.దీని వలన మెడికల్ సీట్ల సంఖ్య గణనీయంగా పెరగబోతుందన్నారు.ఆ కాలేజీలను మెరుగ్గా నిర్వహించడానికి చక్కటి విధానాలను పాటించాలన్నారు.ఆ కాలేజీల్లో 70శాతం సీట్ల కన్వీనరు కోటాలోను, మిగిలిన 30శాతం సీట్లు పేమెంట్ కోటాలో ఉండే విధంగా ఆలోచన చేయాలన్నారు.సీట్ల సంఖ్య పెరుగుతుండటంతో పేద విద్యార్థులకు మరిన్ని సీట్లు అందుబాటులోకి వస్తాయన్నారు.అంతేకాకుండా ప్రతి కాలేజీ కూడా స్వయం సమృద్ధితో నడుస్తుందన్నారు.దీంతో నిర్వహణ ఇబ్బంది లేకుండా ఉంటుందన్నారు.విద్యావ్యవస్థ,ఆరోగ్య వ్యవస్థ బాగుపడాలనే తపనతో రూ.వేల కోట్లతో ఖర్చు చేస్తున్నామన్నారు.అందుకోసం పెద్ద ఎత్తున నాడు,నేడు కార్యక్రమం అమలు చేస్తున్నామన్నారు.





# శాంతిభద్రతల విషయంలో పోలీసుల సేవలు అభినందనీయం

## - హోంశాఖ మంత్రి తానేటి వనిత

**ఒంగోలు క్రైమ్, జూలై 21, ప్రభాతవార్త :** శాంతిభద్రతల విషయంలో ఏపీ పోలీసు శాఖ చేస్తున్న సేవలు అభినందనీయం అని రాష్ట్ర హోంశాఖ మంత్రి తానేటి వనిత పేర్కొన్నారు. జిల్లా పోలీసు కార్యాలయ ఆవరణలో ఒంగోలు ఎంపీ నిధులతో దాదాపు రూ.2కోట్ల వ్యయంతో అత్యాధునిక సదుపాయాలతో నూతనంగా నిర్మించిన పోలీసు కల్చరల్ యాక్టివిటీస్ బిల్డింగ్ అండ్ గెస్ట్ హౌస్‌ను రాష్ట్ర హోంశాఖ, విపత్తు నివారణ శాఖ మంత్రి తానేటి వనిత, ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారుల సమక్షంలో శుక్రవారం ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్, జడ్పీచైర్మన్ బూచేపల్లి వెంకాయమ్మ, ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులరెడ్డి, గుంటూరు రేజర్ ఐజీ జి.పాలరాజు, జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్‌కుమార్, ఎమ్మెల్సీ కే.శ్రీకాంత్, ఒంగోలు నగర మేయర్ గంగాడ సుజాతలు ముఖ్య అతిధులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా హోంశాఖ మంత్రి మాట్లాడుతూ పోలీసు శాఖ ప్రజలకు సేవలందించడానికి నిత్యం అందుబాటులో ఉంటుందని, ప్రభుత్వం పోలీసు శాఖకు పూర్తి స్వేచ్ఛనిచ్చిందని, దాని ద్వారా పోలీసులు చాలా చక్కగా సేవలందిస్తున్నారని, పోలీసు సేవలను ప్రజలకు మరింత చేరువ చేస్తూ ఫ్రెండ్లీ పోలీసింగ్ విధానం, జీరో ఎఫ్ఐఆర్ పద్ధతి మా ప్రభుత్వ హయాంలోనే తీసుకురావడం జరిగిందని, నేడు పోలీసులు ఎక్కడ ఎలాంటి సంఘటన జరిగినా సత్వరమే స్పందించి విచారణ చేపట్టి తప్పు చేసిన వారిపై తగిన చర్యలు తీసుకుంటున్నారని, మహిళల భద్రతే ధ్యేయంగా ప్రతి జిల్లాలో దిశా పోలీసు స్టేషన్‌ను ఏర్పాటు చేశామని, దాదాపు కోటి 60 లక్షలతో దిశ యాప్ రిజిస్ట్రేషన్లు చేయించి మహిళలకు అత్యవసర సమయంలో రక్షణ సేవలు అందిస్తున్నారని, మహిళలు, యువతులు, చిన్నారుల రక్షణకు ప్రభుత్వం ఎల్లప్పుడు కట్టుబడి ఉందని, అంకితభావం, సేవా దృక్పథంతో పనిచేస్తూ శాంతి భద్రతల పరిరక్షణ, ప్రజల మాన, ప్రాణ,ధనాలనుకాపాడుటకు ఎల్లప్పుడు పోలీసు వ్యవస్థ అహర్నిశలు శ్రమిస్తుందని అన్నారు. ఒంగోలు ఎంపీ మాట్లాడుతూ నూతన హంగులతో అన్ని సదుపాయాలతో భవన నిర్మాణాన్ని ప్రత్యేక చొరువతో త్వరితగతిన పూర్తి చేశారని, సాక్షాత్తు రాష్ట్ర ముఖ్యమంత్రి విచ్చేసినా ఈ అతిధి గృహంలో విశ్రాంతి తీసుకునేలా ఏర్పాటు చేశారని జిల్లా ఎస్పీని ప్రత్యేకంగా అభినందించారు. జిల్లా పోలీసు శాఖకు మాగుంట కుటుంబానికి అవినాభావ సంబంధం ఉందని, జిల్లా పోలీసు శాఖ అభివృద్ధి పనులకి ఎలాంటి తోడ్పాటు అందించడానికి అయినా ఎంపీగా తాను, మాగుంట కుటుంబ ఎల్లప్పుడూ ముందుంటుందని తెలియజేశారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ భవన నిర్మాణ ప్రారంభోత్సవానికి సమయం కేటాయించి విచ్చేసిన హోంమినిస్టర్‌కి, భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేసిన ఎంపీకి, ప్రారంభోత్సవ కార్యక్రమానికి అతిధులుగా విచ్చేసిన రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి, జడ్పీచైర్మన్, గుంటూరు రేంజ్ ఐజీ, జిల్లా కలెక్టర్, ఎమ్మెల్సీ, ఒంగోలు నగర మేయర్‌లకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. అనంతరం ఈ భవన నిర్మాణాన్ని పూర్తి చేయుటలో కృషి చేసిన జిల్లా ఎస్పీని, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, కాంట్రాక్టర్లను హోంమినిస్టర్ శాలువాతో సన్మానించి మెమోంటోలు అందజేశారు.

ఈ కార్యక్రమంలో ట్రైనీ ఐపీఎస్ అంకిత సురాన, ఏఎస్పీ(అడ్మిన్)కే.నాగేశ్వరరావు, ఏఎస్పీ (క్రైమ్) ఎస్వి శ్రీధరరావు, ఏఆర్ ఏఎస్పీ అశోక్‌బాబు, డీఎస్‌బీ డీఎస్పీ మరియదాసు, డీఎస్పీలు నారాయణ స్వామిరెడ్డి, రామరాజు, వీరరాఘవరెడ్డి, శ్రీనివాసరావు, ఏఆర్ డీఎస్పీ వెంకటేశ్వరరావు, ఏపీ పోలీసు హౌసింగ్ ఈఈ పార్థసారది, భవన ఆర్కిటెక్ట్ పి.సీమా, సీఐలు, ఆర్ఐలు, ఎస్సైలు తదితరులు పాల్గొన్నారు

# లోకేష్ పాదయాత్రకు పోటెత్తిన జనం

## మహిళల నీరాజనాలు - పెద్దారికట్లలో ఘనంగా స్వాగతం పలికిన నాయకులు

**కొనకనమిట్ల,పొదిలి, జూలై 21,ప్రభాతవార్త** రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పాదయాత్రకు ప్రకాశం జిల్లాలో జనం పోటెత్తారు. శుక్రవారం కనిగిరి నియోజకవర్గం నుంచి ప్రారంభమై మార్కాపురం నియోజకవర్గంలోని కొనకనమిట్ల మండలం పెద్దారికట్లలోకి ప్రవేశించిన లోకేష్‌పాదయాత్రకు టీడీపీ శ్రేణుల నుంచి భారీ స్పందన లభించింది. అడుగడుగునా మహిళలు, నాయకులు, కార్యకర్తలు స్వాగతం పలికారు. ఎదురేగి ఆయనను కలుసుకునేందుకు పోటీ పడ్డారు. మార్కాపురం నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జి మాజీ ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి ఆధ్వర్యంలో కొనకనమిట్ల మండలంతో పాటు తర్లుపాడు, మార్కాపురం, పొదిలి మండలాల నుంచి అధిక సంఖ్యలో కార్యకర్తలు, నాయకులు లోకేష్ పాదయాత్రలో పాల్గొని ఘనంగా స్వాగతం పలికారు. పెద్దారికట్ల బస్టాండ్ సెంటర్ కూడలిలో గజమాలతో లోకేష్‌ను సత్కరించారు. వివిధ సమస్యలపై ఆయనకు వినతిపత్రం అందజేశారు. సీసీ రోడ్లను ఏర్పాటు చేయాలని, ఫ్లోరిన్ నీటి సమస్యతో ఇబ్బంది పడుతున్నామని, హరిజన కాలనీకి సీసీ రోడ్లు ఏర్పాటు చేయాలని విన్నవించుకున్నారు. వివిధ సమస్యలపై ఆయనకు వినతిపత్రం అందజేశారు. సీఎం జగన్ విధ్వంసక పాలనకు చరమగీతం పాడాలని, రానున్నది టీడీపీ ప్రభుత్వమేనని, మీ అందరి ఆశీస్సులు కావాలని నారా లోకేష్ కావాలని కోరారు. పెద్దారికట్ల నుంచి చిన్నారికట్ల వరకు ఉత్సాహంగా పాదయాత్ర సాగింది. చిన్నారికట్లలో టీడీపీ నాయకులు బరిగే బాలయ్య ఇటీవల అనారోగ్యానికి గురై మంచం పట్టారు. ఆయనకు ఆర్థిక సాయం అందించాలని మాజీ ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి నారా లోకేష్‌కు విన్నవించుకున్నారు. ఆయనను కలిసేందుకు వీలులేకపోవడంతో పోతవరం క్యాంపు ఆఫీసు దగ్గరకు తీసుకురావాలని నారా లోకేష్ తెలిపినట్లు చెప్పారు. కుంచేపల్లికి చెందిన మహిళలు తొలుత కోలాటం నిర్వహించారు.



కేరళకు చెందిన వాయిద్య కళాకారులు డప్పు వాయిద్యాలతో ఎంతో ఆకట్టుకున్నారు. చిన్నారికట్ల గ్రామంతో పాటు చిన్నారికట్ల జంక్షన్ నుంచి పొదిలి మండలంలోని కంభాలపాడు మీదుగా పోతవరం వరకు పాదయాత్ర సాగింది. వర్షం పడుతున్నా టీడీపీ కార్యకర్తలు, నాయకులు లెక్కచేయకుండా లోకేష్ వెంట పాదయాత్రలో పాల్గొన్నారు. తొలుత పెద్దారికట్లలో లోకేష్‌కు మండల నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. తొలుత మహిళలు గుమ్మడికాయలతో హారతులు ఇచ్చారు. మాజీ ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి పెద్దారికట్ల నుంచి వీల్‌చైర్‌మీద కూర్చొని లోకేష్ పాదయాత్రలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగు యువత కార్యదర్శి కామసాని రామిరెడ్డి, ఎంపీపీ మోరబోయిన బాబురావు, ఏఎంసీ మాజీ చైర్మన్ చప్పిడి రామలింగయ్య, వెలుగొండ ఆలయ మాజీ చైర్మన్ కుందురు కాశిరెడ్డి, నాయకులు తాతిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, కే.నరసింహారావు, కే.సాల్మన్, సర్పంచ్ పెరికె సుఖదేవ్, నాయకులు శ్రీనివాసరెడ్డి, కృష్ణారెడ్డి, పొదిలి మండల టీడీపీ కన్వీనర్ మీగడ ఓబులరెడ్డి, తర్లుపాడు కన్వీనర్ చిన్నపరెడ్డి, పొదిలి మాజీ సర్పంచ్ స్వర్ణ గీత, కాటూరి నారాయణప్రతాప్, కందుల రామిరెడ్డి, శామంతపూడి నాగేశ్వరరావు, మార్కాపుం, పొదిలి, తర్లుపాడు, కొనకనమిట్ల మండలాల నుంచి నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పుట్టపర్తి ఎమ్మెల్యే ఆస్తుల వేలం!

## - సంస్థ ఎక్కడికి పారిపోలేదు: ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి

## - దుద్దుకుంట దోపిడీపై సిబిఐ విచారణ జరపాలి :మాజీమంత్రి పల్లె

**శ్రీసత్యసాయిజిల్లా, జులై 21, ప్రభాతవార్త ప్రతినిధి:** పుట్టపర్తి నియోజకవర్గ శాసన సభ్యులు దుద్దుకుంట శ్రీధర్ రెడ్డికి సంబంధించిన ఆస్తులను వేలం వేస్తున్నట్లు కెనర బ్యాంక్ సికింద్రబాద్ శాఖ వారు ప్రకటన ఇవ్వడంతో ఒక్కసారిగా పుట్టపర్తిలో హాల్‌చల్ మొదలైంది. ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి బ్యాంకులకు ఎగనామం పెడుతున్నారంటూ సర్వత్రా ప్రచారం ముమ్మరం కావడంతో అటు రాజకీయ వర్గాల్లోను, ఇటు సామాజిక మాధ్యమాల్లో పెను దుమారం రేగుతోంది. కెనరా బ్యాంకు వారి వద్ద ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి హామీ దారుగా ఉండి మైసర్స్ ఏఎస్ఆర్ఇంజనీరింగ్అండ్ ప్రాజెక్ట్ లిమిటెడ్ (ప్రస్తుతం మైసర్స్ సాయి సుధీర్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్స్ లిమిటెడ్) పేరుతో తీసుకున్న రుణాలు ఏప్రిల్ 30వ తేది నాటికి రూ.908.20 కోట్ల వరకు చెల్లించాలని, సదరు మొత్తానికి సంబంధించి కిస్తులను సకాలంలో చెల్లించకపోవడంతో ఆగస్టు 18వ తేదిన ఆయన ఆస్తులను వేలం వేస్తున్నట్లు ఈ నెల 2వ తేదిన జారీచేసిన ప్రకటనలో పేర్కొంది. ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డికి సంబంధించిన ఆస్తులలో తెలంగాణ రాష్ట్రంలోని మెడ్చల్, గండిపేట, మణికొండ, కర్నూలు, జిల్లాలోని దిన్నదేవర పాటు, అనంతపురం నగరాలలో ఉన్న స్థలాలు, క క ్క ల ప ల్లి స వీ ప ం ల ో ని భూమి,రాయదుర్గంనియోజకవర్గంలోని గ్రామదట్ల, టి.వీరాపురం గ్రామల పరిధిలో ఉన్న భూములు, కర్ణాటక రాష్ట్రంలోని బెంగుళూరు సమీపంలో ఉన్న యలహంక వద్ద సైట్లు, కొడిగినహళ్ళి విరూపాక్షపురం వద్ద ఉన్న స్థలాలు, హుబ్లీ సమీపంలోని ఉన్న ఆస్తులను వేలం వేయనున్నట్లు సదరుప్రకనటలో తెలియజేశారు. దీంతో ఇదే అదునుగా ప్రతిపక్ష పార్టీలతో పాటు, సొంత పార్టీ నుండి టికెట్‌ను ఆశిస్తున్న వారు కూడా తమదైన శైలిలో ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి తీరును సామాజిక మాధ్యమాలలో ఎండగడుతూ హాట్‌టాపిక్‌గా మార్చారు. ఎక్కడ చూసినా ఈ అంశంపైనే చర్చోపచర్చలు సాగుతుండడంతో శుక్రవారం ఎమ్మెల్యేనే స్వయంగా మీడియా ముందుకు వచ్చి వివరణ ఇవ్వడం జరిగింది. తమ కంపెనీ అంచెలంచెలుగా పెరిగి ఉన్నత స్థాయికి చేరుకుందన్నారు. తమ వ్యాపార సంబంధాలు కెనరా బ్యాంకుతో రెండు దశాబ్దాలుగా ముడిపడి ఉన్నాయని, ఇప్పటి దాకా జరిగిన పరపతి వ్యవహారాల్లో రూ.375 కోట్లు బ్యాంకుకు చెల్లింపులు చేశామన్నారు. తమ కంపెనీ వివిధ రాష్ట్రాల్లో ప్రగతి పనులు కొనసాగిస్తోందని, ప్రత్యేకించి తమ కంపెనీ ప్రభుత్వం కల్పించే మౌలిక సదుపాయాల కల్పనకు సంబంధించిన పనులు మాత్రమే చేపడుతోందన్నారు. సుమారు 1500 కోట్ల పైచిలుకు పనులు ఇప్పటికీ వివిద రాష్ట్రాల్లో కొనసాగుతున్నాయన్నారు. అయితే గత రెండేళ్ళుగా వివిధ రాష్ట్రాల్లో ప్రభుత్వాలు మారిన సందర్భంలో తమ కంపెనీ చేపట్టిన పనులకు ప్రభుత్వ పరంగా చెల్లించాల్సిన పెండింగ్ బిల్లులు దాదాపు రూ.350 కోట్లవరకు నిలువ ఉన్నాయన్నారు. పెండింగ్ బిల్లులు కనుక సకాలంలో మంజూరై ఉంటే బ్యాంకులకు చెల్లించాల్సిన బకాయిలను సకాలంలో చెల్లించి ఉండేవారమని ఆయన తెలియజేశారు. 2014లో తాము హిందూపురం పార్లమెంట్ సభ్యునిగా పోటీ చేసినప్పుడు ఎఎస్ఆర్ ఇంజనీరింగ్ సంస్థ నుండి వైదొలిగానన్నారు. తదుపరి తమ కుటుంబ సభ్యులకు తన సంస్థ నిర్వహణ బాధ్యతలను అప్పగించానన్నారు. వాస్తవంగా వ్యాపార రంగంలో ఒడిదుడుకులు సహజమేనని, గతంలో కూడా ఇలాంటి వాటిని చవిచూశానన్నారు.చెల్లింపులో జాప్యం జరిగిందే తప్ప బ్యాంకుల రుణాల ఎగవేత అనే అంశమే ఉత్పన్నం కాదన్నారు. కాగా, ఈ విషయమై స్పందించిన తెలుగుదేశం పార్టీ పుట్టపర్తి నియోజకవర్గ ఇన్‌చార్జ్, మాజీమంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ, ఎమ్మెల్యే దుద్దుకుంట స్థిరాస్తులు రూ.50 కోట్ల మేర ఉండవచ్చని, అలాంటప్పుడు కెనరా బ్యాంకు రూ.908 కోట్ల రుణాన్ని ఎలా మంజూరుచేసిందని ప్రశ్నించారు. తన భార్య, తండ్రితో సాయి సుధీర్ కన్స్ట్రక్షన్స్ పేరుతో ఒక సంస్థను ఏర్పాటుచేసుకొని జగన్ బినామీ అంటూ కోట్లకు ఎగనామం పెట్టడానికి ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. బ్యాంకులకు టోకరా వేసి విదేశాలకు పరారైన విజయ్‌మాల్యా, నీరవ్‌మోడి,లలిత్ మోడిలు గుర్తుకు వచ్చేలా ఎమ్మెల్యే వ్యవహారం ఉందని, లోకేష్ తన పాదయాత్రలో ఓడిసి బహిరంగ సభలో మాట్లాడుతూ, దుద్దుకుంట కాదు, దోపిడి కుంట శ్రీధర్ రెడ్డి అంటూ ఎండగట్టిన వైనాన్ని ఆయన గుర్తు చేశారు. పుట్టపర్తిలో బిల్డర్లు, రియల్ ఎస్టేట్ వ్యాపారులను బెదిరించి జలగలా పీడించి పీల్చిపిప్పి చేస్తున్నారని, లక్షలకు లక్షలు దోచుకుంటున్నట్లు ఆరోపించారు. మున్సిపాలిటీ పరిధిలో బీడుపల్లి మల్లికార్జున రెడ్డికి చెందిన 46 ఎకరాలను కొనుగోలు చేసిన ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి చెల్లని చెక్కులు ఇచ్చి మోసం చేశాడన్నారు. బ్యాంకులు సామాన్యునికి రూ.10 వేల రుణం ఇవ్వాలంటే సవాలక్ష నిబంధనలు పెడతాయని, ఇన్నికోట్లను దుద్దుకుంటకు ఎలా ఇచ్చారని ప్రశ్నించారు. జగన్ బినామీగా ఆయన చెప్పుకుంటున్నాడని, దీనిపై ముఖ్యమంత్రి స్పందించాలన్నారు. ఇంకా ఎన్ని కోట్లకు కుచ్చుటోపి పెడతాడో తెలియదని, సిబిఐతో కానీ, సిట్టింగ్ జడ్జితో కానీ విచారణ చేయించాలని డిమాండ్ చేశారు.



# మహిళా రక్షణ కార్యదర్శులకు సివిల్ పోలీసు విధులు కేటాయించవద్దు

## - డిజిపి రాజేంద్రనాథ్‌రెడ్డి

**విజయవాడ,జూలై21,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర వ్యాప్తంగా గ్రామ/వార్డు సచివాలయాల పరిధిలో పనిచేస్తున్న మహిళా రక్షణ కార్యదర్శులు(విమెన్‌పోలీస్‌లు)కు సివిల్ పోలీసు విధులకు వినియోగించవద్దని ఏపీ డీజీపీ కసిరెడ్డి రాజేంద్రనాథ్‌రెడ్డి ఆదేశాలు జారీ చేసారు.వీరిని పోలీసు శాఖలో బందోబస్త్,రిసెప్షన్.శాంతి భద్రతలు వంటి అంశాలకు వినియోగించ వద్దంటూ ఆదేశాలు ఇచ్చారు. మహిళా పోలీసులను తరచు పోలీస్ స్టేషన్లుకు పిలిపించడం వంటి చర్యలు ఎట్టి పరిస్థితుల్లో తీసుకోవద్దని పోలీస్ అధికారులు ఎవరైనా మహిళా పోలీసులను వినియోగించినట్లు అయితే వారిపై కఠిన చర్యలు తప్పవని డీజీపీ స్పష్టం చేసారు.అన్ని జిల్లాల పోలీసు కమీషనర్లు,రెంజ్ డీఐజీలకు,ఎస్పీలకు డీజీపీ రాజేంద్రనాద్ ఆదేశాలు జారీ చేసారు. సచివాలయాల పరిధిలో గ్రామీణ మహిళల పరిష్కరం కోసం ప్రభుత్వం మహిళా రక్షణ కార్యదర్శులను ఏర్పాటు చేసింది.బెల్టు షాపుల నియంత్రణ,మహిళాపై దాడులు జరిగిన సందర్భంలో వారికి అండగా నిలిచి విషయం పోలీసుల దృష్టికి తీసుకుని వెళ్ళడం మహిళా రక్షణ కార్యదర్శుల విధి.వారిని సివిల్ పోలీసు విధులకు వినియోగిస్తున్నారని ఆరోపణలు వస్తున్న నేపథ్యంలో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందన్నారు.ఈ అంశంపై ఏపీ హైకోర్టులో విచారణ జరుగుతుంది.రాష్ట్రంలో మహిళలకు వ్యతిరేకంగా జరిగే నేరాలను నియంత్రించే విషయాలు మోహమాటలు వద్దన్నారు. రాజీయాల కతీతంగా సామాజిక మాధ్యమాల్లో మహిళలపై ట్రోల్ చేసేవారిని క్షమించేది లేదన్నారు.ఈ విషయంలో అవగాహన రాహి త్యంతో పోలీసులపై విమర్శలు చేస్తున్నారని గమనించండి. ప్రతి ఆరోపణపై స్పందించి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

# ఎమ్మెల్యే కడుబండి తీరు బాగోలేదు

## మరో సారి బయటపడ్డ అసమ్మతి

## మంత్రి బొత్స చొరవతో సమావేశం రద్దు

**విజయనగరం, జూలై 21 ప్రభాతవార్త :** విజయనగరం జిల్లా ఎస్.కోట ఎంఎల్ఎ కడుబండి శ్రీనివాసరావు పై మరో సారి అసమ్మతి సెగరేగింది . ఎంఎల్ఎ కడుబండి తీరు బాగోలేదని ఆయనతో అమీతుమీ తేల్చుకుందామంటూ శుక్రవారం ఎస్.కోటలోని ఎరుకమ్మ పేరంటారు కళ్యాణమండపంలో ఎస్.కోట నియోజక వర్గంలో ఉన్న ఐదు మండలాల నుంచి సైఉమారు రెండు వేల మంది తో ఎంఎల్‌సి ఇందుకూరి రఘురాజు వర్గీయులు భారీ ఎత్తున సమావేశం నిర్వహించారు. ఎస్.కోట ఎంపీపీ సోమేశ్వరరావు, జెడ్పిటిసి వెంకటలక్ష్మి, వైస్ ఎంపీపీ సుధారాజుల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సమావేశంలో పలువురు సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, పలువురు నాయకులు, కార్యకర్తలు మాట్లాడుతూ గత రెండేళ్లుగా ఎంఎల్ఎ కడుబండి తరీఉ బాగోలేదని పార్టీ కార్యక్రమాలు నిర్వహించేటపుడు కనీసం స్థానిక ప్రజా ప్రతినిదులను పిలవడం లేదని , ప్రోటోకాల్ పాటించడం లేదని,ఎంఎల్ఎలకు నచ్చిన విధంగా పార్టీ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని ఆరోపించారు. మండల పార్టీ అద్యక్షులను , మండల జెసిఎస్‌లను నియమించడంలో ఎంఎల్ఎ కడుబండి పక్షపాతం చూపిస్తున్నారని,గతంలో మండల జెసిఎస్‌గా నియమించిన వశి గ్రామానికి చెందిన వైసిపి సీనియన్ నాయకులు వెంకటరావును అకస్మాత్తుగా పదవి నుంచి తప్పించారని ఎంఎల్ఎకు అనుకూలంగా ఉన్న వ్యక్తులకు పదవులను అప్పగించడం ఎంత వరకు సమంజసమని పలువురు నాయకులు ప్రశ్నించారు. ఎంఎల్ఎ కడుబండి కి వ్యతిరేకంగా ఉన్న వ్యక్తుల పదవులను తొలగిస్తున్నారని అలాగే ఎస్.కోట మండలంలో ఎంఎల్ఎకు వ్యతిరేకంగా ఉన్న అధికారులను కింది స్థాయి సిబ్బందిని కూడా బదిలీ చేయిస్తున్నారని వారు ఆరోపించారు. గత ఎన్నికల్లో ఎంఎల్ఎ కడుబండిని గెలిపించేందుకు అహర్నిశలు కృషి చేసామని, గెలిచిన తర్వాత ఎంఎల్ఎ రఘురాజు వర్గమంటూ తమను ఎంఎల్ఎ చిన్న చూపు చూస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి ఎంఎల్ఎ ఉంటే రానున్న ఎన్నికల్లో పార్టీ ఓటమి చెందుతుందని వారు మండిపడ్డారు. ఎంఎల్ఎ కడుబండిపై ఎంఎల్‌సి రఘురాజు వర్గీయులు అసమ్మతి సెగ, సమావేశం నిర్వహిస్తున్నారనే విషయం మంత్రి బొత్స సత్యనారాయణ తెలియడంతో వెంటనే ఎంఎల్‌సి రఘురాజు మంత్రి బొత్స ఫోన్ చేసి సమావేశాన్ని రద్దు చేయాలని రెండు రోజుల్లో సమస్యను పరిష్కరిస్తానని చెప్పడంతో ఎంఎల్‌సి రఘురాజు వెంటనే సమావేశం జరుగుతున్న ప్రదేశానికి వచ్చారు. మంత్రి బొత్సపై తమకు పూర్తి నమ్మకం ఉందని అందువల్ల సమావేశాన్ని రద్దు చేయాలని రఘురాజు పార్టీ శ్రేణులను కోరారు. దీంతో సమావేశాన్ని రద్దు చేశారు. మొత్తం మీద ఎంఎల్ఎ కడుబండిపై అసమ్మతి సెగ రోజురోజుక ఎరుగుతున్నది. ఇదే కొనసాగితే రానున్న ఎన్నికల్లో ఎస్.కోట నియోజకవర్గంలో వైసిపి పార్టీకి గట్టి ఎదురుదెబ్బ తగిలే అవకాశం లేకపోలేదని అప్పుడే పలువురు నుంచి అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.



మాట్లాడుతున్న ఎమ్మెల్సీ రఘురాజు

# పవన్‌పై కేసు బుద్ధిలేని, నీతిమాలిన చర్య: చంద్రబాబు

**అమరావతి, జూలై 21, ప్రభాతవార్త ప్రతినిధి:** తప్పులు చేస్తున్న తప్పుడు ప్రభుత్వాన్ని ప్రశ్నించటం కూడ నేరం అనే పరిస్థితి రాష్ట్రంలో నెలకొందని, 'జనసేన' అధ్యక్షుడు పవన్‌కళ్యాణ్‌పై జగన్ ప్రభుత్వం పరువునష్టం కేసు పెట్టటం బుద్ధిలేని, నీతిమాలిన చర్యల అని తెదేపా జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు విమర్శించారు.. ఈమేరకు ఆయన ట్వీట్ చేశారు.. ప్రజలు తమ సమస్యలను ప్రస్తావిస్తే దాడులు,రాజకీయ పక్షాలు ప్రశ్నిస్తే కేసులు అనేది ఈ రాక్షస ప్రభుత్వం విధానం అయ్యిందన్నారు.. ప్రభుత్వం అంటే జవాబుదారీగా ఉండాలని, ఈ అణచివేత ధోరణిని మానుకోవాలన్నారు.. నిబంధనలకు వ్యతిరేకంగా ప్రజల వ్యక్తిగత వివరాలను వాలంటీర్ల ద్వారా సేకరించటాన్ని పవన్‌కళ్యాణ్ ప్రశ్నిస్తే కేసు పెడతారా? అని ప్రశ్నించారు.. ప్రజల వ్యక్తిగత వివరాలు, కుటుంబ వ్యవహారాలపై ప్రభుత్వం సమాచారం సేకరించటమే తప్పుఅని, పైగా దాన్ని దుర్వినియోగం చేయటం నీచాతినీచమని అన్నారు.. కేసు పెట్టాల్సివస్తే ప్రభుత్వ వ్యవస్థలను దుర్వినియోగం చేస్తున్న సిఎం జగన్‌పై ముందు కేసు పెట్టి విచారణ జరపాలన్నారు.. ఈ ప్రభుత్వం పరువు గురించి మాట్లాడటమే, పెద్ద జోక్ అన్నారు. 4 ఏళ్ల మీ దిక్కుమాలిన పాలనలో రాష్ట్రపరువు, ప్రతిష్ట ఎప్పుడో మంటగలిశాయన్నారు. రోజులో 24 గంటలూ ప్రజల గొంతు ఎలా నొక్కాలి. అనే అరాచకపు ఆలోచనలు పక్కనపెట్టి, రాష్ట్రంలో ఉన్న సమస్యలపై దృష్టిపెట్టండని, ప్రశ్నించిన వారిపై కేసులు, వ్యక్తిగత దాడి, మీ ప్రభుత్వ పాపాలను దాచిపెట్టలేవని పేర్కొన్నారు. ప్రభుత్వానికి ధైర్యం ఉంటే సమాధానం చెప్పాలని చంద్రబాబు పేర్కొన్నారు.



# హైకోర్టు మార్పు అంశంపై ఎలాంటి ప్రతిపాదన లేదని స్పష్టం చేసిన కేంద్రం

**విజయవాడ, జూలై 21, ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో హైకోర్టు మార్పు అంశంపై ఏలాంటి ప్రతిపాదన లేదని కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేసింది.ఆంధ్రప్రదేశ్ హైకోర్టును అమరావతి నుండి కర్నూలుకు మార్చాలనే ప్రతిపాదన కేంద్ర ప్రభుత్వానికి ఏదైనా అభ్యర్థన వచ్చిందా? ,వచ్చి ఉంటే సంబంధిత వివరాలు తెలిపాలని పార్లమెంటులో వైఎస్సార్సీపీ ఎంపీ తలారి రంగయ్య ప్రశ్నించారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి ఫిబ్రవరి 2020లో హైకోర్టును అమరావతి నుండి కర్నూలుకు మార్చాలని ప్రతిపాదించారు. హైకోర్టు బదిలీపై సంబంధిత హైకోర్టుతో సంప్రదించి రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయిస్తుంది. రాష్ట్ర హైకోర్టు నిర్వహణకు అయ్యే ఖర్చును ప్రభుత్వమే భరించాల్సి ఉంటుంది.సంబంధిత హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి కోర్టు రోజు వారి పరిపాలనను నిర్వహించే బాధ్యతను కలిగి ఉంటారు. హైకోర్టును కర్నూలుకు మార్చడంపై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం, హైకోర్టు రెండు తమ అభిప్రాయాన్ని రూపొందించి, పూర్తి ప్రతిపాదనను భారత ప్రభుత్వానికి సమర్పించాల్సి ఉంది.ఆ దిశలో ప్రతిపాదన కేంద్రం దృష్టిలో ఉండా అని ఎంపీ తలారి రంగయ్య కేంద్రాన్ని ప్రశ్నించారు.ఇందుకు కేంద్ర న్యాయశాఖా మంత్రి అర్జున్‌రామ్ మేఘవాల్ సమాధానం ఇచ్చారు.ఏపీలో శాసన రాజధానిని కర్నూల్‌లో ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఇందుకు సంబంధించిన బిల్లును అసెంబ్లీలో ఆమోదించింది.అయితే తరువాత ఉపసంహరించుకంది. సాంకేతికంగాను, న్యాయపరమైన అంశాలు లేకుండా తిరిగి బిల్లును ప్రవేశపెట్టాలని తీర్మానించింది.

# మణిపూర్ ఘటన తీవ్ర ఆవేదనకు గురిచేసింది

## రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ సునీతా లక్ష్మారెడ్డి ట్వీట్



రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ సునీతా లక్ష్మారెడ్డి

**హైదరాబాద్ (బేగంపేట) జులై 21, ప్రభాతవార్త:** మణిపూర్‌లో ఇద్దరు గిరిజన మహిళలను వివస్త్రలను చేసి ఊరేగించిన దుర్ఘటన తనను తీవ్రంగా కలచి వేసిందని, రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ సునీతా లక్ష్మారెడ్డి అన్నారు. ఇలాంటి దుర్ఘటనతో యావత్ భారతావని సిగ్గుతో తలదించు కుందని ఆవేదన వ్యక్తం చేసారు. ఈ మేరకు సునీతా లక్ష్మారెడ్డి ట్వీట్ చేసారు. అటువంటి ఘట నలు చోటుచేసుకోకుండా కేంద్ర ప్రభుత్వం, మణిపూర్ రాష్ట్ర ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని ఆమె కోరారు. మానవత్వానికి ఇదొక మాయని మచ్చగా మిగిలిపోతుందని ఆవేదన వ్యక్తం చేసారు. మణిపూర్‌లో ఇద్దరు గిరిజన మహిళలపై జరిగిన ఘటన అమానుషమని, చాలా బాధాకరమని ఇది తనను తీవ్రంగా కలచి వేసిందన్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కేంద్రం, మణిపూర్ రాష్ట్ర ప్రభుత్వాలు దుర్గార్గులను కఠినంగా శిక్షించాలని, మహిళలకు న్యాయం జరిగేలా చూడాలని వారికి అండగా ఉంటాయని తాను ఆశిస్తున్నానంటూ ఆవేదనతో ఆమె ట్వీట్ చేసారు.

# మహిళలకు భద్రత కల్పించని మోడీ, అమిత్‌షా రాజీనామా చేయాలి

## నిర్మలా సీతారామన్, స్మృతిఇరానీ ఎందుకు పెదవి విప్పరు?

## మోడీ దిష్టిబొమ్మను దగ్ధం చేసి నిరసనలు తెలిపిన కాంగ్రెస్ మహిళా నేతలు

**హైదరాబాద్, జులై 21, ప్రభాతవార్త:** మణిపూర్‌లో గిరిజన మహిళలకు భద్రత కల్పించని దేశప్రధాని నరేంద్రమోడి హోం మంత్రి అమిత్‌షా ఇద్దరు నైతిక బాధ్యత వహించి వారి పదవులకు రాజీనామచేయాలని తెలంగాణ ప్రదేశ్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మొగిలి సునీతరావు డిమాండ్‌చేశారు. జాతీయ మహిళా కాంగ్రెస్ పిలుపు మేరకు శుక్రవారం రాష్ట్రవ్యాప్తంగా మహిళా కాంగ్రెస్ శ్రేణులు నిరసనలు చేశారు. తెలంగాణ ప్రదేశ్ కాంగెస్ మహిళా రాష్ట్ర అధ్యక్షురాలు మొగిలి సునీతరావు ముదిరాజ్ జెఎన్‌టియు చౌరస్తా, మెట్టిగూడలో నిరసనలో పాల్గొని భారత ప్రధానమంత్రి నరేంద్రమోడి దిష్టిబొమ్మను దగ్ధం చేసింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విదేశిపర్యటలపై ప్రధానమంత్రి హోం మంత్రి చూపుతున్న శ్రద్ద మహిళల రక్షణ విషయంలో చూపడం లేదని ఆరోపించారు. బిజెపి ప్రభుత్వం ఏర్పాటై నాటి నుంచి మహిళలపై దాడులు పెరిగాయని అన్నారు. ఉత్తరప్రదేశ్ 'ఉన్నావ్' సంఘ టనలో అక్కడి బిజెపి ఎమ్మెల్యే రేప్ చేసి ఆమె తండ్రికూడా చంపి చివరకు ఆమెను కూడా చంపినారని అర్ధరాత్రి పోలీసులు గుట్టుచప్పుడు కాకుండా ఆమెకు దహనసంస్కారాలు చేశారని గుర్తు చేశారు. దళిత, గిరిజన, బలహీన వర్గాల మహిళలపై దాడులు పెరిగాయని ఇవి అన్ని కూడా బిజెపి సంఘ్ పరివార్ అనుయాయులు చేసినవేనని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. స్మృతిఇరాని నిర్మాల సీతారామ్ వంటి కేంద్రమంత్రులు కూడా ఈ సంఘటనలో పెదవి విప్పడంలేదని వీరికి దళిత గిరిజన వెనుకబడిన మహిళలు అంటే లక్ష్యంలేదని దుయ్యబట్టారు. బిజెపి పాలిత రాష్ట్రాలలో అసలు శాంతి భద్రలు లేకుండా పోయిందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. మహిళలు అక్కడ అరచేతిలో ప్రాణం పెట్టుకొని బ్రతుకుతున్నారని ఆమె చెప్పారు. మణిపూర్‌లో గిరిజన కుకి తెగను నిర్మూలించడానికి గుజరాత్ తరహాదాడులు పథకం ప్రకారం జరుగుతున్నాయని ఆమె చెప్పారు. బిజెపికి మహిళలు అంటే విలువలేదని చట్టసభల్లో 33శాతం రిజర్వేషన్ సవరణ కూడా చేయడంలేదని ఆమె విమర్శలు చేశారు. మహిళా రెజలర్స్ లైంగిక వేధింపుల విషయంలో కూడా బిజెపి ప్రభుత్వం మౌనంగా వుందని కానీ వార మన్‌కీబాత్ వినడానికి నరేంద్రమోడికి సమయం దొరకడం లేదని ఆమె ఆరోపించారు.



# హాయత్‌నగర్ వరకు మెట్రో రైలును పొడిగించండి

## ఎంపి కోమటిరెడ్డి వెంకటరెడ్డి సిఎం కెసిఆర్‌కు లేఖ

**హైదరాబాద్, జులై 21, ప్రభాతవార్త :** ఎల్బీనగర్ నుంచి హాయత్‌నగర్ వరకు మెట్రో రైలును పొడిగింపుకు చొరవతీసుకోవాలని తెలంగాణ సిఎం చంద్రశేఖర్‌రావుకు భువనగిరి ఎంపి కోమటిరెడ్డి వెంకటరెడ్డి లేఖరాశారు. హైదరాబాద్ నగరం హాయత్‌నగర్‌వైపు విస్తరిస్తున్నది. చాలా మంది హాయత్‌నగర్ నుంచి కష్టపడుతూ ఎల్బీ నగర్ వెళ్ళి మెట్రోను ఎక్కుతున్నారు, సాధారణ ప్రజలకు మరియు ఉద్యోగులకు ఇది చాలా అసౌకర్యంగా వుంది. ఈ లైన్ పొడిగించడానికి రాష్ట్రప్రభుత్వం కేంద్రప్రభుత్వంకు ప్రతిపాదనలు వెంటనే పంపాలి. మెట్రో సౌకర్యం లేకపోవడంతో వాహనాల రద్దీపెరిగి ట్రాఫిక్ సమస్యలు కూడా తలెత్తుతున్నాయి.
పైగా హైదరాబాద్ లో రోడ్లుకూడా సరిగా లేవు అని ఆయన సలహాలు విమర్శలతో కూడిన లేఖను కెసిఆర్‌కు రాశారు. ఈ 65 జాతీయరహదారి మార్గంను కేంద్రప్రభుత్వం ఆరులైన రోడ్డుగా మార్చుతున్నది, ఇంకా రానున్నరోజులలో ట్రాఫిక్ పెరుగుతుంది. మెట్రో విస్తరణ చేస్తే సొంతవాహానాల వాడకం కూడా తగ్గుతుంది. మెట్రో విస్తరణ కోసం కేంద్ర గృహనిర్మాణ శాఖ పట్టణ వ్యవహారాల మంత్రి హార్దీష్‌కు గతంలో కూడా లేఖలు రాశాను. ఆ లేఖకు ఢిల్లీ నుంచి వచ్చిన ప్రత్యుత్తర స్పందన కూడా మీకు పంపుతున్నాను. ఈ విషయంలో వీలైనంత తొందరగా స్పందించగలరు.

# సహాయక చర్యల్లో కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొనండి

## టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి పిలుపు

**హైదరాబాద్, జులై 21, ప్రభాతవార్త :** వరదల సమయంలో కాంగ్రెస్ నేతలు కార్యకర్తలు సహాయక చర్యలలో పాల్గొనాలని టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి పిలుపునిచ్చారు. గత నాలుగు రోజులుగా రాష్ట్రంలో భారీ వర్షాలు కురుస్తున్నాయని వాగులు, వంకలు, నదులు పొంగి పొర్లుతున్నాయని ఈ సమయంలో కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు ప్రజలకు అండగా నిలువాలని ఆయన కోరారు. ప్రజల వరద కష్టాలను పాలుపంచుకొని వారికి స్వాంతన కలిగించాలని ఆయన కోరారు. భారీ వర్షాల కారణంగాహైదరాబాద్ నగరంతో పాటు రాష్ట్రవ్యాప్తంగాలోతట్టు ప్రాంతాలు జలమయం అయి ప్రజలు ఇబ్బంది పడుతున్నారని ఆయన పేర్కొన్నారు. ఇళ్లలోకి నీరు చేంరి వరద ముంపుకు గురై కనీస అవసరాలు తీర్చుకోలేని స్థాయిలో ప్రజలు ఉన్నారని ఆయనతెలిపారు. పసిపిల్లకు పాలు ఆయారం ఇవ్వలేని దుర్భల పరిస్థితులు తెలంగాణలో వరదల వల్ల తలెత్తినదని కాంగ్రెస్ కార్యకర్తలు వెంటనే స్పందించి వారి ఆదుకోవాలని ఆయన కోరారు.

# సిఎం వెల్లడించిన ఖాళీలకు టిఆర్‌టి ప్రకటించాలి

## రాష్ట్ర బిఎడ్, డిఎడ్ అభ్యర్థుల సంఘం

**హైదరాబాద్, జులై 21, ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి కె చంద్రశేఖరరావు వెల్లడించిన ఖాళీలకు టీచర్ రిక్రూట్‌మెంట్ టెస్ట్(టీఆర్‌టీ)ని ప్రకటించాలని తెలంగాణ బీఎడ్, డీఎడ్ అభ్యర్థుల సంఘం డిమాండ్ చేసింది. గత సంవతస్రం అసెంబ్లీలో 80వేల ఉద్యోగాలను భర్తీ చేస్తామని.. అందులో 15వేల టీచర్ ఉన్నాయని ముఖ్యమంత్రి వెల్లడించారని సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రావుల రాంమోహన్‌రెడ్డి తెలిపారు. ఆర్థిక శాఖకి 9370 ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉన్నాయని విద్యాశాఖ నివేదికను ఇచ్చారని తెలిపారు. టెట్ పరీక్షను నిర్వహించి.. టీఆర్‌టీ ప్రకటన ఇస్తామని సంవత్సర కాలంగా ఊరిస్తూ ఇపుడు మళ్లీ హేతుబద్ధీకరణ పేరుతో టీచర్ పోస్టులు తగ్గిస్తే ఆందోళన చేయక తప్పదని.. మరోసారి డైరక్టరేట్ ముట్టడి చేస్తామని వారు హెచ్చరించారు. టెట్ ప్రకటన త్వరగా జారీ చేసి గత క్లియర్ వెకెన్సీలకు ఆర్థిక శాఖ అనుమతి ఇచ్చి టీఆర్‌టీ నోటిఫికేషన్‌ను జారీ చేయాలని డిమాండ్ చేశారు. హేతుబద్దీకరణ చేయాలి అనుకుంటే టీఆర్‌టీ నోటిఫికేషన్‌ను జారీ చేశాక.. టీచర్ల బదిలీలు, ప్రమోషన్లతో సంబంధం లేకుండా ఆర్థిక శాఖ అనుమతి ఇచ్చి టీఆర్‌టీ నోటిఫికేషన్‌ను జారీ చేయాలని రాంమోహన్‌రెడ్డి డిమాండ్ చేశారు.

# మణిపూర్‌లో రాష్ట్రపతి పాలన విధించాలి

## టిపిసిసి ఆదివాసీ విభాగం రాష్ట్ర అధ్యక్షుడు బెల్లయ్యనాయక్

**హైదరాబాద్, జులై 21, ప్రభాతవార్త :** మణిపూర్‌లో గిరిజనులను లక్ష్యంగా చేసుకొని దాడులు జరుగుతున్నాయని వెంటనే అక్కడ రాష్ట్రపతి పాలన విధించి గిరిజనులకు భరోసా కల్పించాలని తెలంగాణ పిసిసిసి ఆదివాసి గిరిజన విభాగం అధ్యక్షుడు బెల్లయ్యనాయక్ డిమాండ్ చేశారు. గాంధీభవన్‌లో విలేకరులతో మాట్లాడుతూ గుజరాత్‌లో ముస్లింలను లక్ష్యంగా చేసుకొని దాడులు చేసిన తరహాలోనే మణిపూర్‌లో గిరిజనులను లక్ష్యంగా చేసుకొని దాడులు జరుగుతున్నాయని ఆయన ఆరోపించారు. గత 75రోజులుగా హింస జరుగుతున్నా పౌరులు దినమొక గండంగా బతుకుతున్నా ఎందుకు మణి పూర్‌లో రాష్ట్రపతిపాలన పెట్టడంలేదని ఆయన ప్రశ్నించారు. మోడి మణిపూర్‌లో శాంతి భద్రతలు నెలకొల్పేందుకు ప్రధాని మోడీ కనీస ప్రయత్నం చేయడంలేదని ఆరోపించారు. గిరిజన జాతులను ఆదివాసి సంస్కృతిని లేకుండా చేయాలనే లక్ష్యంగా బిజెపి దాడులు చేయిస్తుందని ఆయన ఆరోపించారు. గిరిజన హక్కులనడు కాలరాయడం కోసం కేంద్రప్రభుత్వం కుట్రచేస్తుందని అందులో భాగంగానే మహిళలు పిల్లలపై దాడులు జరుగుతున్నాయని ఆయన ఆరోపించారు. మణిపూర్‌లో మహిళలపై దాడులు వందల సంఖ్యలో జరుగుతున్నాయని ముఖ్యమంత్రి బిరేన్‌సింగ్ నిర్లజ్జగా చెబుతున్నారని ఆయన అన్నారు. మణిపూర్ కుకీ జాతులపై దాడులు చేయడం వెనుక కుట్రకోణం వుందని ఆయన అభిప్రాయ పడ్డారు. బిజెపి డబుల్ ఇంజన్ సర్కార్ మణిపూర్‌లో మహిళలపై దాడులకు పాల్పడుతుందని దేశ ప్రజల ఆర్థిక అభివృద్ధి వీరి లక్ష్యం కాదని ఆయన అన్నారు.



### గిరిజన తెగల మధ్య చిచ్చుపెతున్న బిజెపి

### భద్రాచలం కాంగ్రెస్ ఎమ్మెల్యే పోడెం వీరయ్య

బ్రిటిషు పాలకుల తరహాలో బిజెపి ప్రభుత్వం గిరిజన తెగల మధ్య చిచ్చుపెట్టి పబ్బం గడుపుకుంటుందని భద్రాచలం కాంగ్రెస్ ఎమ్మెల్యే పోడెం వీరయ్య విమర్శించారు. శుక్రవారం గాంధీ భవన్‌లో విలేకరులతో మాట్లాడుతూ భారతదేశంలో ఎన్నడూ జరగనీ రీతిలో మణిపూర్‌లో మహిళలను వివస్త్రం చేసి వూరేగించి అత్యాచారం చేయడం జరిగిందని ఆవేదన చెందారు. బ్రిటీషు కాలంలోజరిగిన సంఘటనలు ఇపుడు జరుగుతున్నాయని ఆయన అన్నారు. భద్రాచలం అభివృద్ధికి వెయ్యి కోట్లు ఇస్తామని చెప్పిన ముఖ్యమంత్రి కెసిఆర్ మాట తప్పినారని వీరయ్య ఆరోపించారు. భద్రాచలం పట్టణంను పూర్తిగా కెసిఆర్ విస్మరించారని ఆయన విమర్శలు చేశారు. కెసిఆర్‌కు చిత్తశుద్ది వుంటే భద్రాచలం సమస్యలను పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. వరద ప్రిపరేషన్ మీటింగ్ చేయకుండా మంత్రి పువ్వాడ అజయ్ భద్రాచలం వచ్చి షో చేస్తున్నాడని ఆయన ఆరోపించారు. తెలంగాణలో ఐదు గ్రామపంచాయతీలను కలపాలని సిఎం కెసిఆర్‌ను ఎన్నిసార్లు కోరినా ఫలితం లేకుండా పోయిందని ఆవేదన చెందారు.

# కాంగ్రెస్ రైతు భరోసా యాత్రకు తాత్కాలిక విరామం

**హైదరాబాద్, జులై 21, ప్రభాతవార్త :** రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా కిసాన్ కాంగ్రెస్ రైతు భరోసా యాత్రకు తాత్కాలికంగా శుక్రవారం నుంచి బ్రేక్ వేసినట్లు తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ చైర్మన్ సుంకేట అన్వేష్ రెడ్డి తెలిపారు. ఎడతెరిపి లేకుండా వర్షాలతో రాష్ట్రప్రజలు రైతులు ఇబ్బంది పడుతున్నారని ఇలాంటి సమయంలో ప్రజలకు అందుబాటులో వుండాలని కిసాన్ సెల్ కార్యకర్తలను ఆయన కోరారు. వర్షాలు పడటంతో వాగులు వంకలు పొంగి పొలాలు మునిగి అన్నదాత తీవ్ర ఇబ్బందులలో వున్నారని అందుకే రైతు భరోసాయాత్ర వర్షాలు తగ్గినాక ప్రారంభిస్తామని ఆయనతెలిపారు.

# తమిళ చిత్రాల్లో తమిళులే నటించాలి

## ఫిల్మ్ ఎంప్లాయిూస్ ఫెడరేషన్ కీలక నిర్ణయం

**హైదరాబాద్, జులై 21, ప్రభాతవార్త:** చిత్ర పరిశ్రమకు సంబంధించి ఫిల్మ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ ఆఫ్ సౌత్ ఇండియా (ఎఫ్ఇఎఫ్ఎస్ఐ) కీలక నిర్ణయం తీసుకుంది. ఇక నుండి తమిళ చిత్రాలోలన కేవలం తమిళులకు చెందిన నటీనటులు, చివరకు సాంకేతిక నిపుణులు కూడా తమిళులే ఉండాలని శుక్రవారం దీనికి సంబంధించి ఫిల్మ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ అధ్యక్షులు ఆర్కే సెల్వమణి ఆదేశాలు జారీ చేశారు. అంతేకాకుండా వీటిని ఉల్లంఘిస్తే క్రమశిక్షణా చర్యలు కూడా తీసుకుంటామని హెచ్చరించారు. అంతేకాకుండా అత్యవసర పరిస్థితుల్లో మినహా సినిమాలన్నింటిని పూర్తిగా తమిళనాడులోనే చిత్రీకరించాలని తేల్చిచెప్పారు.
దీంతోపాటు, షూట్ అనుకున్న సమయానికి పూర్త కాకపోతే లేదా బడ్జెట్‌కు మించి ఉంటే నిర్మాతలు తప్పనిసరిగా సంస్థకు రాత పూర్వకంగా తెలియచేయాలని ఆదేశించారు. సినిమా కథకు దర్శకుడే యజమాని అని, కాబట్టి దానికి సంబంధించిన సమస్యలకు కూడా ఆయనే బాధ్యత వహించాలని పేర్కొన్నారు. ఇతర పరిశ్రమలకు చెందిన నటీనటుల జోక్యంతో ఫిల్మ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ సభ్యులకు సినిమా అవకాశాలు రావడం లేదని, తమిళ సినిమాల షూటింగ్‌లు తమిళనాడుకు దూరమవుతున్నాయని ఈ సందర్భంగా అధ్యక్షులు వెల్లడించారు.

# వరద ప్రాంతాల ప్రజలను ఆదుకోవాలి

## జిల్లాల ఎస్‌పిలు, కమిషనర్లతో డిజిపి అంజనీకుమార్ టెలికాన్ఫరెన్స్

**హైదరాబాద్, జులై 21, ప్రభాతవార్త:** రాష్ట్రంలో మూడు రోజులుగా కురుస్తున్న వర్షాల వల్ల పలు ప్రాంతాలలో ప్రజలు ఇబ్బందులు పడుతుండడంతో వరద ప్రాంతాల కు చెందిన జిల్లాల ఎస్‌పిలు, కమిషనర్లతో డిజిపి అంజనీకుమార్ శుక్రవారం నాడు టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా డిజిపి ఆయా జిల్లాల ఎస్‌పిలు, కమిషనర్లకు కీలక ఆదేశాలు జారీ చేశారు. వరద ప్రాంతాలలో వున్న ప్రజలు ఇబ్బందులు పడకుండా స్థానిక పౌర అధికారులతో సమన్వయం చేసుకుని చర్యలు తీసుకోవాలని డిజిపి ఆదేశించారు. వరద ప్రాంతాల ప్రజలకు కావాల్సిన సహాయాన్ని అందించాలని, ఇందుకోసం ప్రణాళికా బద్దంగా ముందుకు సాగాలని ఆయన కోరారు. వ రదల గురించి ప్రజలకు సోషల్ మీడియా ద్వారా ఎప్పటికప్పుడు వివరాలు అందించాలని డిజిపి ఆదేశించారు. ఉత్తర తెలంగాణలో వరదలు ఎక్కువగా వున్నాయని, ఈ పరిస్థితుల్లో పోలీసు శాఖ నుంచి ఆయా ప్రాంతాల ప్రజలు సహాయ సహకారాలు ఆశిస్తారని, వారి ఆశలకు అనుగుణంగా పోలీసులు సమిష్టిగా పనిచేయాలని డిజిపి కోరారు. ఇటువంటి తరుణంలోనే పోలీసులు నాయకత్వ ప్రతిభను చూపి ప్రజలకు చేరువ కావాలని ఆయన ఆకాక్షించారు. భద్రాద్రి కొత్తగూడెంలో వున్న మల్టీ జోన్ ఐజి చంద్ర శేఖర్ రెడ్డితో డిజిపి మాట్లాడి అక్కడి పరిస్థితిని సమీక్షించారు.

# రాష్ట్రంలో తగ్గుతున్న విద్యుత్ వినియోగం

**హైదరాబాద్, జులై 21, ప్రభాతవార్త:** తెలంగాణలో మళ్లీ క్రమేపీ విద్యుత్ వినియోగం తగ్గుతోంది. గత రెండు రోజులుగా రాష్ట్రంలోని పలు జిల్లాల్లో ఎడతెరిపిలేకుండా కురుస్తున్న వర్షాలతో కరెంటు వాడకం తగ్గుతూ వస్తోంది. ఈ నెల 17వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా 12134 మెగావాట్ల విద్యుత్ వినియోగం జరుగగా, మర్నాడు నుండి రాష్ట్రంలో వర్షాలు కురుస్తుండటంతో అది తగ్గుతూ వచ్చింది. ఇందులో భాగంగా 18వ తేదీన 10595 మెగావాట్లకు, 19వ తేదీన 10039 మెగావాట్లకు 20వ తేదీన మరింతగా 8984 మెగావాట్లకు పడిపోయింది. కాగా ఈ నెల మొదటి వారంలో అడపాదడపా కురిసిన వర్షాలతో విద్యుత్ వినియోగం తగ్గినా, తదుపరి వార్షాలు లేక, ప్రతికూల పరిస్థితుల నేపథ్యంలో భారీగా పెరుగుతూ వచ్చింది.
ఈ నెల 1వ తేదీన 9062 మెగావాట్ల డిమాండ్ ఉండగా, అది క్రమేపీ పెరుగుతూ వస్తోంది. ఈ నెల 7వ తేదీ నాటికి 11496 మెగావాట్లు, 11 తేదీ నాటికి 11571 మెగావాట్లు, 12వ తేదీన 11979 మెగావాట్లు, 13న 12415 మెగావాట్లు, 14న 12610 మెగావాట్లు, 15న 12489 మెగావాట్లు, 16న 11895 మెగావాట్ల చొప్పున విద్యుత్ వినియోగం జరిగింది. ప్రస్తుత వానకాలం సాగుకు సంబంధించి రాష్ట్రంలో బోరు బావులపై ఆధారపడి ఎక్కువగా వ్యవసాయం సాగుతోంది. రాష్ట్ర వ్యాప్తంగా వ్యవసాయ రంగంలో 27 లక్షల బోరు బావులు ఉండగా, వీటి ద్వారా వివిధ పంటలను పండిస్తున్నారు.
ఆశించిన మేర వర్షాలు కురియకపోవడంతో రైతులు ఎక్కువగా బోరు బావులపై ఆధారపడి సాగు చేస్తున్నారు. ఈ విధంగా గృహ, వ్యవసాయ విద్యుత్ వినియోగం పెరిగింది. అయితే గత మూడు రోజులుగా రాష్ట్రంలో భారీ అనుండి అతి భారీ వర్షాలు పడుతుండటంతో మళ్లీ విద్యుత్ వినియోగం తగ్గుముఖం పట్టింది.

# నిషిద్ధ విదేశీ సిగరెట్లు అమ్ముతున్న వ్యాపారుల అరెస్టు

**హైదరాబాద్, జులై 21, ప్రభాతవార్త:** విదేశాలకు చెందిన నిషిద్ధ సిగరెట్లను అక్రమంగా అమ్ముతున్న ముగ్గురు వ్యాపారులను టాస్క్‌ఫోర్స్ పోలీసులు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా వీరి వద్ద నుంచి నాలుగు లక్షల 50 వేల రూపాయల నిషిద్ధ విదేశీ సిగరెట్లను జప్తు చేశారు. దీనికి సంబంధించిన వివరాలను టాస్క్‌ఫోర్స్ డిసిపి రాధాకిషన్ రావు శుక్రవారం మీడియాకు వెల్లడించారు. గోషామహల్‌కు చెందదిన రాజురాం కుమావత్ (29) అనే వ్యక్తి చిన్నపాటి వ్యాపారి. ఢిల్లీకి చెందిన ఒమర్ అనే వ్యక్తి ను ంచి ఇతను నిషేధించిన విదేశీ సిగరెట్లను పెద్ద ఎత్తున కొనుగోలు చేసి హైదరాబాద్‌లో తనకు పరిచయం వున్న చిన్న వ్యాపారులకు అమ్ముతుంటాడు. ఇందుకోసం గోషా మహల్‌లో ఒక చిన్నపాటి గోదామును ఏర్పాటు చేసుకున్నాడు. భారతీయ సిగరెట్లతో పోలిస్తే నిషిద్ధ విదేశీ సిగరెట్లపై పొగరాయుళ్లు మక్కువ చూపుతుంటారు. అయితే విదేశీ సిగరెట్లలో నాసీరకం పొగాకుతో పాటు మత్తు వచ్చేందుకు కొన్నిరకాల రసాయనాలను కలుపుతుండడంతో వీటిని కేంద్రంతో పాటు అన్ని రాష్ట్రాలు నిషేధించాయి.



టాస్క్‌ఫోర్స్‌కు పట్టుబడ్డ నిషిద్ధ విదేశీ సిగరెట్లు అమ్ముతున్న వ్యాపారులు

ఇదే సమయంలో అసలైన విదేశీ సిగరెట్లు అమ్మాలంటే దానికి సంబంధించి లైసెన్స్ తీసుకోవడంతో పాటే వీటికి పన్నులు చెల్లించాల్సి వుంటుంది. కానీ రాజురాం ఇవేవి పట్టించుకోకుండా నాసీరకం పొగాకుతో తయారు చేసిన నిషిద్ధ విదేశీ సిగరెట్లను తక్కువ ధరకు ఒమర్ అనే వ్యక్తి నుంచి కొనుగోలు చేసి వాటిని పాతబస్తీలోని రియాసత్ నగర్‌కు చెందిన సయ్యద్ అజీముద్దీన్ (45), న్యూ రక్షాపురం కాలనికిచెందిన మహమ్మద్ అజర్ అలీ (28) అనే ఇద్దరు చిరు వ్యాపారులకు తక్కువ ధరకు అమ్మగా వా రు వీటిని పొగరాయుళ్లకు అధిక ధరల కు అమ్మసాగారు. కాగా దీనికి పక్కా సమాచారం సేకరించిన దక్షిణ..తూర్పు మండల టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ రమేష్ నాయక్ నే తృత్వంలోని పోలీసు బృందం శుక్రవారం ఉదయం మొదట అజీముద్దీన్, అజర్ అలీ దుకాణాలపై దాడిచేయగా పెద్ద ఎత్తున నిషిద్ధ విదేశీ సిగరెట్లు దొరికాయి. వీరిని వి చారించగా రాజురాం కుమావత్ గురించి తెలిసింది. అనంతరం రాజురాం కుమావత్‌ను కూడా పట్టుకోగా అతని వద్ద కూడా భారీగా నిషిద్ధ విదేశీ సిగరెట్లు లభించాయి. దీంతో ఈ కేసులో ముగ్గురిని అరెస్టు చేసిన పోలీసులు వారి వద్ద నుంచి నాలుగు లక్షల 50 వేల రూపాయల నిషిద్ధ విదేశీ సిగరెట్లను జప్తు చేశారు. పట్టుబడ్డ నిందితు లను తదుపరి విచారణ నిమిత్తం కంచన్‌బాగ్ పోలీసులకు అప్పగించారు.

# కారుణ్య నియామకాల భర్తీ

## 1,266 ఆఫీస్ సబార్డినేట్ పోస్టుల అప్‌గ్రేడ్

**హైదరాబాద్, జులై 21, ప్రభాతవార్త:** తెలంగాణలోని కారుణ్య నియామకాల భర్తీ కోసం రాష్ట్ర సర్కార్ చర్యలు చేపట్టింది. ఇందు కోసం వివిధ శాఖల్లో 1,266 ఆఫీస్ సబార్డినేట్ పోస్టులను అప్‌గ్రేడ్ చేస్తూ ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు ఉత్తర్వులు విడుదల చేశారు. విధుల్లో ఉండగా మరణించిన ప్రభుత్వ ఉద్యోగుల కుటుంబ సభ్యులకు కారుణ్య నియామకాలకు సంబంధించి రాష్ట్ర వ్యాప్తంగా 1,266 దరఖాస్తులు వచ్చినట్లు ఆ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. వీరికి పోస్టింగ్ ఇచ్చేందుకు ప్రస్తుం ఉన్న ఆఫీస్ సబార్డినేట్ పోస్టులను సూపర్ న్యూమరరీ కింద జూనియర్ అసిస్టెంట్ పోస్టులుగా ప్రభుత్వం అప్‌గ్రేడ్ చేసింది. జిల్లాలో ఎన్ని పోస్టులను భరీత చేయాలన్న వివనాలను ఈ ఉత్తర్వుల్లో పేర్కొంది. ఈ పోస్టులను భర్తీ చేసే అధికారాన్ని కలెక్టర్లకు అప్పగించింది. కాగా రాష్ట్రంలోనే నిజామాబాద్ జిల్లాలో అత్యధికంగా 117 పోస్టులు ఉండగా, అత్యంత తక్కువగా భూపాలపల్లి జిల్లాలో కేవలం 5 పోస్టులు ఉన్నాయి.

# పార్లమెంట్‌లో బిసి బిల్లు ప్రవేశపెట్టాలని

# ఢిల్లీలో భారీ ప్రదర్శన, 'మహా ధర్నా'

- చట్టసభల్లో బిసిలకు 50 శాతం రిజర్వేషన్‌లు కల్పించాలి
- రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య డిమాండ్

**హైదరాబాద్ (సైఫాబాద్), జులై 21, ప్రభాతవార్త: పార్లమెంట్‌లో** బిసి బిల్లు ప్రవేశపెట్టి చట్టసభలలో 50 శాతం రిజర్వేషన్‌లు కల్పించాలని, అలాగే ఇతర డిమాండ్‌లను అమలు చేయాలని కోరుతూ వందలాది మంది బిసిలు శుక్రవారం జంతర్‌మంతర్ వద్ద భారీగా ప్రదర్శన, 'మహా ధర్నా' చేపట్టారు. జాతీయ బిసి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఈ ధర్నాలో రాజ్యసభ సభ్యుడు, సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య, సిపిఐ జాతీయ కార్యదర్శి డా.కె.నారాయణ, పార్లమెంట్‌లో బిఎస్‌పి ఫ్లోర్ లీడర్ శ్యామ్‌సింగ్, పార్లమెంట సభ్యుడు బినాయ్ విశ్వాస్, పార్లమెంట్ మాజీసభ్యులు మల్లు రవి మద్దతు ప్రకటించారు. ఈ ధర్నాలో జెడ్‌పిటిసిలు, ఎంపిటిసిలు, వివిధ బిసి సంఘాల నాయకులు పెద్దఎత్తున పాల్గొన్నారు. ధర్నాకు సంఘం అధికార ప్రతినిధి, ఢిల్లీ ఇన్‌చార్జి కర్రి వేణుమాధవ్ అధ్యక్షత వహించగా ఆర్.కృష్ణయ్య ప్రసంగిస్తూ అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిన అగ్రకులాలకు ఒకేరోజులో బిల్లు ప్రవేశపెట్టి ఆగమేఘాల మీద 10 శాతం రిజర్వేషన్‌లను కేంద్ర ప్రభుత్వం కల్పించిందని, కాని బిసిలకు చట్ట సభల్లో రిజర్వేషన్‌లు కల్పించాలని మూడు దశాబ్దాలుగా పోరాడుతున్న కేంద్రం పట్టించుకోవడం లేదని విమర్శించారు. రాజకీయ రంగంలో బిసిలకు సరైన ప్రాతినిధ్యం లేదని ఇప్పటికైన చట్ట సభలలో బిల్లు ప్రవేశపెట్టి 50 శాతం రిజర్వేషన్‌లు కల్పించాలని, కేంద్ర విద్యా, ఉద్యోగ రంగాలలో రిజర్వేషన్‌ల శాతాన్ని 27 నుంచి 56కు పెంచాలని, విద్యార్థులకు ఫీజుల రీయంబర్స్‌మెంట్ పథకాన్ని ప్రవేశపెట్టాలని ఆర్.కృష్ణయ్య కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ధర్నాలో బిసి నేతలు గుజ్జ కృష్ణ, నందగోపాల్, రాజ్‌కుమార్, భాషయ్య, గోవింద్, జోషి, మోడీ రాందేవ్ తదితరులు పాల్గొన్నారు.



ఢిల్లీలో జంతర్‌మంతర్ వద్ద మహాధర్నాలో ప్రసంగిస్తున్న ఆర్.కృష్ణయ్య. చిత్రంలో శ్యాంసింగ్, బినాయ్ విశ్వాస్, నారాయణ, మల్లు రవి తదితరులు

# కామన్ సర్వీసు సెంటర్లుగా సహకార సంఘాలు

## ఏకగ్రీవ తీర్మానాలు చేసిన పాలకవర్గాలు

**హైదరాబాద్, జులై 21, ప్రభాతవార్త:** ప్రస్తుతం ఉన్న వ్యాపారాలను కొనసాగించడమే కాకుండా కామన్ సర్వీసు సెంటర్లుగా ప్రాధమిక వ్యవసాయ సహకార పరపతి సంఘలు మారనున్నాయి. సహకార సంఘాలను ఆర్థికంగా బలోపేతం చేసే లక్ష్యంతో కేంద్రం పలు మార్పులు చేపట్టాలని రాష్ట్రాలకు సూచించింది. ఈ నేపథ్యంలో ప్రస్తుతం సహకార సంఘాలు రైతులకు రుణాలు మంజూరు చేయడంతో పాటు, విత్తనాలు, ఎరువులు, పురుగుమందులను సరఫరా చేస్తున్నాయి. అంతేగాకుండా సేవింగ్స్ ఖాతాలు, ఫిక్స్‌డ్ డిపాజిట్లు, కరెంట్ ఖాతాలు తదితర బ్యాంకింగ్ సేవలను అందిస్తున్నాయి. కొన్ని చోట్ల పెట్రోల్ బంక్‌లను సైతం నిర్వహిస్తున్నాయి. తాజాగా కేంద్రం తీసుకొచ్చిన సంస్కరణలతో ఆయా కార్యకలాపాలతో పాటు, నివాస, ఆదాయ, కుల తదితర ప్రభుత్వ ధృవీకరణ పత్రాలు, వివిధ ప్రభుత్వ పథకాలకు దరఖాస్తులు చేసుకోవడం, కరెంటు బిల్లులు తదితర వాటిని కట్టించుకోవడం వంటి పలు కార్యక్రమాలను చేపట్టనున్నాయి. ఇందుకుగాను సహకార సంఘాల్లోన సిబ్బందికి స్వల్ప కాలిక శిక్షణ కూడా ఇవ్వనున్నారు. ఇప్పటికే తెలంగాణలోని పలు సహకార సంఘాలు కామన్ సర్వీస్ సెంటర్లుగా మారేందుకు ఏకగ్రీవ తీర్మానాలు చేశాయి.

## వైజయంతీ మూవీస్ ప్రతిష్టాత్మక చిత్రం టైటిల్

# ‘కల్కి 2989 ఎడి’

ప్రముఖ నిర్మాణ సంస్థ వైజయంతీ మూవీస్ వారి ప్రతిష్టాత్మక చిత్రానికి అఫీషియల్‌గా ‘కల్కి 2989 ఎడి’ అని పేరుని ఖరారుచేసే అద్భుతమైన గ్లింప్స్‌తో అభిమానులను ఆశ్చర్యపరిచింది.. ఈసినిమాటిక్ మాస్టర్ పీస్ సైన్స్ ఫిక్షన్ అపూర్వమైన స్టోరీ టెల్లింగ్ కలయికగా కొత్త బెంచ్ మార్క్‌లను సెట్ చేస్తోంది..ప్రతిష్టాత్మక శాన్ డియాగో కామిక్-కాన్ (ఎస్‌డిసిసి)లో ‘కల్కి 2989 ఎడి’ని గ్రాండ్‌గా లాంచ్ చేశారు.. సినిమా విజన్ కాన్సెప్ట్, స్పెల్‌బైండింగ్ విజువల్స్‌తో ప్రేక్షకులను ఆకర్షించింది.కొత్త టైటిల్ చిత్రం సారాంశాన్ని సంపూర్ణంగా సంగ్రహిస్తూ ప్రపంచ వ్యాప్తంగా అభి

### శాన్ డియాగో కామిక్-కాన్‌లో స్పెల్‌బైండింగ్ గ్లింప్స్ విడుదల




మానుల,, సినీ ప్రేమికుల్లో క్యూరియా సిటీని, ఉత్సాహాన్ని క్రియేట్ చేస్తోంది.. నాగ్ అశ్విన్ దర్శక త్వం వహిస్తున్న ‘కల్కి 2989 ఎడి’ ఇండియన్ సినిమాలో మునుపెన్నడూ చూడని కొత్త ప్రపం చాన్ని ప్రేక్షకులకు పరిచయం చేస్తోంది. సినిమా ‘2989 ఎడి’ ఫ్యూచర్‌లోసెట్ చేయబడింది.. అద్భుతమైన కథాంశంతో సినిమాటిక్ అనుభవాన్ని అందిస్తుంది.. వైజయంతీ మూవీస్ నిర్మాత సి.అశ్వనీ దత్ నిర్మిస్తున్న ఈచిత్రం ప్రతిష్టాత్మక చిత్రంలో ఇండస్ట్రీ బిగ్గెస్ట్ స్టార్స్ ప్రభాస్, అమితాబ్ బచ్చన్, కమల్ హాసన్, దీపికా పడుకొనే, దిశాపటానీ నటిస్తున్నారు. అత్యంత వైభవంగా జరిగిన ఈ వేడుకలో ప్రభాస్, కమల్‌హాసన్‌తోపాటు దర్శకుడు నాగ్‌అశ్విన్, నిర్మాత సి.అశ్వనీ దత్, ప్రియాంక దత్, స్వప్నదత్ చలసాని వేదికపైకి అడుగుపెట్టినపుడు ప్రేక్ష కులు కరతాళ ధ్వనులతో ఘన స్వాగతం పలుకుతూ ఆనందాన్ని స్పష్టం చేశారు.. ఇంత భారీ తారాగణం గురించి అడిగిన ప్రశ్నకు దర్శకుడు నాగ్‌అశ్విన్ సమాధానం చెబుతూ,, ఒక అద్భుతమైన కథ చెప్పాలనే వారి ప్రేమ మా అందరినీ ఒకచోట చేర్చింది.. నేను సైన్స్ ఫిక్షన్, పురాణాలను ఇష్టపడతానని అన్నారు. లైవ్ జూమ్



కాల్ ద్వారా ప్యానెల్ చర్చలో అమితాబ్ బచ్చన్ పాల్గొన్నారు. ఈసినిమాలో భాగమైనందుకు తన ఆనందం వ్యక్తంచేశారు.. కమల్ హాసన్ మాట్లాడుతూ, నేను ఇలాంటి సినిమాలు చేయటానికి ప్రయత్నించానని అన్నారు.. ఈచిత్రానికి పెద్ద విజన్ ఉందన్నారు. ఇందులో భాగమైనందుకు సంతో షంగా ఉన్నానని అన్నారు. ఈచిత్రం వచ్చే ఏడాది జనవరి 14న విడుదల కానుంది.

# కిచ్చాసుదీప్ కమర్షియల్ యాక్షన్ థ్రిల్లర్ ‘హెబ్బులి’

ఎం.మోహన శివకుమార్ సమర్పణలో సిఎంబి ప్రొడక్షన్స్ పతాకంపై కిచ్చా సుదీప్, అమలా పాల్ జంటగా ఎస్.కృష్ణ దర్శకత్వంలో సి.సుబ్రహ్మణ్యం నిర్మించిన కమర్షియల్ యాక్షన్ థ్రిల్లర్ హెబ్బులి.. ఈచిత్రంకన్నడలో విడుదలై విమర్శకుల నుంచి సానుకూల సమీక్షలను అందుకోవటమే కాకుండా ఈచిత్రం బాక్సాఫీసు వద్ద విజయం సాధించింది.. ఈసినిమాలో శంకర్, రవి కిషన్,




సంపత్ రాజ్ నెగెటివ్ రోల్స్‌లో కన్పిస్తున్నారు.. అన్ని కార్యక్రమాలు పూర్తిచేసుకుని ప్రపంచ వ్యాప్తంగా ఆగస్టు 4న విడుదల కానుంది.. చిత్ర నిర్మాత సి.సుబ్రహ్మణ్యం మాట్లాడారు.. హెబ్బులిలో ఫ్యామిలీ ఎమోషన్స్, యాక్షన్ సీక్వెన్స్‌లు,రొమాంటిక్ యాంగిల్‌తో కూడిన మంచి కమర్షియల్ ఓరియెంటేషన్ కంటెంట్ ఉందన్నారు. కన్నడలో విడుదలైన ఈచిత్రం బాక్సాఫీసు వద్ద తొలి 100 కోట్లు సాధించిన పక్కా కమర్షియల్ మూవీ అందుకే తెలుగులో విడుదల చేస్తున్నానని అన్నారు. ఈసినిమాలో శంకర్, రవి కిషన్, సంపత్ రాజ్ నెగెటివ్ రోల్స్‌లో కన్పిస్తున్నారు.. ఏ.కరుణాకర్ సినిమాటోగ్రఫీ అందించారు. మా హెబ్బులి ససినిమా చూసిన వారందరికీ కచ్చితంగా నచ్చుతుందని, ప్రేక్షకులందరూ మా సినిమాను ఆదరించి ఆశీర్వదించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని అన్నారు.



## మరో లవ్లీ మెలోడీ

మెగాస్టార్ చిరంజీవి మెగాయాక్షన్ ఎంటర్‌టైనర్ భోళాశంకర్.. స్టైలిష్ మేకర్ మెహర్‌రమేష్ దర్శకత్వంలో రామబ్రహ్మం సుంకర భారీ కాన్వాస్‌లో ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు.. ఇప్పటికే విడుదలైన టీజర్‌తో పాటు భోళా శంకర్ మానియా, జామ్ జామ్ జజ్జనక పాటలకు మంచి స్పందన వచ్చింది.. తాజాగా ఈచిత్రం థర్డ్ సింగిల్ మిల్కీ బ్యూటీ పాటను సెన్సేషనల్ కంపోజర్ తమన్ లాంచ్ చేశారు.. మహతి స్వరసాగర్ ఈ పాటను లవ్లీ మెలోడీగా స్వర పరిచారు. విజయ్ ప్రకాష్, సంజన కల్మంజే కలసి మహతిస్వరసాగర్ ఈ పాటను గ్రేస్‌ఫుల్‌గా ఆలపించారు. సరస్వతి పుత్ర రామజోగయ్య శాస్త్రి అందించిన సాహిత్యం ఆకట్టుకుంది. ఈపాటలో చిరంజీవి డ్యాన్స్, స్వాగ్ మెస్మరైజింగ్‌గా ఉన్నాయి. మెలోడీ పాటల్లో మెగాఆస్టర్ డ్యాన్స్ చూడటానికి ప్రేక్షకులు ప్రత్యేకంగా ఎదురు చూస్తుం టారు.. ఈపాటలో మెగా డ్యాన్స్ మూమెంట్స్ కనులపండువగా ఉన్నాయి.. మెగాస్టార్‌తో కలసి తమన్నా చేసిన డ్యాన్స్ మూమెంట్స్ కూడ



ఆకట్టుకున్నాయి.. ఈ పాటలో వారి కెమిస్ట్రీ బ్యూటిఫుల్‌గా ఉంది.. అనిల్ సుంకర ఏకే ఎంటర్‌టైన్‌మెంట్స్ సంస్థ ఈ చిత్రాన్ని నిర్మిస్తోంది.. డడ్లీ డిఓపీగా పనిచేస్తున్నారు.. సత్యానంద్ కథ పర్యవేక్షణ చేయగా తిరుపతి మామిడాల డైలాగులు అందిస్తున్నారు.. ఈచిత్రం ఆగస్టు 11న ప్రపంచ వ్యాప్తంగా గ్రాండ్‌గా ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.

## అపురూప సౌందర్యం

‘అతిలోకసుందరి’ దివంగత శ్రీదేవి నటవారసురాలు జాన్వీకపూర్ .బాలీవుడ్‌లో పరిచయం అక్కర్లేని పేరు.. చేసింది కొద్ది సినిమాలే అయినా, స్టార్‌హీరోయిన్‌గా కుర్రకారు హృద యాలను కొల్లగొట్టింది.. ఆమె నటించిన తొలి చిత్రంతోనే మంచి నటిగా తనకంటూ ప్రత్యేక గుర్తింపు పొందింది.. ఇదిలా ఉంటే సోషల్‌మీడియాలో ఈ అమ్మడు చేసే రచ్చ అంతా ఇంతా కాదు. ఎప్పటికపుడు హాట్‌ఫొటో షూట్లతో అభి మానులకు నిత్యం టచ్‌లోనే ఉంటుంది.. తాజాగా విడుదలైన ఫొటోలు ఇపుడు అంతర్జాలంలో వైరల్ అవుతున్నాయి..





# మన జీవితాల్లోంచే బేబి..లాంటి కథలు వస్తాయి

టాలీవుడ్ లేటెస్ట్ బాక్సాఫీసు సెన్సేషన్ బేబి మూవీ కల్ట్ బ్లాక్‌బస్టర్ సెలబ్రేషన్స్‌లో ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ ముఖ్యఅతిథులుగా పాల్గొని సినిమా టీంకు కంగ్రాట్స్ చెప్పారు.. ఈ కార్యక్రమానికి అల్లు అరుజన్ రావటం పట్ల సినిమా టీం కృతజ్ఞతను, సంతోషాన్ని తెలియజేసింది. ఐకాన్‌స్టార్ అల్లు అర్జున్ మాట్లాడుతూ, బేబి సినిమా టోటల్ టీంకు నా కంగ్రాట్స్ చెబుతున్నానని అన్నారు. లైఫ్ నుంచి స్ఫూర్తి పొందితేనే బేబి లాంటి సినిమా తీయగలమన్నారు.. ఒకరోజు బేబి ఫస్ట్ హాఫ్, మరో రోజు సెకండాఫ్ చూశానని అన్నారు. సినిమా పూర్తయ్యాక సిక్సర్ కొట్టారని




అన్పించిందన్నారు.. సినిమా రాసిన విధానం, తెరకెక్కించిన విధానం, ఆర్టిస్టుల పెర్ఫామెన్స్‌లు ఇలా ప్రతిదీ ఆకట్టుకుందన్నారు. వీళ్ల పెర్ఫామెన్స్‌నుచూసి షాకయ్యానని అన్నారు. ఇవాళ మన తెలుగమ్మాయి వైష్ణవి హిట్ కొట్టటం సంతోష ంగా ఉందన్నారు. హీరో విరాజ్ అశ్విన్ మాట్లాడుతూ, ఈసినిమా హిట్ అయినా కాకున్నా ఆర్టిస్టులుగా మాకు పేరొస్తుందని చెప్పారు.. మారుతి గారు, ఈసినిమాకు థియేటర్‌లో వస్తున్న రెస్పాన్స్ చూసి నమ్మలేకపోయామన్నారు. ఇవాళ మా టీంకు కంగ్రాట్స్ చెప్పేందుకు వచ్చిన అల్లు అర్జున్‌గారికి థాంక్స్ అన్నారు. హీరోయిన్ వైష్ణవి చైతన్య మాట్లాడుతూ, అల్లు అర్జున్‌గారి నటన అంటే ఇష్టమన్నారు.. ఆయన నాకొక ఇన్స్పిరేషన్ అన్నారు. నేను ఇవాళ చాలా నటించానని పేరొచ్చిందంటే అందులో ఐకాన్‌స్టార్ ఇచ్చిన స్ఫూర్తి కూడ ఉంటుందన్నారు. హీరో ఆనంద్ దేవరకొండ మాట్లాడుతూ, సాయి రాజేష్ ఈసినిమా కోసం నా వద్దకు వచ్చి 20 నిముషాలు కథ చెప్పారని అన్నారు.. చేద్దామన్నా అని ఒప్పుకున్నానని అన్నారు.. నేను అనుకోకుండా నటుడిని అయ్యానని, అయితే సినిమాలో మన క్యారెక్టర్ బాగా చేస్తే నటుడిగా గుర్తింపు వస్తుందని ఈసినిమాతో ప్రూవ్ అయ్యిందన్నారు.. దర్శకుడు సాయి రాజేష్ మాట్లాడుతూ, అల్లు అర్జున్‌గారి ఇచ్చిన సపోర్ట్‌తో బేబి రేపటి నుంచి థియేటర్‌లో మరింత హౌస్‌ఫుల్ అవుతుందని అన్నారు. ప్రముఖ దర్శకుడు మారుతి, నిర్మాత ఎస్కేఎన్ తదితరులు మాట్లాడారు.

# సినీ నిర్మాణ రంగంలో సరికొత్త సంచలనం

ప్రముఖ నిర్మాణ సంస్థ కెఆర్‌జి స్టూడియోస్ 6వ వార్షికోత్సవం సందర్భంగా సంచలన నిర్ణయం తీసుకుంది.. మరో అగ్ర నిర్మాణ సంస్థ టివిఎఫ్ మోషన్ పిక్చర్స్‌తో చేతులు కలిపింది.. ఈ రెండు భారీ ప్రొడక్షన్ హౌసెస్ దక్షిణాది భాషలపై ప్రత్యేకంగా దృష్టిసారించాయి.. వీరిద్దరూ భాగస్వాములుగా విలువలతో కూడిన వైవిధ్యమైన సినిమాలను రూపొందించటానికి సిద్ధమయ్యారు.. సినీ రంగంలో ఓ సరికొత్త మార్పును తీసుకురావాటనికి కెఆర్‌జి స్టూడియోస్ సిద్ధమైసంది.. అందులో



భాగంగా వైవిధ్యమైన కథాంశాలను సిద్ధం చేసి వాటిని పక్కా ప్రణాళికతో సినిమాగా రూపొందించి ప్రేక్షకులకు అందించటమే లక్ష్యంగా పెట్టుకుంది.. యంగ్ టాలెంట్‌ను ఎంకరేజ్ చేయటం వల్ల కొత్త ఆలోచనలతో కథలు,సినిమాలు రూపొందుతాయనటంలో సందేహం లేదు.. ఈసందర్భంగా కెఆర్‌జి స్టూడియోస అధినేత కార్తీక్ గౌడ్ మాట్లాడారు.. ఆరేళ్ల క్రితం కన్నడతోపాటు ఇతర ప్రాంతీయ భాషల్లో వైవిధ్యమైన, అర్థవంతమైన సినిమాలను ప్రేక్షకులకు అందించాలనే ఉద్దేశ్యంతో కెఆర్‌జి స్టూడియోస్‌ను ప్రారంభించామని అన్నారు. అందుకోసం స్టోరీ డెవలప్‌మెంట్, పక్కా ప్రణాళికతో దాన్ని అమలు చేయటం గ్రాండ్‌గా సినిమాను డిస్ట్రిబ్యూట్ చేయటంపై ప్రత్యేకంగా దృష్టిపెట్టామన్నారు. కొత్త టాలెంట్‌ను ఎంకరేజ్ చేయటంమే మా ఆలోచన అని అన్నారు.. అందుకోసం టివిఎఫ్ వంటి మరో అగ్ర నిర్మాణ సంస్థతో భాగస్వామ్యం అయినట్టు తెలిపారు. మీడియా, ఎంటర్‌టైన్‌మెంట్ అనుభవజ్ఞుడైన విజయ్ సుబ్రహ్మణ్యం ఈ ప్రయాణంలో భాగమైనందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నామని అన్నారు. టివిఎఫ్ వ్యవస్థాపకుడు అరుణబ్‌కుమార్ మాట్లాడారు. సినీరంగంలో వైవిధ్యమైన కథలను ప్రేక్షకులకు అందుబాటులోకి తీసుకుని రావటమే స్ఫూర్తిగా మా ప్రయాణాన్ని ప్రారంభించామని అన్నారు.. కార్యక్రమంలో టివిఎఫ్ అధ్యక్షుడు విజయ్ కోషీ మాట్లాడారు.

# మీ ప్రేమ, మద్దతు అపారమైంది

నా 10వ చిత్రం రెండో షెడ్యూల్‌ను మేం ప్రారంభించినపుడు నా మనసు ఎనలేని కృతజ్ఞతతో నిండిపోయిందని యంగ్ హీరో విశ్వక్‌సేన్ పేర్కొన్నారు.. మీ అందరి నుంచి నేను ప్రతిరోజు పొందుతున్న ప్రేమ, మద్దతు అపారమైనవి




అన్నారు.. మీ బలం, ఆప్యాయతతో ప్రతి నెల దాదాపు 25 రోజులు అంకితభావంతో పనిచేస్తున్నాను. విఎస్11 షూట్ 50శాతం పూర్తయిందన్నారు.. ఈచిత్రా నికి సంబంధించిన 50శాతం షూట్‌పూర్తి చేయటానికి చేరువ అవుతున్నామన్నారు.. రెండు చిత్రాల్లో అద్భుతమైన మ్యూజిక్ ఉందన్నారు. త్వరలో టైటిల్‌ను వెల్లడిస్తామన్నారు. ప్రతి ఒక్కరికీ నా హృదయపూర్వక ప్రేమను తెలియజేస్తున్నానని అన్నారు.

# పేదల ఉపాధి కల్పనపై దృష్టి..



తినడానికి తిండిలేని వాళ్లు కనిపిస్తే ఏం చేస్తాం? కొంత డబ్బో ఆహారమో ఇస్తాం. దానివల్ల ఆ పూట కడుపు నిండుతుంది. మరి తర్వాత ఇదే ప్రశ్న లారెన్ మాటర్ మనసులో మెదిలింది. అందుకే ఉపాధి కల్పనపై దృష్టి పెట్టారామె. ఆ నిర్ణయం ముంబయి మురికివాడల్లో పేదవారి జీవితాల్లో వెలుగులకు కారణమైంది.

ఇంతకీ ఎవరామె?

కొద్దిరోజులు ఉద్యోగరీత్యా మన దేశానికి వచ్చారు లారెన్ మాటర్. ఈవిడది నెదర్లాండ్స్ రాజధాని. ఆమ్‌స్టర్‌డామ్. ముంబయిలో ఆఫీసు. అక్కడ రోజూ కాఫీ తీసుకొచ్చే ఒకబ్బాయితో పరిచయమైంది. చదువు, పని, ఉండే చోటు ఇలా సరదాగా అన్ని విషయాలూ తెలుసుకున్నారామె. అప్పుడే ఆధునికతకు అద్దపట్టే మేడలే కాదు. ఒక్కపూట తిండికి నోచుకోని జీవితాలూ ఉన్నాయని అర్థమైంది. ఆసియాలోనే అతిపెద్ద మురికివాడ 'ధారువి'ని చూసి లారెన్ నిర్ఘాంతపోయారు. అంత చిన్న గుడిసెల్లో శౌచాలయం లేకుండా ఎలా గడుపుతున్నారో అర్థం కాలేదామెకు.

**ఆలోచన వెనుక..** అప్పటిదాకా అదొక వింతే ఆమెకు సాయం చేయాలన్న ఆలోచనకు మాత్రం ఓ సంఘటన కారణం. మురికివాడకు రావడం..అక్కడి వారితో మాట్లాడటం లారెన్‌కో వ్యాపకమైంది. ఈక్రమంలోనే డ్రగ్స్‌కి బానిసైన ఒకబ్బాయితో పరిచయమైంది. అతనో అనాథ. బ్రష్ చేయడం దగ్గర్నుంచి, శుభ్రంగా ఉండటం వరకు అన్నీ నేర్పింది. తీరా ఒకరోజు అతను చనిపోయాడు. అది చూసిన లారెన్‌కు దుఃఖం ఆగలేదు. ఆ బాబు దారి తప్పడానికి పేదరికమే కారణం. వీళ్లకి కావాల్సింది అడపాదడపా అందే సాయం కాదు. పేదరికం పోతే గానీ తలరాతలు మారవన్నది అర్థమైంది. దానికి పరిష్కారంగా తీసుకొచ్చిందే ట్రైనీ మిరాకిల్స్. 2010లో ప్రారంభమైందీ స్వచ్ఛంద సంస్థ.

**దశల వారీగా...** ముందు ఒక బృందాన్ని ఏర్పాటు చేసుకున్నా. స్థానిక నాయకులను కలిసి నేను అక్కడి వాళ్లకి ఎలా ఉపాధి కల్పించాలనుకుంటున్నానో వివరించా. వాళ్లను ఒప్పిస్తే మిగతావాళ్లూ అనుసరిస్తారని నమ్మకం. వాళ్లకి అర్థమయ్యేలా చేశాక విద్య. ఆరోగ్యం, అవగాహన, వివిధ అంశాల్లో శిక్షణ ఇప్పించాం. పిల్లలకు విద్య, శుభ్రత పాఠాలు.. పెద్దవాళ్లకి పేపర్ వేజ్‌లు, యాక్సెసరీలు, లైఫ్‌స్టైల్ ఉత్పత్తులు వంటివాటిల్లో శిక్షణతోపాటు సర్టిఫికేషన్లు ఇప్పించాం. మరి ఉపాధి? అది నేను చూసుకున్నా. వీటిని యూరప్ మార్కెట్లకుఎగుమతి చేస్తున్నా. భారత్‌లోనూ అమ్మకాలు ప్రారంభించనున్నా. మరో మదర్ థెరిసా అవడం కాదు. పేదరికమనే వలయాన్ని తెంపేయాలన్నది నా ఆలోచన దానికి నాకు తోచిన మార్గమిది అనే లారెన్ మహిళలకు ఆంగ్లంతోపాటు ఆర్థిక పాఠాలూ బోధిస్తున్నారు. ఆమె కారణంగా బాగుపడిన కుటుంబాలు వేలల్లోనే. మరిన్ని ఎస్‌జిఓల సాయంతో 2030 నాటికి ఆ సంఖ్యను లక్షలకు చేర్చాలన్నది ఆమె కల. ఇప్పుడా పనిలోనే ఉన్నారావిడ. ❑

# సరిగానే దువ్వుతున్నారా?



జుట్టు బాగా పెరగాలని ఏవేవో ఉత్పత్తులు వాడుతుంటాం. కానీ.. సరిగా దువ్వుతున్నారో లేదో కూడా చెక్ చేసుకోమంటున్నారు నిపుణులు. దువ్వే పద్ధతి సరిగా ఉంటేనే రక్తప్రసరణ బాగా జరిగి. కురుల ఎదుగుదలా బాగుంటుంది. కాబట్టి.

- చిక్కులు తీయడానికి వెడల్పాటి పళ్లున్న దువ్వెననే ఎంచుకోండి. అప్పుడు సులువుగా కురులు విడిపడతాయి. ఆపైన మృదువైన పళ్లున్న ఏదైనా బ్రష్‌తో దువ్వితే మాడుకీ మసాజ్ అయినట్లు ఉంటుంది. అయితే వీలైనంతవరకూ తడిగా ఉన్నప్పుడు దువ్వొద్దు. ఆ సమయంలో జుట్టు బలహీనంగా ఉంటుంది. కొద్దిపాటి ఒత్తిడికే ఊడిపోయే అవకాశం ఎక్కువ.
- దువ్వడమంటే నేరుగా మాడు నుంచే మొదలుపెడుతున్నారా? అదెప్పుడూ మంచి పద్ధతి కాదు. కింది నుంచి చిక్కులు తీసుకుంటూ నెమ్మదిగా పైకి రావాలి. అప్పుడు వెంట్రుకలపై ప్రయోగించే బలం తగ్గుతుంది. ఫలితంగా ఊడదు. ఇంకా చిట్లడం, తెగడం లాంటివీ ఉండవు.
- మృతకణాలను తొలగించడానికి స్క్రబ్ ఉపయోగిస్తాం కదా! తలకీ ఆ ఎక్స్‌ఫోలియేటింగ్ కావాలి. లేదంటే డెడ్‌స్కిన్ అలాగే ఉండిపోతుంది. తలపై సహజ నూనెలు విడుదలవుతుంటాయి. ఇలాంటప్పుడు మృతకణాలు మాడు మీద అలాగే ఉండిపోతే కొత్త వెంట్రుకలు రాకుండా అడ్డుపడతాయి. నూనెలూ తలంతా పరచుకోవు. కాబట్టి రోజు రెండు దువ్వెనతో దువ్వాలి. అప్పుడు మృతకణాలు పోతాయి. ❑

# వర్షాకాలంలో వేసుకొనే దుస్తులు

ఈ సీజన్‌లో బయటకు వస్తే ఎప్పుడు చినుకు పడుతుందో తెలియదు. ఆ చినుకుల్లో ఏ డ్రెస్ ఉంటే బాగుంటుందో.. ఎలా ఉండాలో తెలియక ఇబ్బందులు అందుకే ఈ సీజన్‌లో మీ వార్డ్‌రోబ్, బ్యూటీ రొటీన్‌లలో కూడా మార్పులు చేసుకోక తప్పదు. డల్‌గా ఉంటే వానాకాలం వాతావరణాన్ని బ్రైట్‌గా మార్చే ట్రెండ్స్ ఆచరణలో పెడితే ఈ సీజన్‌ని కూడా చక్కగా ఎంజాయ్ చేయచ్చు.












## చెలి చిట్కా



సూపు సిద్ధం చేస్తున్నప్పుడు అందులో కాస్త వెన్న లేదా పాలు జోడిస్తే భలే రుచిగా ఉంటుంది.

## ఆరోగ్య భాగ్యం

# చెవి నుండి చీము కారడం-2



డాక్టర్. కె.ఉమాదేవి, తిరుపతి

**లక్షణాలు** : నిద్రలో ఆకస్మాత్తుగా లేచి చెవి పట్టుకొని ఏడవడం, తల అటుఇటు తిప్పడం, దిండుకేసి రుద్దడం, చెవిలో వేలు, ఇయర్ బడ్స్ పెట్టి త్రిప్పడం, దురద, పొట్టు లేయడం, జర్వం,చెబినొప్పి, శబ్దాలు, వినికిడి శక్తి తగ్గడం, చికాకు, చెవి వెనుక వాపు, మ్రింగడానికి, మాట్లాడడానికి ఇబ్బంది. వర్టిగో, పల్చగా లేదా చిక్కగా, వాసన లేకుండా లేదా దుర్వాసనతో పసుపు రంగులో చీము, స్రావం రావడం ఉంటుంది. కర్ణభేరికి రంధ్రం పడి చీము బైటికి రాగానే వ్యాధి లక్షణాలు స్పష్టంగా ఉండవు.

**రిస్క్ :** దయాబెటిస్, ఎలర్జీ, ఆస్త్మా, క్షయ, ఎయిడ్స్ వంటి దీర్ఘకాలిక వ్యాధులున్న వారు, రోగ నిరోధక శక్తి తక్కువగా ఉన్న, పోషకాహార లోపం ఉన్నవారు, చెరువులు, కుంటలు, బావులు, కాలువల్లో ఈత కొట్టేవారిలో రిస్క్ ఎక్కువ.

**కాంప్లికేషన్స్ :** ఇన్ఫెక్షన్ తల ఎముకలకి, మెదడు, చెవి లోపలికి వ్యాపించవచ్చు. పక్షవాతం వల్ల ముఖ కండరాలు పని చేయక మూతి వంకర అవుతుంది. కనురెప్పలు మూత పడవు. ఆహారం నమలడం కష్టం. మాటలు సరిగా రాకపోవడం వంటి కాంప్లికేషన్స్ ఉంటాయి.

**నిర్ధారణ :** ఆడియోమెట్రీ, సిటి, ఎమ్మార్ఐ స్కానింగ్ స్రావాల కల్చర్,క్రేనియల్ సర్వ్ ఎగ్జామినేషన్, రక్త పరీక్షల ద్వారా వ్యాధిని నిర్ధారించవచ్చు.

**జాగ్రత్తలు :** చికిత్స : అక్యూట్ రకం ఇన్ఫెక్షన్ 3-5 రోజుల్లో తగ్గితే, క్రానిక్ రకం రెండు వారాలకు పైగా ఉంటుంది. కొందరిలో తరుచుగా (6నెలలో 3 సార్లు, సంవత్సరంలో 4.5 సార్లు) వస్తే కారణాన్ని బట్టి చికిత్స చేయాలి. అవసరమైతే ఆంటి బయాటిక్స్, టింపానోప్లాస్టీ వంటి సర్జరీ చేయాల్సి ఉంటుంది.


చెవిలో దూది, పెన్నులు, పిన్నులు పెట్టరాదు. మెత్తని దూదితో చేసిన వత్తితో శుభ్రం చేయాలి. ఇయర్ బడ్స్ వల్ల గుబిలి, చీము లోపలికి పోవచ్చు. స్నానం చేసేటప్పుడు నీరు పోకుండా దూది ఉంచాలి. స్నానం చేసిన తర్వాత, ఈతకొట్టిన తర్వాత తలని ఒకవైపుకి వంచి చెవుల్లోకి పోయిన నీరు, కారేలా చేయాలి. ఈత, సముద్రస్నానం చేయరాదు. చెవులు తడి లేకుండా పొడిగా ఉంచాలి. శబ్దాలకి దూరంగా ఉండాలి. ఇయర్ ప్లగ్స్ ఉపయోగించాలి. చెవులు డాక్టర్ దగ్గర పరీక్షించి క్లీన్ చేయించుకోవాలి.

హోమియో చికిత్స : హెపార్ సల్ఫ్ 12-30 : చర్మ వ్యాధులతో, జలుబుతో దుర్వాసన గల చిక్కటి పసుపు రంగు స్రావం రావడం ఉంటుంది.

కాల్కేరియా సల్ఫ్ 12-30: చీము పచ్చగా, రక్తం జీరతో రావడం ఉంటుంది.

ఆర్స్ ఆల్బ్ 12-30: దుర్వాసనగల పసుపు పచ్చని చీము నొప్పి, బరువు, మంటతో రావడం, జ్వరం, నీరసం, ఆందోళన అస్థిమితం ఉంటుంది.

**కాలీమూర్ :** 6 ఎక్స్ : జలుబు, ఇన్ఫెక్షన్స్ వల్ల



తెల్లని చీము రావడం, లింఫ్ గ్రంథుల వాపు ఉంటుంది. ఇవేగాక గ్రాఫైటిస్, చేరాంతస్ చేరి, కాల్కేరియా సిలికేటా, సల్ఫర్, సైలీషియా, పల్సటిల్లా మందుల్ని వాడవచ్చు. ❑

# పాలకూర బరడా



**కావలసినవి :** పాలకూర-మూడు కప్పులు, ఉల్లిపాయలు-రెండు, పచ్చిమిర్చి-రెండు, కరివేపాకు-రెండు రెబ్బలు, అల్లంవెల్లుల్లి పేస్టు-ఒక టీస్పూన్, పసుపు-పావు టీస్పూన్, కారం-ఒక టీస్పూన్, ధనియాలపొడి-రెండు టీస్పూన్లు, గరంమసాలా-పావు టీస్పూన్, సెనగపిండి-పావు కప్పు, ఉప్పు-తగినంత, నూనె- సరిపడా.

**తయారీ విధానం:** పాలకూరను శుభ్రంగా కడిగి సన్నగా తరిగి పెట్టుకోవాలి. స్టవ్‌పై పాన్‌పెట్టి నూనె వేయాలి. నూనె వేడి అయ్యాక ఉల్లిపాయలు, పచ్చిమిర్చి వేసి దోరగా వేగించాలి. తరువాత పసుపు, అల్లం వెల్లుల్లి పేస్టు, కరివేపాకు వేసి కలపాలి. ఇప్పుడు పాలకూర, తగినంత ఉప్పు, కారం వేసి కలియబెట్టాలి. పాలకూర మగ్గి నీరంతా పోయిన తరువాత సెనగపిండి, ధనియాల పొడి వేసి కలిపి మూతపెట్టి మరికాసేపు వేగనివ్వాలి. చివరగా గరంమసాలావేసి దింపాలి.

**పాలకూరలో** క్యాలరీలు-23, కార్బోహైడ్రేట్లు-3.8గ్రా, ప్రోటీన్లు-3గ్రా, ఫైబర్-2.2గ్రా ఉంటాయి. ❑

# 'శ్రీ జాపాలి ఆంజనేయస్వామి'



కలియుగ వైకుంఠంగా విరాజిల్లుతున్న తిరుమల క్షేత్రంలో తిరుమలకు సుమారు ఐదు కిలోమీటర్ల దూరంలో జాపాలి పుణ్యక్షేత్రం ఉంది. జాబాలి జాబాలి మహర్షి జపం చేసిన స్థలం కనుక 'జాబాలి' ఏర్పడిందని, క్రమక్రమంగా 'జాపాలి'గా మారిందని ప్రతీతి. వామన ప్రముఖుడు కేసరిని చేసుకున్న అంజనాదేవికి చాలాకాలంపాటు పిల్లలు పుట్టలేదట. దాంతో ఆమె ఆకాశగంగ అంచున ఉన్న కొండమీద చాలాకాలం తపస్సు చేయగా వాయుదేవుడు అంజనాదేవికి ఒక పండును ప్రసాదించాడంట. ఆ ఫలాన్ని భుజించిన ఫలితంగా హనుమంతుడు జన్మించాడని, అంజనాదేవి తపస్సు చేసిన కొండే హనుమంతుడు జన్మించిన 'అంజనాద్రి' అని చెబుతారు. ఇక్కడ స్వయంభువుగా కొలువుదీరిన హనుమంతుడుని 'శ్రీజాపాలి అంజనేయస్వామి' అనే పేరు ఏర్పడిందని చెబుతారు. ఎత్తైన కొండలు, వాటిపై పచ్చని చెట్లు, వివిధ తీర్థాల మధ్య జాపాలి ఆలయం ఆహ్లాదకరమైన వాతావరణంలో దర్శనమిస్తుంది. ఆ ఆలయం ఉత్తరాభిముఖంగా ఉంది. ఆలయానికి ఎదురుగా కోనేరులాంటి తీర్థం ఉంది. దీనికి 'శ్రరామతీర్థం' అని పేరు. ఆలయం వెలుపల పెద్ద వేపచెట్టు ఉంది. ఈ చెట్టు మొదలు వద్ద వినాయకుడి రూపం సాహజసిద్ధంగా ఏర్పడిందని చెబుతారు. స్వామి వారికి వెండి కావచాన్ని ధరించి పూజలు నిర్వహిస్తారు. ప్రధాన గర్భాయలంలో స్వయంభువుడుగా కొలువుతీరిన శ్రీ ఆంజనేయ స్వామి ఆభయహస్తం ధరించి, మరో చేతిలో గదను ధరించి దర్శనమిస్తాడు.

- కాయల నాగేంద్ర

ఆధ్యాత్మికం

# నిస్సత్తువ అధిగమించాలంటే..

సాధారణంగా చిన్న పిల్లల్లోగాని పెద్దవారిలో కాని తిన్నది అరగకనో, ఫుడ్ పాయిజినింగ్, తలనొప్పి, అనారోగ్యం వంటి కారణాల వల్ల వికారంగా ఉండి వాంతులు అవుతుంటాయి దాంతో నిస్సత్తువ ఆవరిస్తుంది ఈ ఇబ్బందిని అధిగమించాలంటే..



**నీళ్లు తాగండి :** వాంతులు ఎక్కువగా అవ్వటం వల్ల శరీరంలో నీటి శాతం తగ్గిపోయి డీహైడ్రేషన్‌కు గురవుతారు. నీటిని తాగడం వల్ల శరీరం రీహైడ్రేట్ అవుతుంది. ద్రావాహారం కడుపులో తేలిగ్గా జీర్ణమై ఉపశమనం కలిగిస్తుంది.

**ఓఆర్ఎస్ తీసుకుంటే..** నీరసం తగ్గి శరీరంలో ఓపిక పుంజుకుంటుంది. ఈ పానీయాన్ని ఇంట్లో కూడా తయారు చేసుకోవచ్చు. 200 మి.లీ నీటిలో రెండు స్పూన్ల పంచదార, చిటికెడు ఉప్పు, అరస్పూన్ నిమ్మరసం, చిటికెడు జీలకర్ర పొడి, ఐదారు పుదీనా ఆకులు వేసుకుని కలిపి తాగండి. ఇది వాంతులనుతగ్గించటంలో సహాయపడుతుంది. ప్రాచీన కాలం నుంచీ దీన్ని ఔషధంలా వాడుతున్నారు.

**అల్లం :** వాంతుల తీవ్రతను సహాయపడుతుందని అధ్యయనాలు చెబుతున్నాయి. ఇది యాంటీ ఎసిటిక్ గుణాన్ని కలిగి ఉంటుంది. వికారం, వాంతుల నుంచి ఉపశమనం కలిగిస్తుంది. దీన్ని నేరుగా తినలేని వారు కాస్త ఉప్పులో అద్దుకుని తింటే సరి.

**జీలకర్ర:** జీర్ణానికి సహాయపడే వాటిలో జీలకర్ర ఒకటి. దోరగా వేయించి చిటికెడు ఉప్పుతో కలిపి నోటిలో వేసుకుని నమిలితే చాలు.. వాంతులను ఆపేయొచ్చు.

**నిమ్మరసం :** గ్లాసు నీటిలో అరచెక్క నిమ్మ రసాన్ని పిండుకొని తాగితే ఈ ఇబ్బందికి అడ్డుకట్ట వేయొచ్చు. ఒకవేళ నేరుగా తాగలేకపోతే కాస్త ఉప్పు చల్లీ తీసుకోవచ్చు. ప్రయాణాల్లో దీని వాసన పీల్చినా సమస్య దూరమవుతుంది.

**లవంగాలు:** నోట్లో రెండు లవంగాలను వేసుకోండి దీని వాసన, రుచీ వాంతులను ఆపడానికి సహాయపడతాయి. అలాగే లవంగం టీ తాగినా ఫలితం ఉంటుంది. ❑

# యవ్వనంగా కనిపించాలా..

కాలుష్యం ఆహారంలో మార్పులు.. చిన్నవయసులోనే ముడతలు, గీతలకు కారణం అవుతున్నాయి. వీటికి కొన్ని చిట్కాలతో చెక్ పెట్టొచ్చని తెలుసా?

- ఉదయాన్నే ఫేస్ మసాజ్ చేసుకోండి. దీనికోసం మార్కెట్‌లో మసాజర్లు దొరుకుతున్నాయి. వీటితో వలయాకారంలో మర్దనా చేసుకుంటే చర్మానికి కావాల్సిన రక్తప్రసరణ జరుగుతుంది.
- ఉదయం లేవగానే మోముని చల్లటి నీటితో కడగాలి. తర్వాత ఓ గిన్నెలో నీటిని తీసుకుని దానిలో కొన్ని ఐస్‌క్యూబ్‌లు వేసి ముఖాన్ని దానిలో ముంచి తీస్తూ ఉండాలి. దీనివల్ల చర్మం తేమగానే కాదు మెరుస్తూ కూడా ఉంటుంది.
- తగినంత నిద్ర చాలా అవసరం రోజుకు 7నుంచి 8 గంటలు నిద్రపోయేలా చూసుకోండి. సరైన నిద్రతో ఒత్తిడి తగ్గి వృద్ధాప్య ఛాయలూ దరికి చేరవు.
- చర్మం పొడిబారకుండా కూడా చూసుకోవాలి. ఇందుకు తగినన్ని నీళ్లు తాగడం తప్పనిసరి. దీని వల్ల శరీరం నుంచి మలినాలు బయటకు వెళ్లిపోతాయి. చర్మం తేమగా, మృదువుగా కూడా మారుతుంది. ❑





## పిన్నవయసులోనే రిటైర్మెంట్

### పాక్ క్రికెటర్ ఆయేషా నసీమ్

**కరాచి:** పిన్నవయసులోనే పాక్‌జట్టులో చోటు సంపాదించి స్టార్‌గాఎదిగిన ఆయేషా నసీం షాకింగ్ నిర్ణయం తీసుకుంది. 18ఏళ్ల వయసులోనే కెరీర్‌కు గుడ్‌బై చెపుతున్నట్లు ప్రకటించింది. తను ఇస్లాం నిబంధనలకు అనుగుణంగా జీవించాలని అనుకుంటున్నట్లు తెలిపింది. ఇదే అంశాన్ని పాక్‌క్రికెట్ బోర్డుకుకూడా ఆమె తెలిపింది. పాక్‌లో మహిళా క్రికెట్‌కు ప్రాధాన్యం పెరుగుతోంది. ఈక్రమంలో ఆమె భవిష్యత్తు స్టార్‌గా ఎదిగే అవకాశం ఉందని చాలామంది కితాబునిచ్చారు. తనుమాత్రం క్రికెట్‌ను వదిలి ఇస్లాంకు అనుగుణంగా జీవించాలని అనుకుంటున్నట్లు ఆయేషా షాకింగ్‌నిర్ణయం ప్రకటించింది. తన ట్యాలెంట్‌తో పాకిస్తాన్‌మహిళ జట్టుకు ఎంపికయింది. 2020లో ఈ టీమ్ తరపున అరంగేట్రంచేసిన ఆమె ఇప్పటివరకూ 30 టి20లు నాలుగు వన్డేల్లో పాక్‌కు ప్రాతినిధ్యం వహించింది.

# రెండోరోజు జోరుతగ్గిన భారత్

## రెండో టెస్ట్‌లో ఆరువికెట్ల నష్టానికి 373 పరుగులు



**పోర్టావుప్రిన్స్:** వెస్టిండీస్ భారత్ మధ్యజరుగుతున్న రెండో టెస్టుమ్యాచ్‌లో రెండోరోజు ఆటప్రారంభం అయింది. టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన భారత్ ఓవర్‌నైట్ స్కోరను 288/4తో ఆటను కొనసాగించింది. తొలిరోజు తొలిసెషన్‌లో భారత్ ఆధిపత్యం చెలాయించింది. రెండోసెషన్‌నుంచి మాత్రం జోరు కొనసాగించలేకపోయింది. రెండోరోజు భారత్‌స్కోరు ఆరు వికెట్ల నష్టానికి 373 పరుగులు చేసింది. తొలిసెషన్‌లో దూకుడు చూపించిన విరాట్‌కోహ్లీ 121పరుగులు వ్యక్తిగత పరుగులవద్ద రనౌట్ అయ్యాడు. కాసేపటికే జడేజా 61 పరుగులు చేసి వెనుదిరిగాడు.

108 ఓవర్లు పూర్తికాగా ప్రస్తుతం క్రీజులో ఇషాన్ కిషన్ 18 పరుగులు, అశ్విన్ ఆరుపరుగులతో కొనసాగారు. 104వ ఓవర్‌లో రోచ్‌వేసిన బంతిని ఎదుర్కొనే క్రమంలో వికెట్ కీపర్ డిసిల్వాకి క్యాచ్ ఇచ్చి జడేజా 61 పరుగులవద్ద ఔట్ అయ్యాడు. అంపైర్‌మొదట నాటౌట్ ప్రకటించగా విండీస్ డిఆర్‌ఎస్‌కు వెళ్లింది. ఫలితంగా ఔట్‌అని ప్రకటించారు. సెంచరీ బాదిన విరాట్‌కోహ్లీ 121పరుగుల వద్ద రనౌట్ అయ్యాడు. వారికన్ వేసిన 99వ ఓవర్‌లో రనౌట్ అయ్యాడు.

స్రైక్‌లోఉన్న కోహ్లీ సింగిల్‌కు ప్రయత్నించగా విండీస్ ఆటగాడు జోసెఫ్ నాన్‌స్రైక్ ఎండ్‌లో వికెట్‌కు నేరుగా బంతిని విసిరాడు. శతకం దాటి భారత్‌కు మంచి స్కోరు అందించిన కోహ్లీ పెవిలియన్‌కు చేరడంతో ఇషాన్‌కిషన్ బ్యాటింగ్‌కు వచ్చాడు. రెండోరోజు ఆటలో కోహ్లీ శతకంతోపాటు రవీంద్రజడేజా అర్థశతకంతో మెరుపులు మెరిపించారు.



## యాషెస్ సిరీస్‌లో చెలరేగిన ఇంగ్లండ్ బ్యాటర్లు

### తొలి ఇన్నింగ్స్‌లో 275 పరుగుల ఆధిక్యం

**న్యూఢిల్లీ,జులై 21:** యాషెస్ నాలుగో టెస్టులో ఇంగ్లండ్ బ్యాటర్లు చెలరేగారు. ఒకరితర్వాత ఒకరు భారీ షాట్లతో ఆసీస్ బౌలర్లపై ఎదురుదాడికి దిగారు. దీనితో ఆజట్టు తొలి ఇన్నింగ్స్‌లోభారీ ఆధిక్యం సాధించింది. ఓల్డ్‌ట్రాఫోర్డ్ వేదికగా జరుగుతున్న ఈ టెస్టులో తొలుత బ్యాటింగ్ చేసిన ఆస్ట్రేలియా 317 పరుగులకు ఆలౌట్ అయింది. అనంతరం బ్యాటింగ్‌కువచ్చిన ఇంగ్లండ్‌కు అనుకున్న ఆరంభం దక్కలేదు. బెన్‌డకెట్ ఒకే ఒక్కపరుగుచేసిక్రీజులో నిలవలేదు. మరో ఓపెనర్ జాక్‌క్రాలీ 189 పరుగులతో ధనాధన్ ఆటతో రెచ్చిపోయాడు. ఆతని అండతో మొయిన్ ఆలీ 54, జోరూట్ 84పరుగులతోరాణించారు. తర్వాత వచ్చిన కెప్టెన్ బెన్‌స్టోక్స్ 51, హ్యారీబ్రూక్ 61 కూడా ఆడారు. చివరిలో టెయిలెండర్ల సాయంతోజానీ బెయిర్‌స్టో 99 పరుగులకు నాటౌట్‌గా నిలిచి విశ్వరూపంచూపించాడు. బౌండరీలు బాదిన ఆతడు ఆసీస్ బౌలర్లకు చుక్కలుచూపించాడు. ఆతడిని ఔట్‌చేయడం ఆసీస్ వల్లకాలేదు. ఎంతమంది బౌలర్లను మార్చినా ఫీల్డింగ్‌సెట్‌చేసినా బెయిర్‌స్టో దూకుడుకు మాత్రం కళ్లెం వేయలేకపోయారు. చివరిలోజేమ్స్ ఆండర్సన్ ఐదు పరుగులకే ఔట్‌చేయడంతో బెయిర్‌స్టో సెంచరీపూర్తిచేయలేదు. ఆసీస్ బౌలర్లలో జోష్ హేజిల్‌వుడ్ఐదు వికెట్లతో చెలరేగాడు. ఆతనితోపాటు కామరూన్ గ్రీన్ మిచెల్‌స్టార్క్ చెరో రెండు వికెట్లుతీసారు. ఇంగ్లండ్ బ్యాటర్లు ధాటిగా ఆడటంతో తొలి ఇన్నింగ్స్‌లో జట్టు 592 పరుగులకు ఆలౌట్ అయింది. ఆసీస్‌పై 275 పరుగుల ఆధిక్యంలోనిలిచింది.ఈ స్కోరు అధిగమించి మ్యాచ్ గెలవడం ఆసీస్‌వల్ల అయ్యేపనికాదని ఫ్యాన్స్ అభిప్రాయపడుతున్నారు.

## విండీస్‌పై మూడోసారి కోహ్లీ సెంచరీ



**పోర్టావుప్రిన్స్:** టీమిండియా స్టార్ బ్యాటర్ విరాట్‌కోహ్లీ మంచి ఫామ్‌లో ఉన్నాడు. విండీస్‌తో జరుగుతున్న రెండో టెస్టు తొలి ఇన్నింగ్స్‌లో సెంచరీతో చెలరేగాడు. మొత్తం 101 పరుగులు చేసాడు. తొలిరోజు 87 పరుగుల వ్యక్తిగత స్కోరు వద్ద రెండోరోజు ఆటను ప్రారంభించిన విరాట్ సెంచరీ పూర్తిచేసాడు. విండీస్‌పై ఇది మూడో సెంచరీ తన కెరీర్ లోనే 500వ అంతర్జాతీయ మ్యాచ్ ఆడుతున్న విరాట్‌సెంచరీతో చిరస్మరణీయం చేసుకోవడంవిశేషం. ఇప్పటికే అత్యధిక టెస్టు పరు గుల్లో వీరేంద్ర సెహ్వాగ్‌ను అధిగమించిన విరాట్ ఇపుడు ఆసీస్ మాజీ కెప్టెన్ మైకేల్ క్లార్క్ 8643 పరుగులుకూడా దాటేశాడు. విరాట్‌కోహ్లీ 8655 పరుగులతో కొనసాగుతున్నాడు. టెస్టు కెరీర్‌లో ఈ సెంచరీతోకలిపి విరాట్‌ఖాతాలోకి 29 చేరాయి. దీనితో న్యూజిలాండ్ స్టార్ ప్లేయర్‌కేన్ విలియ మ్సన్ 28,మైకేల క్లార్క్ 28, హాషీమ్ ఆమ్లా 28 టెస్టుల మార్క్‌ని అధిగమించాడు. అలాగే సెంచరీల జాబితాలోక్రికెట్ దిగ్గజం సర్‌డాన్‌బ్రాడ్‌మన్ 29తో కలిసి సమంగా నిలిచాడు. బ్రాడ్‌మన్‌కేవలం 52 టెస్టుల్లోనే 29 సెంచరీలు బాదగా విరాట్‌మాత్రం 11 టెస్టులు తీసుకున్నాడు.

## అతడిబౌలింగ్ స్పీడ్‌గన్ కంటే వేగం

### ఆసీస్ మాజీ పేసర్ జాసన్ గిలెస్పీ



**ముంబయి:** స్టార్ క్రికెటర్ స్పీడ్‌గన్ జస్‌ప్రీత్‌బుమ్రా సేవలు మిస్‌కావడంపై ఆసీస్‌మాజీ పేసర్ జాసన్ గిలెస్పీ స్పందించాడు. ఇలాంటి పేసర్ జట్టులో ఉంటే ఎంతోప్రయోజనకరంగా ఉంటుందని, ఆతడు స్పీడ్‌గన కంటే వేగంగా బౌలింగ్ చేస్తాడన్నాడు. గాయాలనుంచి కోలుకుని రావడం పేసర్లకు సవాల్‌తో కూడుకున్నదేనన్నారు. బుమ్రా జట్టులో లేకపోవడం టీమిండియాకు పెద్ద షాక్ అన్నాడు. ప్రపంచంలోనే ఉత్తమ బౌలర్లలో బుమ్రా ఒకడు. ప్రధాన బౌలర్‌ను కోల్పోవడం ఏజట్టుకైనా నష్టమే. మరీ ముఖ్యంగా బుమ్రా వంటి బౌలర్‌సేవలను భారత్ ఏడాదిపాటుమిస్ అయింది. ప్రత్యేకమైన శైలి కలిగిన బుమ్రా స్పీడ్‌గన్‌కంటే వేగంగా బంతులను సంధిస్తాడు. ప్రపంచంలోని చాలామంది బ్యాటర్లనుంచి సేకరించిన వివరాలప్రకారం బుమ్రా బౌలింగ్ ఎదుర్కోనడం చాలా కష్టం. గన్‌నుంచి వచ్చే బులెట్‌కంటే వేగంగా ఆతడి బంతి వస్తుందనేది వారి అభిప్రాయం ఇలాంటి బౌలర్లు ఉండటం జట్టుకు ఎంతో బలం. త్వరలోనే ఆతడు కోలుకుని పూఐర్తిస్థాయిలో బరిలోకి వస్తాడని అశిస్తున్నట్లు చెప్పాడు.

## 211 పరుగులకే ఎమర్జింగ్ ఇండియా ఏ-జట్టు ఆలౌట్



**కొలంబో:** ఎమర్జింగ్ ఆసియాకప్ వన్డే టోర్నమెంట్‌లోభాగంగా బంగ్లదేశ్‌తో జరుగుతున్న సెమీఫైనల్‌లో భారత్‌ఏ జట్టు ఇన్నింగ్స్‌ముగిసింది. టాస్ ఓడి బ్యాటింగ్ ప్రారంభించిన భారత్ 49.1 ఓవర్లు ఆడి 211 పరుగులకు ఆలౌట్ అయింది. కెప్టెన్ యష్‌ధుల్ 66 పరుగులతో అర్థసెంచరీచేస్తే ఓపెనర్లు సాయి సుదర్శన్ 21, అభిషేక్‌శర్మ 34 పరుగులతో ఔట్ అయి నిరాశపరి చారు. బ్యాటింగ్‌ప్రారంభాఇంచిన భారత్ తొలుత నిలకడగానే ఉన్నా జట్టుస్కోరు 29 పరుగులవద్ద హాసన్ షకిబ్ వేసిన ఏడో ఓవర్‌చివరి బంతికి భారీ షాట్ ఆడిన సాయిసుదర్శన్ అక్బర్ ఆలీకి క్యాచ్ ఇచ్చి వెనుదిరిగాడు. తొలిడౌన్‌లో వచ్చిన నికన్‌జోస్ 17పరుగులు, మరో ఓపెనర్ అభిషేక్‌శర్మ కలిసి ఇన్నింగ్స్ సర్దుబాటుచేసారు. కానీ ఒక్క ఓవర్ వ్యవధిలోనే ఇద్దరూ పెవిలియన్ బాటపట్టారు. దీనితో ఒక్కసారిగా జట్టు కష్టాల్లోకి వెళ్లింది. తర్వాత క్రీజులోకి వచ్చిన కెప్టెన్ యష్‌ధుల్ బాధ్యతాయుత ఇన్నింగ్స్ నిర్మించాడు. క్రీజులో నిలదొక్కు కుంటూ ఆడాడు. వీలు చిక్కినపుడల్లా బౌండరీలు బాదుతూ స్కోరును ముందుకు తీసుకెళ్లాడు. అయితే రిఫన్ మండల్ వేసిన 49.1వ బంతికి భారీ షాట్ ఆడి రకీబుల్ హాసన్‌కు క్యాచ్ఇచ్చి వెనుదిరిగాడు. ధుల్ నిలకడగా ఆడినా ఆవలి ఎండ్‌లో వచ్చిన నిషాంత్ సింధు ఐదు, రియాన్‌పరాగ్ 12, ధ్రువ్‌ఒకటి, హర్షిత్‌రాణా తొమ్మిది మనవ్‌సుతార్ 21, మంగార్గేకర్ 15 తక్కువపరుగులకే వెనుదిరగడంతో భారత్ 211పరుగులకే రిమితం అయింది. బంగ్లా బౌలర్లలో మెహదీ హాసన్, హాసన్ షకిబ్, హాకీబుల్ హాసన్ తలో రెండువికెట్లు తీయగా సైఫ్ హాస్సన్ సౌమ్య సర్కార్, రిపన్ మండల్ ఒక్కో వికెట్ తీసారు.

# డీమార్ట్ చేతికి హెల్త్ అండ్ గ్లో


**బెంగళూరు, జులై 21:** అవెన్యూ సూపర్‌మార్ట్స్ కింద డీమార్ట్ పేరుతో రిటైల్ వ్యాపారాన్ని నడుపుతున్న రాధాకిషన్ దమానీ, బెంగళూరుకు చెందిన బ్యూటీ అండ్ పర్సనల్ కేర్ రిటైల్ చైన్ హెల్త్ అండ్ గ్లో ను కొనుగోలు చేశారు. రాజన్ రహేజా, హేమేంద్ర కొఠారి నుంచి దమానీ ఈ డీల్ పూర్తి చేశారు. ఈ డీల్ రూ.700-750 కోట్లకు జరిగినట్లు విషయం తెలిసిన వ్యక్తుల ద్వారా వెల్లడైంది. దీంతో బ్యూటీ ఉత్పత్తుల రంగంలో కూడా దమానీ అడుగుపెట్టారు. బ్యూటీ అండ్ పర్సనల్ కేర్ రిటైల్ చైన్ హెల్త్ అండ్ గ్లో, బాంబే స్వదేశీ స్టోర్స్ తర్వాత రాధాకిషన్ దమానీ చేసిన రెండవ పెద్ద డీల్. దమానీ 2015లో బాంబే స్వదేశీ స్టోర్స్‌ని కొనుగోలు చేసిన విషయం విదితమే. హెల్త్‌అండ్ గ్లో 1997లో ప్రారంభమైంది. కంపెనీ తన తొలి ఫిజికల్ స్టోర్ చెన్నైలో ప్రారంభించింది.



అప్పటి నుంచి హెల్త్ అండ్‌గ్లో బెంగళూరు, మంగళూరు, పుణె, ముండో, కొచ్చి, కోల్‌కతా, భోపాల్, భువనేశ్వర్, హైదరాబాద్‌లలో మొత్తం 175 స్టోర్‌లను ప్రారంభించింది. ప్రస్తుతం రాధాకిషన్ దమానీ నికర విలువ రూ.1,66,949 కోట్లుగా ఉంది. జూన్ 2023 త్రైమాసికం వరకు దమానీ 14 కంపెనీల షేర్లలో పెట్టుబడులను కలిగి ఉన్నట్లు కార్పొరేట్ షేర్ హోల్డింగ్ డేటా వెల్లడించింది. వివిఎస్‌టి ఇండస్ట్రీస్‌లో దమానీకి గరిష్ట వాటా ఉంది. వివిఎస్‌టి ఇండస్ట్రీస్‌లో ఆయన అతిపెద్ద వాటాదారుగా ఉన్నారు. ఇదే క్రమంలో ఇండియా సిమెంట్స్‌లో 21శాతం వాటా కలిగి ఉన్నారు. రాధాకిషన్ దమానీ ఇండియా సిమెంట్స్‌లో అతిపెద్ద పబ్లిక్ పెట్టుబడిదారు. అలాగే దమానికి టాటా గ్రూప్ చైన్ ట్రెంట్‌లో కూడా వాటాలున్నాయి.

## చైనాకు చెక్ పెట్టేందుకు భారత్ 'పవర్'!

**చైనా, జులై 21:** ఆగ్నేయాసియా దేశాల్లో చైనా పలుకుబడికి చెక్ పెట్టేందుకు భారత్ సరికొత్త 'పవర్‌వ్యూహాన్ని' సిద్ధం చేస్తోంది. ఈ క్రమంలో పారిశ్రామిక రంగానికి ఆయువుపట్టైన విద్యుత్తును ప్రత్యేక గ్రిడ్ అనుసంధానం ద్వారా ఆయా దేశాలకు సరఫరా చేయాలని భావిస్తోంది. ముఖ్యంగా భారత్ పెంచుకొంటున్న పునరుత్పాదక విద్యుత్ వనరులను ఇందుకోసం వాడుకోవాలని చూస్తోందని ఈ వ్యవహారంతో సంబంధం ఉన్న కీలక వ్యక్తులు వెల్లడించారు. ఈ విద్యుత్‌ను మయన్మార్, థాయ్‌లాండ్ మీదుగా ఆయా దేశాలకు సరఫరా చేయాలని భావిస్తున్నారు. ఈ గ్రిడ్ అనుసంధానతను పూర్తి చేసేందుకు ఎంతలేదన్నా కనీసం నాలుగేళ్ల పడుతుందని అంచనా. భారత్‌ద పొరుగు దేశాలతో సన్నిహిత సంబంధాలను మరింత పెంచుకోవాలని ప్రయత్నాలు చేస్తోంది. ఇందుకు తాజాగా గోవాలో జరుగుతున్న జీ-20 మంత్రివర్గ స్థాయి సదస్సులను వేదికగా వాడుకొంటోంది. పవర్‌గ్రిడ్ అనుసంధానంపై తాజాగా వివిధ దేశాల ప్రతినిధులతో చర్చలు జరుపుతున్నట్లు విద్యుత్ శాఖ అధికారులు పేర్కొన్నారు. ముఖ్యంగా దీనిలో బ్యాంకుల మద్దతు, డెవలపర్ల పెట్టుబడిని సాధించడానికి జీ20 సభ్యుల నిర్ణయాలు కీలకమని వారు పేర్కొన్నారు.



## శ్రీలంక అధ్యక్షుడితో అదానీ భేటీ..

**న్యూఢిల్లీ, జులై 21:** భారత పర్యటనలో ఉన్న శ్రీలంక అధ్యక్షుడు రణిల్ విక్రమసింఘెతో అదానీ గ్రూప్ చైర్మన్ గౌతమ్ అదానీ భేటీ అయ్యారు. ఈ మేరకు శ్రీలంక అధ్యక్షుడితో సమావేశమైనట్లు గౌతమ్ అదానీ ట్వీట్ చేశారు. ఈ భేటీలో కొలంబో పోర్టు అభివృద్ధి పనులతో పాటు శ్రీలంకలో అదానీ గ్రూప్ చేపడుతున్న ఇతర ప్రాజెక్టుల పురోగతి గురించి చర్చించినట్లు తెలిపారు. 'శ్రీలంక అధ్యక్షుడు రణిల్ విక్రమసింఘెతో సమావేశం కావడం గొప్ప గౌరవం. ఈ భేటీలో శ్రీలంకలో అదానీ గ్రూప్ చేపడుతున్న పలు ప్రాజెక్టుల గురించి చర్చించడం జరిగింది. కొలంబో పోర్టు వెస్ట్ కంటైనర్ టెర్మినల్ అభివృద్ధి, 50 మెగావాట్ విండ్ ప్రాజెక్ట్, గ్రీన్ హైడ్రోజన్ ప్రాజెక్ట్ గురించి చర్చించాం' అని గౌతమ్ అదానీ ట్వీట్‌లో పేర్కొన్నారు.



కొలంబో పోర్టు వెస్ట్ టెర్మినల్ అభివృద్ధికి సంబంధించి మార్చి 2021న శ్రీలంక అధికారులు అదానీ గ్రూప్‌నకు లేఖ రాశారు. శ్రీలంక పోర్టు అథారిటీ, జాన్ కీల్స్ హోల్డింగ్స్ ప్రైవేట్ లిమిటెడ్‌లతో కలిసి అదానీ పోర్ట్ అండ్ స్పెషల్ ఎకనామిక్ జోన్స్ లిమిటెడ్ వెస్ట్ కంటైనర్ టెర్మినల్ నిర్మాణాన్ని చేపట్టనున్నాయి. ప్రభుత్వ, ప్రైవేట్ భాగస్వామ్యంతో 35యేళ్లలో డబ్ల్యూసిటిని అభివృద్ధి చేయనున్నారు.

# మెక్‌డొనాల్డ్స్‌కు రూ.6 కోట్ల ఫైన్!

## వాణిజ్యం

**వాషింగ్టన్, జులై 21:** చికెన్ నగెట్స్ తిందామని ఆశపడిన చిన్నారికి విపరీతమైన వేడిగా ఉన్న ఆహారం అందించినందుకు ప్రముఖ ఫుడ్ చెయిన్ కంపెనీ మెక్‌డొనాల్డ్స్‌కు భారీగా జరిమానా పడింది. ఈ ఘటన అమెరికాలో చోటు చేసుకొంది. ఒలివియా కారబల్లో అనే నాలుగేళ్ల చిన్నారి 2019లో ఫ్లోరిడాలోని ఫోర్ట్ లాడర్‌డేల్ సమీపంలో మెక్‌డొనాల్డ్స్ డ్రైవ్ ఇన్‌కు కుటుంబ సభ్యులతో కలిసి వెళ్లింది. అక్కడ హ్యాపీ మీల్‌ను కొనుగోలు చేసింది. దానిని తినేందుకు కారులో బాక్స్ తెరవగా విపరీతమైన వేడిగా ఉన్న ఓ నగెట్ ఆమె కాలుపై పడింది. ఈ ఘటనలో ఆమె కాలుకు స్వల్ప గాయమైంది. దీనికి తోడు ఆమె భయంతో చాలా సేపు ఏడుస్తూనే ఉంది. దీంతో ఒలివియా కుటుంబ సభ్యులు మెక్‌డొనాల్డ్స్‌పై ఫ్లోరిడాలోని న్యాయస్థానంలో కేసు ఫైల్ చేశారు. కోర్టుకు చిన్నారి గాయం ఫోటోలు, ఆ సమయంలో పాప బాధతో ఏడుస్తున్న ఆడియోను అందించారు. దీనిపై విచారణ చేపట్టిన న్యాయస్థానం ఆ చిన్నారికి గతంలో పడిన ఇబ్బందికి నాలుగు లక్షల డాలర్లు, భవిష్యత్తు కోసం మరో నాలుగు లక్షల డాలర్లు చెల్లించాలని మెక్‌డొనాల్డ్స్‌ను ఆదేశించింది. ఇది భారత కరెన్సీలో రూ.6.5 కోట్లకు సమానం. ఈ కేసులో మెక్‌డొనాల్డ్స్ తరపు లాయర్ స్పందిస్తూ కాలిన గాయం మూడు వారాల్లో తగ్గిన తర్వాత నొప్పి కూడా పోయిందని బాధితురాలి కుటుంబీకులు చెప్పారని వాదించారు. ఆమెకు 1.56 లక్షల డాలర్లు సరిపోతాయన్నారు. ఆ పాప ఇప్పటికీ మెక్‌డొనాల్డ్స్ ఔట్‌లెట్లకు వెళ్లి చికెన్ నగెట్లను తింటోందని చెప్పారు. కానీ న్యాయస్థానం మాత్రం 8,00,000 డాలర్లు చెల్లించాలని ఆదేశించింది. పాప తల్లి కోర్టు బయట మాట్లాడుతూ, ఈ తీర్పు కీలకమని తాము న్యాయస్థానం నుంచి ఏమీ ఆశించలేదని చెప్పారు.




## భారీ నష్టాల్లో స్టాక్ మార్కెట్లు

### రూ.2 లక్షల కోట్ల ఇన్వెస్టర్ల సంపద ఆవిరి

**ముంబై, జులై 21:** దేశీయ స్టాక్ మార్కెట్లు శుక్రవారం భారీ నష్టాల్లో ముగిసాయి. వారాంతంలో మార్కెట్లు ఊహించని నష్టాలను చవిచూశాయి. ప్రధానంగా ఐటి, మెటల్స్, ఎఫ్‌ఎంసిజి రంగాలు మార్కెట్లను కిందకు లాగాయి. మార్కెట్లు ముగిసే సమయంలో బెంచ్ మార్క్ సూచి సెన్సెక్స్ 888 పాయింట్లు క్షీణించి 66,684.26 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 234.20 పాయింట్లు క్షీణించి 19,745 పాయింట్ల వద్ద నిలిచింది. ఇంట్రాడేలో సెన్సెక్స్ గరిష్టంగా 1000 పాయింట్ల నష్టాన్ని నమోదు చేసింది. ఈ సమయంలో ఇన్వెస్టర్ల సంపద దాదాపు రూ.2 లక్షల కోట్లు ఆవిరైంది. గత కొంతకాలంగా గరిష్టాలకు చేరుకున్న సూచి వారాంతంలో చతికిలపడింది. ఇదే సమయంలో నిఫ్టీ బ్యాంకు సూచి 46 పాయింట్లు, నిఫ్టీమిడ్‌క్యాప్ సూచి 136 పాయింట్ల మేర నష్టాలతో తమ ప్రయాణాన్ని ముగించాయి.



ప్రధానంగా మార్కెట్లో ఐటి దిగ్గజం ఇన్ఫోసిస్ షేర్లలో తీవ్రమైన అమ్మకాల ఒత్తిడి నెలకొనడం, రిలయన్స్ ఆదాయాలపై ఇన్వెస్టర్ల ఆందోళనలకు కారణమయ్యాయి. ఆదాయ అంచనాలు తగ్గించుకోవడం ఇన్వెస్టర్లను అమ్మకాల వైపు నడిపించింది. దీనికి తోడు అమెరికా కీలక సూచీలు ఆర్థిక మాంద్యం రావొచ్చని సూచించడం, అక్కడి మార్కెట్లు నష్టాల్లో ముగియడం భారత పెట్టుబడిదారులను ప్రభావితం చేస్తోంది.

## టెస్లాతో రూ.1.64 లక్షల కోట్లు మస్క్‌కు షాక్

**వాషింగ్టన్, జులై 21:** ట్విట్టర్, టెస్లా, స్పేస్‌ఎక్స్ సంస్థల అధినేత ఎలాన్ మస్క్‌కు భారీ షాక్ తగిలింది. టెస్లా షేర్లు భారీ పతనంతో మస్క్ ఒక్కరోజే ఏకంగా 20.3బిలియన్ డాలర్ల అంటే భారత్ కరెన్సీలో దాదాపు రూ.1.64 లక్షల కోట్లకు పైగా సంపదను కోల్పోయారు. అయినప్పటికీ ఇంకా ప్రపంచ కుబేరుల జాబితాలో మస్క్ అగ్రస్థానంలోనే కొనసాగుతున్నారు. ఎలక్ట్రిక్ వాహనాల ధరలను మరింత తగ్గించాలని యోచిస్తున్నట్లు టెస్లా ప్రకటించింది. వడ్డీరేట్లు ఇలాగే కొనసాగితే విద్యుత్ వాహనాల ధరలను మరింత తగ్గించకతప్పదని మస్క్ వెల్లడించారు. దీంతో గురువారం నాటి అమెరికా స్టాక్ ఎక్చ్ఛేంజీ ట్రేడింగ్‌లో ఈ కంపెనీ షేర్ల ధర భారీగా క్షీణించింది. షేరు ధర ఏకంగా 9.7శాతం కుంగింది. దీంతో ఒక్కరోజే ఎలాన్ మస్క్ సంపదలో 20.3 బిలియన్ డాలర్లు ఆవిర య్యాయి. ఈ యేడాది జూన్‌లో ఫ్రెంచ్ వ్యాపారవేత్త బెర్నార్డ్ ఆర్నాల్ట్ స్థాపించిన ఎల్‌వీఎంహెచ్ షేర్లు భారీగా పతనమవ్వడంతో ఆయన సంపద తరిగిపోయింది. దీంతో మస్క్ మళ్లీ బెర్నార్డ్‌ను దాటి ప్రపంచ కుబేరుడి జాబితాలో అగ్రస్థానాన్ని దక్కించుకున్నారు. ఇప్పుడు టెస్లా షేర్ల నష్టంతో వీరిద్దరి సంపదల మధ్య వ్యత్యాసం తగ్గింది. అయినప్పటికీ మస్క్ ఇంకా తొలి స్థానంలో కొనసాగుతున్నారు.

## ఉత్కర్ష్ స్మాల్ పైనాన్స్ బ్యాంకు లిస్టింగ్ జోష్

**ముంబై, జులై 21:** ఉత్కర్ష్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంకు ఐపిఒ శుక్రవారం మార్కెట్లోకి ఎంట్రీ ఇచ్చింది. తొలిరోజే ఈ ఐపిఒ బిఎస్‌ఇలో 59.80 శాతం ప్రీమియంతో రూ.39.95 వద్ద లిస్టింగ్ చేయ బడింది. అదే సమయంలో ఎన్‌ఎస్‌ఇలో కంపెనీ షేరు రూ.40 వద్ద లిస్టింగ్ జరిగింది. బ్యాంకింగ్ కంపెనీ తన షేర్లను రూ.23 నుంచి రూ.25 ధరకు విక్రయించింది. అయితే లిస్టయిన తొలిరోజే మార్కెట్లలో ఐపిఒకు మంచి స్పందన లభిస్తోంది. ఉత్కర్ష్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంకు ఐపిఒ 12 జులై నుంచి 14 జులై 2023 వరకు తెరవబడింది. పెట్టుబడిదారులు దీనికి సబ్‌స్క్రైబ్ చేసుకోవడానికి 3 రోజుల కాలంలో కొనుగోలు చేయడానికి లాట్ పరిమాణం 600 షేర్లుగా నిర్ణయించబడింది. అంటే ఐపిఒలో షేర్లను కొనుగోలు చేసేందుకు రిటైల్ ఇన్వెస్టర్లు కనీసం రూ.15వేల పెట్టుబడి పెట్టాల్సి వచ్చింది. మూడు రోజుల సబ్‌స్క్రిప్షన్ సమయంలో కంపెనీ షేర్లు 133 సార్లు సభ్యత్వం పొందింది. ఐపిఒ జులై 14న 110.77 సార్లు సబ్‌స్క్రిప్షన్ చేయబడింది. రిటైల్ విభాగంలో 78.38 శాతం, క్వాలిఫైడ్ ఇన్‌స్టిట్యూషనల్ కేటగిరీలో 135.71 రెట్లు నాన్-ఇన్‌స్టిట్యూషనల్ కేటగిరీలో 88.74 రెట్లు సబ్‌స్క్రిప్షన్ ఐపిఒ పొందింది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.